


www.aksharamtelugudaily.com

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

గురువారం 2 మే 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 42 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## కేసీఆర్ ఎన్నికల ప్రచారంపై 48 గంటల పాటు నిషేధం



# తెలంగాణలో నిప్పుల వాన..!

## జగిత్యాల జిల్లాలో 46.2 డిగ్రీల ఉష్ణోగ్రత



**హైదరాబాద్, మే 1 (అక్షరం న్యూస్)**
తెలంగాణలో భానుడు నిప్పులు కురిపిస్తున్నాడు. ఉదయం నుంచే ఎండలు మండుతుండడంతో జనం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రోజు రోజుకు ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయికి పెరుగుతున్నాయి. పెరుగుతున్న ఎండలకు తోడు వడగాలులు వీస్తుండడంతో ఇండ్ల నుంచి బయటకు వచ్చేందుకు జనం జంకుతున్నారు. బుధవారం జగిత్యాల జిల్లా జైనాలో 46.2, నల్గొండ జిల్లా మాడుగులపల్లిలో 46.2 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది.
అల్లీపూర్ (జగిత్యాల) 46.1, కొత్తగట్టు (కరీంనగర్) 46, కోల్వాయి (జగిత్యాల) 46, వీణవంక 46, దూల్‌మిట్ట (సిద్దిపేట) 45.9, వెల్గటూరు (జగిత్యాల) 45.9, తెల్దేవరపల్లె 45.8 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైనట్లు టీఎస్‌డీపీఎస్ వివరించింది. ఇదిలా ఉండగా.. రాగల ఐదురోజుల పాటు రాష్ట్రంలో వడగాలులు వీస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నెల 2న కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల్లో దీర్ఘకాల వడగాలులు వీస్తాయని పేర్కొంది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్‌ను ప్రకటించింది.
3న నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, హన్మకొండ, మహబూబాబాద్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక వడగాలులు వీస్తాయని పేర్కొంది. 4న ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కామారెడ్డి, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వడగాలులు వీస్తాయని పేర్కొంది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది.

## అడ్డగోలుగా మాట్లాడిన రేవంత్‌పై ఎందుకు నిషేధం విధించలేదు..?

### ధ్వజమెత్తిన కేసీఆర్




మహబూబాబాద్ : అడ్డగోలు మాటలు మాట్లాడిన రేవంత్ రెడ్డి మీద నిషేధం పెట్టలేదు.. కానీ నా మీద ఈసీ నిషేధం విధించింది అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ధ్వజమెత్తారు. 48 గంటలు నా ఎన్నికల ప్రచారంపై నిషేధం విధిస్తే.. దాదాపు 96 గంటల పాటు లక్షలాది బీఆర్ఎస్ కార్యకర్తలు అవిశ్రాంతంగా పని చేస్తారు అని కేసీఆర్ తెలిపారు. మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో కేసీఆర్ బస్సు యాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా మహబూబాబాద్‌లో కేసీఆర్ ప్రసంగించారు. పార్లమెంట్ ఎన్నికలు తరుణంలో మీ అందరు కూడా ఇంత

## ఈసీ కీలక నిర్ణయం..

### పోలింగ్ సమయం పెంపు



## ఆ ఫేక్ వీడియోతో నాకు సంబంధం లేదు

### ఢిల్లీ పోలీసులకు తేల్చేసిన సీఎం రేవంత్

కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై ఫేక్ వీడియో వ్యవహారంలో తనకు సంబంధం లేదని ఢిల్లీ పోలీసులకు తెలంగాణ సీఎం, టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి సమాధానం పంపారు. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తెలంగాణ ట్విట్టర్ ఖాతాను తాను నిర్వహించడం లేదని రేవంత్ స్పష్టం చేశారు. తాను రెండు ట్విట్టర్ ఖాతాలను (సీఎంవో తెలంగాణ, వ్యక్తిగత ఖాతా) మాత్రమే వినియోగిస్తున్నానని రేవంత్ పోలీసులకు తన సమాధానంలో పేర్కొన్నారు. రిజర్వేషన్లపై కేంద్రమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను వక్రీకరించి సోషల్ మీడియాలో ఫేక్ వీడియో వైరల్ చేశారన్న ఆరోపణలపై సీఎం రేవంత్ రెడ్డికి ఢిల్లీ పోలీసులు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. లోక్సభ ఎన్నికలు 2024 నియోజకవర్గాలు ఎ అభ్యర్థులు ఎ ఎన్నికల తేదీలు తాజాగా, ఆ నోటీసులపై సీఎం రేవంత్ రెడ్డి తరపున న్యాయవాది సౌమ్య గుప్తా వివరణ ఇచ్చారు. అమిత్ షా నకిలీ వీడియో షేర్ వెనుక తనకు ఎలాంటి సంబంధం లేదన్నారు. తనకు ఐఎన్‌సీ తెలంగాణ ట్విట్టర్ ఖాతాకు



## కాంగ్రెస్‌లో చేరిన మాజీ మంత్రి అల్లోల..



నిర్మల్ : నిర్మల్ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీకి భారీ ఎదురు దెబ్బ తగిలింది. మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి ఆ పార్టీకి రాజీనామా చేశారు. తాను రాజీనామా చేసిన పత్రాన్ని (బుధవారం) బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కేసీఆర్‌కు పంపారు. అనంతరం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ వ్యవహారాల ఇన్చార్జి దీపా దాస్ మున్సి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

### అంబానీ, అదానీలకు రుణమాఫీ..తప్పని నిరూపిస్తే ఎమ్మెల్యేగా

# రాజీనామా చేస్తా

### కేటీఆర్ సవాల్

**హైదరాబాద్, మే 1 (అక్షరం న్యూస్)**

తెలంగాణ రాష్ట్రంలో లోక్సభ ఎన్నికల సమయంలో అధికార, ప్రతిపక్ష పార్టీ నేతల మధ్య మాటలయుద్ధం కొనసాగుతుంది. ఒకరి మీద ఒకరు సవాళ్లు, ప్రతిసవాళ్లు విసురుకుంటూ రాజకీయాలను రసవత్తరంగా మారుస్తున్నారు. ఇక నిన్నటిదాకా రైతు రుణమాఫీపై కాంగ్రెస్ పార్టీని టార్గెట్ చేసి, సీఎం రేవంత్ రెడ్డికి హరీష్ రావు సవాళ్ల పర్వం కొనసాగితే, నేడు బిజెపినేతలైన బండి సంజయ్, కిషన్ రెడ్డిలకు మాజీమంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. బడా కార్పొరేట్లకు రుణమాఫీ ఎలా చేశారు? బడా కార్పొరేట్లు అయిన అదాని, అంబానీలకు 14న్నర లక్షల కోట్ల రూపాయల రుణాలను ప్రధాని నరేంద్ర మోదీ మాఫీ చేయలేదని, బండి సంజయ్, కిషన్ రెడ్డి రుజువు చేస్తే రేపే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని కేటీఆర్ సవాల్ విసిరారు. మేడే సందర్భంగా తెలంగాణ భవన్లో



## రజాకార్ల నుంచి విముక్తి

### మాధవీలతకు మద్దతుగా హైదరాబాద్‌లో అమిత్ షా రోడ్ షో



# రజాకార్ల నుంచి విముక్తి

హైదరాబాద్: పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని 400 సీట్లలో గెలిపించాలని.. ప్రధాని నరేంద్ర మోడీని మూడోసారి ప్రధానిని చేద్దామని పిలుపునిచ్చారు కేంద్ర హెూంమంత్రి అమిత్ షా. హైదరాబాద్ పార్లమెంట్ స్థానంపై బీజేపీ అధిష్ఠానం ప్రత్యేక దృష్టి సారించిన విషయం తెలిసిందే. పాతబస్తీలో పాతుకుపోయి ఉన్న ఎంఐఎంకు ధీటుగా ఇప్పుడు బీజేపీ కూడా అభ్యర్థి ఎంపిక నుంచి ఎన్నికల ప్రచారంలోనూ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది.

ఇందులో భాగంగా హైదరాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి మాధవీలతకు మద్దతుగా కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్‌షా బుధవారం రాష్ట్ర రాజధానిలో రోడ్ షో నిర్వహించారు. లాల్ దర్వాజా మహంకాళి ఆలయం నుంచి శాలిబండ సుధా టాకీస్ వరకు అమిత్ షా రోడ్ షో కొనసాగింది. అడుగడుగున పెద్ద ఎత్తున జనం నీరాజనం పలికారు. పలువురు మహిళలు బోనాలుతో ఎదురై, స్వాగతం పలికారు. దీంతో రాజధాని రోడ్లన్నీ కాషాయమయమయ్యాయి.

సికింద్రాబాద్, హైదరాబాద్ బీజేపీ అభ్యర్థులు కిషన్ రెడ్డి, మధవీలతకు మద్దతుగా బుధవారం రాత్రి హైదరాబాద్ నగరంలో అమిత్ షో నిర్వహించారు. దారి పొడవునా ప్రజలకు అభివాదం చేస్తూ అమిత్ షా ముందుకు కదిలారు. ఈ సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ.. 40 ఏళ్ల రజాకార్ల పాలనకు ముగింపు పలకాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రజాకార్ల గుప్పిట్లో చిక్కుకుపోయిన హైదరాబాద్?కు విముక్తి కలగాలంటే ఈసారి బీజేపీకే ఓటు వేయాలని ఆయన ఓటర్లను కోరారు.
కాగా, ప్రచార సమయం దగ్గరపడటంతో అమిత్‌షా ప్రసంగం 5నిమిషాలు మాత్రమే జరిగింది. రోడ్ షో ముగించుకుని అమిత్ షా నేరుగా నాంపల్లిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం అక్కడ చేవెళ్ల, నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్‌ముఖ్య నేతలతో సమావేశమయ్యారు. ఈ మూడు పార్లమెంట్ నియోజకవర్గాల్లో నెలకొన్న తాజా పరిస్థితులు, ప్రచార సరళిని అడిగి తెలుసుకున్నట్లు సమాచారం.
నేతల నుంచి వచ్చిన సమాచారం మేరకు పార్టీ అభ్యర్థుల విజయానికి చేపట్టాల్సిన కార్యాచరణపై అమిత్ షా దిశానిర్దేశం చేసినట్లు తెలిసింది. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, అభివృద్ధి పనుల గురించి ప్రజలకు వివరించాలని సూచించారు.

కేంద్రం తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయాలు, తెలంగాణ రాష్ట్రానికి చేసిన సహాయాన్ని వివరించడంతో పాటు కేంద్రంలో మూడోసారి భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకతను ప్రజలకు వివరించేలా పార్టీ నేతలకు మార్గనిర్దేశం చేశారు. ఈ మీటింగ్ ముగించుకున్న తర్వాత రాష్ట్ర కార్యాలయం నుంచి బేగంపేట ఐటీసీ కాకతీయకు చేరుకుని రాత్రి అక్కడే బస చేయనున్నారు కేంద్రమంత్రి అమిత్ షా. కాగా, ప్రచారానికి ముందు లాల్ దర్వాజా మహంకాళి ఆలయంలో అమ్మవారిని అమిత్ షా దర్శించుకున్నారు.

# అడ్డగోలుగా మాట్లాడిన రేవంత్‌పై ఎందుకు నిషేధం విధించలేదు..?

ఆవేశపూరితంగా ఇక్కడిక రావడం చాలా సంతోషంగా ఉంది. ఈ రోజు ఎక్కువ టైం లేదు నాకు. ఈసీ నా మీద నిషేధం పెట్టింది. మహబూబాబాద్ అభివృద్ధి చెందాలని, మనందరం కూడా ఆలోచన చేసి రాష్ట్రంలో మారుమూల ప్రాంతమైన దీన్ని జిల్లాగా ఏర్పాటు చేసుకున్నాం. ఈ రోజు ఈ రాష్ట్ర ప్రభుత్వం మహబూబాబాద్ జిల్లాను రద్దు చేస్తామని చెబుతుంది. మహబూబాబాద్ జిల్లా ఉండాల్నా..? పోవాల్నా..? మహబూబాబాద్ జిల్లా ఉండాలంటే, ఈ ముఖ్యమంత్రి మెడలు వంచాలంటే ఇక్కడ మాలోత్ కవిత గెలవాలి. మహబూబాబాద్ జిల్లాను కేసీఆర్ ఏర్పాటు చేసిండు.. మరి ఉండాల్నా..? ఊడిపోవాల్నా..? జిల్లా ఉండాలంటే కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి.. మాలోత్ కవిత గెలవాలి అని కేసీఆర్ సూచించారు.

ఆటో డ్రైవర్లకు న్యాయం జరిగేదాకా బీఆర్ఎస్ కొట్లాడుతది..

ఈ ఏరియాలో తాగునీరు వచ్చేది కాదు. కాంగ్రెస్ 59 ఏండ్ల పాలనలో ఎస్సారెస్పీ స్టేజ్ 2 అని చెప్పి ఎన్నడూ నీళ్లు తీసుకురాలేదు. కాళేశ్వరం కట్టిన తర్వాత నేను చాలా కష్టపడి స్థానిక నాయకుల ఆధ్వర్యంలో వెన్నవరం కాల్వ తవ్వాక నీళ్లు వచ్చాయి. ఈ ఏడాది నీళ్లు రాలేదు. ఏ కారణం చేత, ఎందువల్ల రాలేదో ఆలోచించాలి. కాంగ్రెస్ అరచేతిలో వైకుంఠం చూపించి, అడ్డగోలు హామీలిచ్చి రైతుల ఉసురు పోసుకుంటున్నది. రైతుబంధు ఇవ్వలేదు. మహిళలకు రూ. 2500 వచ్చాయా..? తులం బంగారం వచ్చిందా%ౌ%? ఏది కూడా రాలేదు. కానీ అనేక హామీలు ఇచ్చారు. ఒక్కటే ఒక్క హామీ ఉచిత బస్సు నెరవేరిస్తే, భయంకరంగా ఆటో రిక్షా కార్మికులు రోడ్డున పడ్డారు. ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకుంటున్నారు. బతుకులు ఆతగమైపోతున్నాయి. ఒక స్కీం పెడితే మంచిదే కానీ ఆ స్కీం పెట్టినప్పుడు వచ్చే బాధలు, ఇబ్బందులు గమనించి ఆటో రిక్షా కార్మికులకు న్యాయం చేయాలి. ఆ న్యాయం జరిగేదాకా బీఆర్ఎస్ కొట్లాడుతది అని కేసీఆర్ తేల్చిచెప్పారు.

కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలి..
ఇవాళ ఈసీ నా మీద నిషేధం విధించింది. 48 గంటల పాటు కేసీఆర్ ప్రచారం చేయొద్దని ఆదేశించింది. ఇదే రేవంత్ రెడ్డి నీ పేగులు మెడలు వేసుకుంటా.. నీ గుడ్లు పీకుతా అని అడ్డగోలు మాటలు మాట్లాడితే రేవంత్ రెడ్డి మీద నిషేధం పెట్టలేదు. కానీ నా మీద నిషేధం పెట్టింది. ఈ 48 గంటలు నా ప్రచారాన్ని నిషేధిస్తే.. దాదాపు 96 గంటలు లక్షలాది బీఆర్ఎస్ కార్యకర్తలు అవిశ్రాంతంగా పని చేస్తారు. కాంగ్రెస్ దుష్ట పరిపాలనకు అనేక మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. చొప్పదండి నియోజకవర్గంలో 15 రోజుల నుంచి వడ్లు కొనకపోతే తట్టుకోలేక వడ్లు ఆరబెడుతూ ఓ రైతు అక్కడనే గుండె ఆగిపోయి చనిపోయాడు. ఈ రోజు కాంగ్రెస్ అరచేతిలో వైకుంఠం చూపించి, ఆరు గ్యారెంటీల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేసింది. ఈ ఎన్నికల్లో వారే గెలిస్తే మళ్లీ మోసం చేస్తారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలి. మీ తరపున ఉన్న బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలి అని కేసీఆర్ కోరారు.

# ఆ ఫేక్ వీడియోతో నాకు సంబంధం లేదు

సంబంధం లేదన్నారు. రేవంత్ రెడ్డి సమాధానాన్ని ఢిల్లీ పోలీసులకు అందజేసినట్లు లాయర్ సౌమ్య గుప్తా తెలిపారు. సీఎంకు నాలుగు వారాల గడువు కావాలి కేంద్ర హెూంమంత్రి అమిత్‌షా వీడియో మార్ఫింగ్‌కేసులో ఢిల్లీ పోలీసులు ఇచ్చిన నోటీసులపై పీసీసీ లీగల్‌సెల్‌నేతలు వివరణ ఇచ్చారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో స్టార్‌క్యాంపెయినర్‌అయిన సీఎం రేవంత్‌రెడ్డి తీరిక లేకుండా ఉన్నందున నాలుగు వారాల గడువు కావాలని ఢిల్లీ పోలీసులను కోరినట్లు లీగల్‌సెల్ నాయకులు తెలిపారు. అమిత్‌షా వీడియో మార్ఫింగ్‌కేసులో ఇటీవలే గాంధీభవన్‌లో పోలీసులు నోటీసులిచ్చారు. రేవంత్‌రెడ్డి సహా పీసీసీ సోషల్ మీడియా ఛైర్మన్‌మన్నె సతీశ్, నవీన్, శివకుమార్, అస్మా తస్లీమ్?కి ఢిల్లీ పోలీసులు నోటీసులు అందించారు. అయితే సాంకేతికపర అంశాలని పూర్తిస్థాయిలో పరిశీలన చేయాల్సి ఉన్నందున లీగల్?సెల్‌ఛైర్మన్‌మన్నే సతీశ్, మరో ముగ్గురికి రెండు వారాలు గడువు కావాలని కోరినట్లు సమాచారం. పీసీసీ అధ్యక్షుడు, సీఎం రేవంత్‌రెడ్డి లోక్‌సభ ఎన్నికల్లో స్టార్‌క్యాంపెయినర్‌గా తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల్లోనూ ప్రచారం చేస్తున్నందున నేడు విచారణకు రాలేరని తెలిపారు. సీఎం విచారణకు హాజరయ్యేందుకు నాలుగు వారాల గడువు కావాలని కోరినట్లు కాంగ్రెస్ లీగల్‌సెల్‌ఇంఛార్జ్ రామచంద్రారెడ్డి తెలిపారు. ఆమె ఫోన్ సీజ్ మరోవైపు, కాంగ్రెస్ సోషల్ మీడియా వారియర్ గీత ఫోన్ ను ఢిల్లీ పోలీసులు సీజ్ చేశారు. సికింద్రాబాద్ శాంతినగర్ కు చెందిన గీతకి సీఆర్పీసీ 41ఏ కింద నోటీసులిచ్చారు. మే 5న తమ ఎదుట హాజరు కావాలని నోటీసులో పేర్కొన్నారు.

## కేసీఆర్ ఎన్నికల ప్రచారంపై 48 గంటల పాటు నిషేధం

హైదరాబాద్ : బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల ప్రచారంపై 48 గంటల పాటు ఈసీ నిషేధం విధించింది. ఈ రోజు రాత్రి 8 గంటల నుంచి 48 గంటల పాటు కేసీఆర్ ఎన్నికల ప్రచారంపై నిషేధం విధించినట్లు ఈసీ వెల్లడించింది. కాంగ్రెస్ నేతల ఫిర్యాదు మేరకు కేసీఆర్‌పై ఈసీ చర్యలు తీసుకుంది. సిరిసిల్లలో కాంగ్రెస్ నేతలపై కేసీఆర్ అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారని కాంగ్రెస్ నేత నిరంజన్ రెడ్డి ఈసీకి ఫిర్యాదు చేశారు.

# ఈసీ కీలక నిర్ణయం..

హైదరాబాద్, మే 1 (అక్షరం న్యూస్)

తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. పోలింగ్ సమయాన్ని గంటపాటు పొడిగిస్తున్నట్లు ఈసీ ప్రకటించింది. తెలంగాణలో ఈ నెల (మే) 13న లోక్‌సభ స్థానాలకు పోలింగ్ జరగనుంది. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్‌కు సమయం ఇచ్చారు. తాజాగా ఆ సమయాన్ని సాయంత్రం 6 గంటల వరకు పొడిగించారు. అయితే నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో సాయంత్రం 4 గంటల వరకు మాత్రమే పోలింగ్ నిర్వహిస్తామని ఏజెన్సీ స్పష్టం చేసింది.

### అంబానీ, అదానీలకు రుణమాఫీ..తప్పని నిరూపిస్తే ఎమ్మెల్యేగా

# రాజీనామా చేస్తా

మీడియాతో మాట్లాడిన కేటీఆర్ ఉచితాలు ఇస్తే ప్రధానమంత్రి మోదీ అనుచితం అంటారని, కానీ బడా కార్పొరేట్లకు రుణమాఫీ ఎలా చేస్తారంటూ ప్రశ్నించారు. లోక్సభ ఎన్నికలు 2024 నియోజకవర్గాలు ఎ అభ్యర్థులు ఎ ఎన్నికల తేదీలు కోవిన్ సర్టిఫికేట్ల నుంచి ప్రధాని మోదీ ఫొటో తొలగింపు: అందుకేనా? రాజకీయాల కోసం మతాన్ని వాడుకున్నామా బడా కార్పొరేట్లకు మోదీ ప్రభుత్వం రుణమాఫీ చేసిన డబ్బు పదేళ్ళ పాటు దేశం మొత్తం రైతాంగానికి ఉచిత విద్యుత్ ఇవ్వడానికి పనికొచ్చేది అని అన్నారు. తాము రాజకీయాల్లో ఎప్పుడైనా మతాన్ని వాడుకున్నామా చెప్పాలని ప్రశ్నించిన కేటీఆర్, తాము అత్యంత అద్భుతంగా యాదగిరిగుట్ట ఆలయాన్ని నిర్మించామని, కానీ దానిని రాజకీయాల కోసం వాడుకోలేదన్నారు. మోదీ దేనికి దేవుడు.. మాట్లాడితే జై శ్రీరామ్ దేనికి బిజెపి నేతలు మాట్లాడితే జైశ్రీరామ్ అంటూ అయోధ్య అంశాన్ని తెరమీదకు తెస్తారని, అయోధ్య పేరుతో కూడా రాజకీయం చేస్తారని విమర్శించారు. పదేళ్లు కేంద్రంలో అధికారంలో ఉన్న వారు చేసిన పనిని చెప్పుకోలేని దద్దమ్మలు బిజెపి నేతలని విమర్శించారు. మోదీని బిజెపి నేతలు దేవుడు అంటున్నారని, అసలు మోదీ దేనికి దేవుడని ప్రశ్నించారు. కరోనా లాక్డౌన్ సమయంలో కర్షకులు, కార్మికులను చావగొట్టినందుకా మోదీ దేవుడన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు అభివృద్ధి

### ఎమ్మెల్యే కాంతారావు ఎంపీ అభ్యర్థి షెట్కార్

మద్నూర్ / మే 01(అక్షరం న్యూస్ - కామారెడ్డి )

జహిరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కార్, ఎమ్మెల్యే కాంతారావు ఉమ్మడి మండలాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులకు దిశ నిర్దేశం అందించారు. బుధవారం రోజున మద్నూర్ కేంద్రం తో పాటు డో%శీ%గ్లీ కేంద్రాలలో మండలాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశాలకు గ్రామ గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సమావేశంలో జుక్కల్ ఎమ్మెల్యే కాంతారావు, ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కార్ కు నియోజక వర్గం నుండి అధిక మెజారిటీ కల్పించి వెనుకబడ్డ నియోజక వర్గం అభివృద్ధి కొరకు అన్ని వర్గాల వారి యొక్క ఆశీర్వాదం తో గెలుపు ఖాయం అని తెలిపారు. గతంలో ఎంపీ గా ఉన్నపుడు షెట్కార్ జుక్కల్ నియోజక వర్గం అభివృద్ధి లో భాగస్వామ్యం కావడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా సురేష్ షెట్కార్ సహకారం తో లింగాయత్ వర్గీయులకు ఓసి నుండి బిసి - డి లో రిజ్వర్వేషన్ కల్పించి లింగాయత్ సమాజానికి పెద్ద పీఠ వేసిన ఘనత సురేష్ షెట్కార్ కృషికు నిదర్శనం అని తెలిపారు. లింగాయత్ వర్గీయలు బిసి లోకి రావడం తో వారి యొక్క పిల్లలకు మంచి కాలేజీలలో ఫ్రీ విద్య తో పాటు ఆయా రంగాలలో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి ఎన్నో కుటుంబాలు సుఖ సంతోషాలతో జీవనం కొనాగించడం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల అభివృద్ధి కొరకు వారి యొక్క సంక్షేమం కొరకు పెద్ద పీఠ వేసి ప్రజలకు పాలన అందించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారం తో సురేష్ షెట్కార్ లింగాయత్ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన పాఠకులకు తెలిసిన విషయం అని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో పేద, బడుగు బలహీన వర్గాల వారి అభివృద్ధి కోసం పాటు పడే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కార్ కు భారీ మెజారిటీతో గెల్పించాలని కోరారు. మే 13 వ తేదీన ఎన్నికలు ఉండటం తో జుక్కల్ నియోజక వర్గంలో గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ క్రియ శిలా కార్యకర్తలు, యువకులు ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలు తెలియ జేసీ కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని ఎమ్మెల్యే కాంతారావు ఉమ్మడి మండలాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు పలు సూచనలు సలహాలు దిశా నిర్దేశం అందించడం జరిగింది.

జహిరాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు బీజేపీ, బి. ఆర్. ఎస్. పార్టీలను వారి యొక్క మాయ మాటలను నమ్మరని తెలిపారు. దేశ అభివృద్ధి, రాష్ట్ర అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీ పాలనతో సాధ్యం అని తెలిపారు. జహిరాబాద్ సెగ్మెంట్ కొరకు గతంలో నేను అనేక సంక్షేమ అభివృద్ధి పనులు, రోడ్డు వ్యవస్థలు, విద్య వ్యవస్థలు, వైద్య వ్యవస్థలపై ప్రత్యక దృష్టి పెట్టి నిధులు మంజూరు చేసి నిర్మాణాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. 10 సంవత్సరాలు ఎంపీ గా పని



చేసిన బిబి పాటిల్ లింగాయత్ వర్గస్థులను ఓబీసీలో చేర్పించలేక పోయారని తెలిపారు. కేంద్రంలో బీజేపీ పార్టీ అధికారంలో ఉన్నపటికీ లింగాయత్ వర్గస్థులను ఓబీసీ కోట ఎందుకు అమలు పరిచలేదని సూటిగా ప్రశ్నించడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నేను లింగాయత్ వర్గస్థుల యొక్క అభ్యున్నతి కొరకు వారి యొక్క పిల్లల్లా భవిష్యత్తు కొరకు అప్పటి మంత్రి వర్యులు మిత్రుడు షబ్బీర్ అలీ సహకారం తో అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి సహకారం తో లింగాయత్ వర్గస్థులకు ఓసి నుండి బిసి లో చేర్పించి రిజర్వేషన్ కల్పించడం జరిగిందని తెలిపారు. లింగాయత్ లకు బిసి రిజర్వేషన్ ఉన్న కేంద్ర బీజేపీ పార్టీ సహకారం తో లింగాయత్ లకు ఓబీసీ లో స్థానం ఎంపీ బిబి పాటిల్ కల్పించకపోవడం అయన పనికి నిదర్శనం అని తెలిపారు. కేవలం ఆస్తులు సంపాదించడం తప్ప జహిరాబాద్ సెగ్మెంట్ అభివృద్ధి పై ఆయనకు చిత్తశుద్ధి లేదని తెలిపారు. రాబోయే మే 13 న కాంగ్రెస్ పార్టీ హస్తం (చెయ్యి ) గుర్తుకు ఓటు వేసి జహిరాబాద్ సెగ్మెంట్ తో పాటు వెనుకబడిన జుక్కల్ నియోజక వర్గం అభివృద్ధి కొరకు నేను ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటానని తెలిపారు. మాయ మాటలకూ లొంగకుండా అభివృద్ధి పరిచ్చె కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి విజయంలో భాగస్వామ్యం కావాలని కోరారు. ఉమ్మడి మండలాల్లో ఏర్పర్చిన సమావేశం ద్వారా కాంగ్రెస్ పార్టీ శ్రేణులలో నూతన ఉతేజ్జం కలిగింది. సమావేశంలో కాంగ్రెస్ కార్యకర్తలు ఒక సైనికులుగా ఏర్పడి కాంగ్రెస్ పార్టీ బలోపేతం తో పాటు జహిరాబాద్ ఎంపీ గా సురేష్ షెట్కార్ విజయం కోసం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఉమ్మడి మండలాల్లో ఏర్పార్చిన కాంగ్రెస్ పార్టీ సమావేశాలలో ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# తెలంగాణ లోక్‌సభ ఎన్నికల బరిలో 525 మంది

అత్యధికం, అత్యల్పం ఈ స్థానాల్లోనే
తెలంగాణ రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలకు నామినేషన్ల పర్వం ముగిసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో నామినేషన్ల దరఖాస్తులను పరిశీలించి 525 మంది అభ్యర్థులు లోక్?సభ ఎన్నికల్లో పోటీలో ఉన్నారని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్?రాజ్?తెలిపారు. హైదరాబాద్?లోని ఎన్నికల భవన్?లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.
అత్యధికంగా సికింద్రాబాద్?లోక్?సభ నియోజకవర్గంలో 45 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారని తెలిపారు. ఆదిలాబాద్?లో అత్యల్పంగా 12 మంది పోటీలో ఉన్నారన్నారు. అలాగే 285 మంది స్వతంత్రులు లోక్?సభ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని వికాస్ రాజ్ వివరించారు.
రాష్ట్రవ్యాప్తంగా 17 లోక్?సభ నియోజకవర్గాల్లో ఏడు స్థానాల్లో మూడు ఈవీఎంలు, 9 స్థానాల్లో రెండు ఈవీఎంలు ఉపయోగించనున్నట్లు ఈసీ వికాస్?రాజ్?తెలిపారు. ఆదిలాబాద్?లోక్?సభ స్థానంలో ఒక్క ఈవీఎం మాత్రమే సరిపోతుందన్నారు. కేంద్ర ఎన్నికల సంఘానికి చెప్పి అదనంగా కొన్ని ఈవీఎంలు రప్పిస్తున్నామని తెలిపారు. పోస్టల్?బ్యాలెట్?ను జిల్లాల్లో ప్రింట్?చేస్తున్నారని ఎన్నికల ప్రధానాధికారి వికాస్?రాజ్?చెప్పారు.
రాష్ట్ర వ్యాప్తంగా అన్ని చోట్లా ఓటరు స్లిప్పుల పంపిణీ జరుగుతోందని ఎన్నికల ప్రధానాధికారి వికాస్?రాజ్?తెలిపారు. హైదరాబాద్?లో 3,986 పోలింగ్?బూత్?లు ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల విధులకు 155 కంపెనీల కేంద్ర బలగాలు వస్తున్నాయన్నారు. 2.94 లక్షల మంది ఎన్నికల సిబ్బందిని వినియోగిస్తున్నామని, పోలింగ్?కేంద్రాల వద్ద అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామని ఈసీ వికాస్?రాజ్?వివరించారు.
మరోవైపు, ఎన్నికల ఫిర్యాదులకు టోల్?ఫ్రీ నంబరు 1950 ఏర్పాటు చేశామని వికాస్ రాజ్ తెలిపారు. టోల్?ఫ్రీ నంబరు ద్వారా ఇప్పటివరకు 1,227 ఫిర్యాదులు వచ్చాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 35,809 పోలింగ్?స్టేషన్లు ఉన్నాయని, 15 వేల మంది సర్వీసు ఓటర్లు ఉన్నారని తెలిపారు. శుక్రవారం నుంచి హెూం ఓటింగ్ ప్రారంభం అవుతుందన్నారు.



# ఎన్టీఆర్‌కు భారత రత్న ఇవ్వాలి..

### రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి
### టీడీపీ కార్యాలయానికి వెళ్లి పోస్ట్ కార్డు ఉద్యమానికి మద్దతు

ఖమ్మం/ తల్లాడ మే 1 (అక్షరంన్యూస్)

ఖమ్మం: విశ్వ విఖ్యాత నట సార్వభౌమ, మాజీ ముఖ్య మంత్రి సీనియర్ ఎన్టీఆర్ కు భారత రత్న ఇవ్వాల్సిందే అని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. బుధవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘు రాం రెడి తో కలిసి వెళ్లారు. ఈ సందర్భంగా అక్కడ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల





వేసి నివాళులర్పించారు. భారత రత్న ఇవ్వాలని చేపట్టిన పోస్ట్ కార్డు ఉద్యమానికి మద్దతు తెలిపి ఆయన, రఘు రాం రెడ్డి కలిసి కార్డులపై సంతకాలు చేసి..పోస్టు చేశారు. అనంతరం పార్టీ నేతలు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, కేత్తినేని హరీష్ లతో కలిసి పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడారు. దివంగత ప్రధాని ఇందిరా గాంధీ తర్వాత ఎన్టీఆర్ రాజకీయాల్లో అనేక సంస్కరణలు తెచ్చారని అన్నారు.ఆ ఫలితంగానే.. కొత్త వారు రాజకీయాల్లో రాణించగలుగుతున్నారు అని ప్రశంసించారు. ఎమ్మెల్యే, ఎంపీలు, మంత్రులు గా అనేకమందికి ఎన్టీఆర్ రాజకీయ జీవితం ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీ నారాయణ, విద్యా, మౌలిక సదుపాయాల కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, సీనియర్ నాయకురాలు మద్దినేని స్వర్ణ కుమారి, నాయకులు ఎండీ.ముస్తఫా, కొప్పుల చంద్రశేఖర్ రావు, బాణోతు ఉత్తేజ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం, కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల్లో కేసీఆర్ బస్సు యాత్ర విజయవంతం

**కేసీఆర్ బస్సు యాత్రలో రోడ్ల వెంట అడుగడుగున జన నీరాజనాలు**
**రోడ్ షోలలో కేసీఆర్ ప్రసంగాలకు ప్రజల విశేష స్పందన**
**కేసీఆర్ రోడ్ షో కు హాజరై విజయవంతం చేసిన వారందరికి హృదయపూర్వక కృతజ్ఞతలు ఎంపీ : రవిచంద్ర**



**భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ మే.01/ అక్షరం న్యూస్**

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఖమ్మం, కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాలలో జరిపిన బస్సు యాత్ర, నిర్వహించిన రోడ్ షోలు విజయవంతమయ్యాయని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర హర్షం వ్యక్తం చేశారు. గత నెల 24వ తేదీన హైదరాబాద్ తెలంగాణ భవన్ నుంచి మొదలైన కేసీఆర్ బస్సు యాత్ర 29వ తేదీన ఖమ్మం నగరానికి చేరుకున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా అన్ని వర్గాల ప్రజలు కేసీఆర్ కు అపూర్వ స్వాగతం పలికారని, జెడ్పీ చౌరస్తాలో నిర్వహించిన రోడ్ షోలో ఆయన ప్రసంగాన్ని శ్రద్ధగా విన్నారన్నారని, రాత్రికి అక్కడే బస చేసి 30తేదీ సాయంత్రం బస్సు యాత్ర వైరా, తల్లాడ, జూలూరుపాడుల మీదుగా కొత్తగూడెం చేరుకుందని, ఆ సాయంత్రం రైల్వేస్టేషన్ సమీపాన గుమిగూడిన అశేష జనవాహినిని ఉద్దేశించి ఆయన ఉత్తేజిత ప్రసంగం చేశారని, ఆ రాత్రి అక్కడనే బస చేసిన కేసీఆర్ మే ఒకటవ తేదీన కొత్తగూడెం నుంచి బయలుదేరి టేకులపల్లి, ఇల్లందు, బయ్యారంల మీదుగా మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి చేరుకుని ఇందిరాగాంధీ విగ్రహం వద్ద ఆయన చేసిన ప్రసంగాన్ని జిల్లా ప్రజలకు విశేషంగా ఆకట్టుకుందని వద్దిరాజు వివరించారు. కేసీఆర్ ఖమ్మం, కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాలలో మూడు రోజుల పాటు జరిపిన బస్సు యాత్ర విజయవంతంగా ముగిసిందని, రోడ్ షోలలో ప్రసంగాలకు ప్రజల నుంచి సానుకూల స్పందన లభించిందని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. బస్సు యాత్ర కొనసాగిన రోడ్ల పొడుగూత ప్రజలు బారులు తీరి పూలు జల్లి ఆత్మీయ స్వాగతం పలికారని, బ్రహ్మరథం పట్టి కేసీఆర్ పట్ల తమకున్న గౌరవాభిమానాలను చాటి చెప్పారన్నారు. బస్సు యాత్రకు ఘన స్వాగతం పలికి, రోడ్ షోలకు హాజరై మహానేత కేసీఆర్ ప్రసంగాలను ఆసక్తిగా ఆలకించిన ప్రజాప్రతినిధులు, గులాబీ శ్రేణులు, అభిమానులు, రైతులు, మహిళలు, యువత ఎంపీ వద్దిరాజు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# పారదర్శకంగా లోక్‌సభ ఎన్నికల నిర్వహణకు చర్యలు

**-ఇంటి వద్ద ఓటింగ్ నిర్వహణకు అవసరమైన బృందాలు ఏర్పాటు**
**- ప్రతి ఓటరుకు ఓటర్ స్లిప్పు అందేలా పక్కా చర్యలు**
**-క్రిటికల్, అర్బన్ పోలింగ్ కేంద్రాల వద్ద వెబ్ క్యాస్టింగ్, సిసి టివి కేమేరాల ఏర్పాటుకు చర్యలు**
**- పార్లమెంట్ ఎన్నికల నిర్వహణపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి : వికాస్ రాజ్**




**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ మే.01/అక్షరం న్యూస్**

లోక్ సభ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ సూచించారు . బుధవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ ఇతర ఉన్నతాధికారులతో కలిసి బ్యాలెట్ పేపర్ ముద్రణ, హెూం ఓటింగ్, ఓటర్ స్లిప్పుల పంపిణీ, తదితర అంశాలపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో ఐడిఓసి నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల, అదనపు కలెక్టర్ లు డి వేణుగోపాల్, విద్యాచందన లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ... పార్లమెంట్ స్థానానికి పోటిలో ఉన్న అభ్యర్థుల సంఖ్య ఆధారంగా అవసరమైన అదనపు బ్యాలెట్ యూనిట్లు ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. ఈవిఎం యంత్రాలపై బ్యాలెట్ పత్రాల కమీషనింగ్ కు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయం నుంచి అవసరమైన మేర పోస్టల్ బ్యాలెట్ పేపర్లు అసెంబ్లీ సెగ్మెంట్ వారీగా పంపిణీ చేయాలని సూచించారు. పారదర్శకంగా హెూం ఓటింగ్ ప్రక్రియ పూర్తి చేసేందుకు అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని, అవసరమైన బృందాలను ఏర్పాటు చేయాలని, మే 3 నుంచి మే 6 వరకు మొదటి విడత, మే 8న రెండవ దశ హెూం ఓటింగ్ పూర్తి చేయాలని, హెూం ఓటింగ్ షెడ్యూల్ సమాచారం ముందస్తుగా సంబంధిత ఓటర్లకు అందించాలని, ఇంటి వద్ద ఓటు వేసే సమయంలో ఓటు గోప్యత కాపాడేలా చూడాలని, మొత్తం ప్రక్రియ వీడియోగ్రఫీ చేయాలని అన్నారు. ప్రతి పార్లమెంట్ పరిధిలో తుది ఓటర్ జాబితా రూపొందించామని, ప్రతి ఓటర్ కు ఓటర్ సమాచార స్లిప్పు పంపిణీ అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

**ఎన్నికలలో ప్రలోభాలు జరగకుండా కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు జిల్లా కలెక్టర్ : ప్రియాంక అల**

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా మాట్లాడుతూ... ఓటరు తుది జాబితా రూపొందించి గుర్తింపు పొందిన పార్టీ అభ్యర్థులకు అందజేశామని, ఓటర్ సమాచార స్లిప్పులను ప్రతి ఓటర్ కు అందేలా బూత్ స్థాయి అధికారులతో పంపిణీచేస్తున్నామని, హెూమ్ ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే వారి వివరాలు ఓటర్ జాబితాలో స్పష్టంగా మార్క్ చేశామని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పెండింగ్ లో ఉన్న 1889 ఓటరు గుర్తింపు కార్డులు మరో 4 రోజుల్లో వస్తాయని, వాటిని త్వరితగతిన పంపిణీ చేస్తామని అన్నారు. ఖమ్మం పార్లమెంట్ పరిధిలో 35 మంది, మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో 23 అభ్యర్థులు పోటీలో ఉన్నారని, మొత్తం 1105 పోలింగ్ కేంద్రాలకు గాను ఇప్పటివరకు1385 బ్యాలెట్ యూనిట్లు, 1385 కంట్రోల్ యూనిట్లు,1551 వివి ప్యాడ్లు కేటాయించడం జరిగిందని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల కోసం ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం, పోస్టల్ బ్యాలెట్ స్ట్రాంగ్ రూమ్ లను ఏర్పాటు చేశామని, హెూమ్ ఓటింగ్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన బృందాలను ఏర్పాటు చేశామని, మే 4 నుంచి హెూమ్ ఓటింగ్ ప్రక్రియ ప్రారంభిస్తామని, ఓటర్ల సీక్రసీ సంరక్షణకు చర్యలు తీసుకుంటామని, హెూమ్ ఓటింగ్ షెడ్యూల్, వివరాలు పోటీలో ఉన్న అభ్యర్థులకు అందజేశామని అన్నారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఈవిఎం యంత్రాల డిస్ట్రిబ్యూషన్,రిసెప్షన్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, రిసెప్షన్ కేంద్రం నుంచి కౌంటింగ్ స్ట్రాంగ్ రూమ్ కు పోలింగ్ సామాగ్రి తరలించేందుకు ప్రణాళిక బద్ధంగా కట్టుదిట్టమైన భద్రతతో ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించేందుకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని, క్రిటికల్, అర్బన్ పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్, సీసీ కేమెరాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఎన్నికలలో ప్రలోభాలు జరగకుండా కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేశామని, స్టాటిక్ సర్వే లెన్స్, ఫ్లైయింగ్ స్క్వాడ్, అకౌంటింగ్, వీడియో సర్వేలెన్స్, వీడీయో వ్యూయింగ్ బృందాలు పకడ్బందీగా విధులు నిర్వహిస్తున్నాయని, 1950 టోల్ ఫ్రీ నెంబర్, సి విజల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని అన్నారు. గతం కంటే పోలింగ్ శాతం పెరిగేలా ఓటర్ అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా అమలు చేస్తున్నామని, ఓటింగ్ లో ప్రతి వర్గానికి చెందిన ప్రజలు పాల్గొనే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, పరిశ్రమలు, విద్యాసంస్థలు, వాణిజ్య సంస్థలు, వివిధ సంఘాలతో ఓటింగ్ ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కాశయ్య, ఎలక్షన్ సూపరింటెండెంట్ ధారా ప్రసాద్, ఎన్ఐసి సుశీల్ తదితరులు పాల్గొన్నారు.

# బహుజనవాదాన్ని గెలిపించుకొని పాలకులమవుదాం "

**- ఏడున్నర కోట్లతో దొరికన వ్యక్తికి టికెట్ ఇవ్వడం హేయం**
**- దారి తెన్ను తెలియని నాయకులకు టికెట్లు బీఎస్పీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి : యెర్రా కామేష్**



**ఖమ్మం జిల్లా/ మే.01/ అక్షరం న్యూస్:**

గత అనేక సంవత్సరాలుగా ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో జరిగిన ఎన్నికల్లో అన్ని ప్రధాన పార్టీలు అగ్రవర్ణ ఆధిపత్యానికే పెద్ద పీట వేస్తున్నాయని బీఎస్పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి యెర్రా కామేష్ ఆరోపించారు. బుధవారం ఖమ్మం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 90 శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల ప్రజలను తమ డబ్బులతో కొనుక్కోవచ్చని ఒకే ఒక కారణంతో అన్ని రాజకీయ పార్టీలు డబ్బున్న వారికే టికెట్లు ఇచ్చుకుంటూ వెళ్లారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఏడున్నర కోట్లతో దొరకడమే రఘురాం రెడ్డి అర్హత అని ప్రశ్నించారు.?ఈవిషయం తను అనడం లేదని ఎన్నికల అఫిడవిట్ లో స్వయంగా ఆయనే ప్రకటించారని, కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డికి ఖమ్మం నియోజకవర్గ నైసర్గిక స్వరూపాలు తెలియవని ఎద్దేవా చేశారు. గత అనేక సంవత్సరాలుగా పార్టీ కష్ట కాలంలో జెండాలు మోసిన కార్యకర్తలను కాదని వేరే ప్రాంతానికి చెందిన వ్యక్తికి ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటించడం కాంగ్రెస్ పార్టీ పరాయి పాలనకు నిదర్శనంగా నిలుస్తుందని ఆరోపించారు. బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నామా నాగేశ్వరరావు సైతం ఖమ్మం పార్లమెంటు పరిధిలో ఏ ఒక్క అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన పాపన పోలేదని ఆరోపించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలకు ఒక్క పరిశ్రమను కూడా తీసుకురాలేకపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత అనేక సంవత్సరాలుగా ప్రకటనలకే పరిమితం అవుతున్న కొత్తగూడెం మైనింగ్ కాలేజీని యూనివర్సిటీగా చేయడంలో సైతం పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. బిజెపి పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తాండ్ర వినోద్ రావు సైతం మూడు నెలల క్రితం కేవలం బిజెపి టికెట్ వస్తుందనే నమ్మకంతోటే ఇక్కడికి వచ్చి పోటీలో నిలబడ్డారని తెలిపారు. ఒకవేళ ఓడిపోతే ఆయన మళ్ళీ విదేశాలకు వెళ్లిపోవడం ఖాయమని స్పష్టం చేశారు. మూడు ప్రధాన పార్టీలు తమ తమ అభ్యర్థులను సేవ, ప్రజలకు అందుబాటులో ఉండే విధానం బట్టి టికెట్లు కేటాయించకుండా, కేవలం డబ్బున్న మారాజులకే టికెట్లు కేటాయించి తమ స్వామి భక్తిని చాటుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బడుగు,బలహీన వర్గాలకు రాజ్యాధికారం వచ్చినప్పుడు మాత్రమే తమ హక్కులను వారే సాధించుకోగలుగుతారనే విశాల దృక్పథంతో డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారని గుర్తు చేశారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో పాలకులు ఇప్పటికీ విఫలమవుతున్నారంటే ప్రశ్నించేతత్వం లేకపోవడమేనని అన్నారు. పాలన పరాయి వాళ్ల చేతిలో పెట్టి మన హక్కులను అడుక్కోవడం ఇంకా ఎంతకాలం చేయాల్సి వస్తుందని ప్రశ్నించారు. బడుగు,బలహీన వర్గాలకు న్యాయం చేయాలంటే అందుకు సరైన మార్గం బీఎస్పీ పార్టీలోనే దొరుకుతుందని స్పష్టం చేశారు. ప్రధాన పార్టీలన్నీ 10 శాతం కూడా లేని అగ్రవర్ణాలకు టికెట్లను కేటాయిస్తే బీఎస్పీ పార్టీ మాత్రమే దళితుడైన తనకు కొత్తగూడెం నియోజకవర్గం నుంచి అసెంబ్లీ అభ్యర్థిగా, ఖమ్మం పార్లమెంటు నుంచి ఎంపీ అభ్యర్థిగా అవకాశం ఇచ్చిందని గుర్తు చేశారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే బీఎస్పి పార్టీ మేనిఫెస్టో అని స్పష్టం చేశారు. విజ్ఞులైన ప్రజలు పోటీలో ఉన్న అభ్యర్థుల ప్రతి ఒక్కరి గుణగణాలను, పనితీరును బేరీజు వేసుకొని తమ విలువైన ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుర్ర ఉపేంద్ర సాహు, జిల్లా ఇంచార్జ్ లు మేకతోట పుల్లయ్య, కర్రీ కృష్ణ, ఐతగాని శ్రీనివాస్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు చెరుకుపల్లి నాగేశ్వరరావు, మిరియాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ని భారీ మెజారిటీతో గెలిపించుకుందాం .

**-మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి .**

నాగర్ కర్నూల్ జిల్లా/తెలకపల్లి/మే1(అక్షరం న్యూస్)

నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థిగా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ని భారీ మెజారిటీతో గెలిపించుకుందామని నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మండలంలోని అనంతసాగర్, గడ్డంపల్లి గ్రామాలలో మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెంబ్లీ ఎన్నికలలో మీరంతా మోసపోయారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలలో ఒక్కటి కూడా అమలు చేయలేదని రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి రైతులను నట్టేటా ఉంచారని రూ.4 వేల పించన్ అని తల్లులను నిండా మోసం చేశారని నిరుద్యోగులకు ఉద్యోగాలు అని చెప్పి నా తమ్ముళ్లను ఆగం చేసిండు, కళ్యాణ లక్ష్మీ, కేసీఆర్ కిట్ ఇలా పథకాలు అన్ని పోగొట్టుకున్నాం.పెన్షన్ ల కోసం పెద్దమనుషులు చెప్పులు అరిగేదాకా తిరుగుతున్నారు.గ్రామాలకు వచ్చే కాంగ్రెస్ నాయకులను రుణమాఫీ పై రైతులు నిలదీయాలని అన్నారు. గ్యారెంటీల పేరుతో మోసం చేసిన కాంగ్రెస్ ను కర్రకాల్చి వాత పెట్టాలి.వచ్చే సీజన్ నుంచి రైతుబంధును కూడా నిలిపివేసే ప్రమాదం పొంచి ఉందని



మరోసారి మోసపోకుండా కారు గుర్తుకు ఓటు వేసి పొరపాటును సరిదిద్దుకుందాం అని కోరారు. మళ్ళీ కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు దేవుళ్ళ మీద ఓట్లు వేసి మల్లోకసారి మోసం చెయ్యాలి అని చూస్తున్నారని ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మనం సున్నం పెట్టాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి రఘురాం రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

**పొంగులేటి మాధురి పర్యటనను విజయవంతం చేయాలి**



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ మే.01/అక్షరం న్యూస్**

మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సతీమణి పొంగులేటి మాధురి రామవారం నందుగల పాత పోస్ట్ ఆఫీస్ గ్రౌండ్ నందు మహిళలతో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి గెలుపు విస్తృత ప్రచారం నిర్వహించనున్నారని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఇంఛార్జీలు నాగేంద్ర త్రివేది , బోయినపల్లి సురేష్ , ఎండి రజాక్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఐ, సిపిఎం మరియు టీజేఎస్ మిత్రపక్షాలు బలపర్చిన ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి విజయానికి అందరూ సమిష్టిగా కృషి చేస్తూ అత్యధిక మెజారిటీతో గెలిపియాలని కోరారు. అదేవిధంగా నేడు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సతీమణి పొంగులేటి మాధురి రామవారం నందుగల పాత పోస్ట్ ఆఫీస్ గ్రౌండ్ నందు మహిళలతో ఆత్మీయ సమ్మేళనం ద్వారా ఎంపీ అభ్యర్థి అయినటువంటి రామ సహాయం రఘురాం రెడ్డి గెలుపు కోసం ఓటర్లను అభ్యర్థించడం జరుగుతుందని , అలాగే పార్టీలో చేరికలు కూడా జరుగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య కాంగ్రెస్ కార్యకర్తలు శ్రీనివాస్ రెడ్డి సత్యరాజ్, మోహన్ , హుస్సేన్ , సమ్మయ్య , సారంగపాణి, జానీ, హరి సింగ్, నాగరాజు, అబ్బాస్, ప్రదీప్, శ్యాం నాయక్ ,రామచంద్ర, వాలి , కే శివ, జావిద్.ఎం కొమురయ్య, కే మధు, ఆర్ శ్రీనివాస్, చింటూ, బత్తిని రాజశేఖర్, శ్రీను, బి శ్రీను, కే ప్రవీణ్, మరియు అయూబ్ షేక్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కార్మిక, ఉద్యోగుల హక్కులు కనీస సౌకర్యాలు కల్పించాలి

**బిజెపికి స్పీడ్ బ్రేకులు వేయాలి.**
**ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాల రాజ్.**




**నాగర్ కర్నూల్ మే 1 (అక్షరం న్యూస్)**

రాష్ట్రంలో కార్మిక, ఉద్యోగుల హక్కులు కోసం కనీస సౌకర్యాలు ప్రభుత్వం కల్పించాలని ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాల రాజ్ అన్నారు. బుధవారం తిమ్మాజిపేట మండల కేంద్రంలో ఉన్న మద్యం గోదాం ముందు మేడే సందర్భంగా ఏఐటీయూసీ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉద్యోగులు కార్మికుల సమస్యలపై సమరశీల పోరాటం చేస్తూ అన్ని కార్మిక సంఘాలు ఐక్యం చేసి కార్పొరేట్ సంస్థలకు, దోపిడీ సమాజానికి వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేస్తోందన్నారు. దేశంలో రాష్ట్రంలో కార్మిక, ఉద్యోగుల హక్కులు కోసం కనీస సౌకర్యాలు కల్పించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, కొత్త ఆర్థిక విధానాలు, ప్రపంచీకరణ, కార్పొరేట్ సంస్థలు అనుకూలం గా నిర్ణయించే ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యోగులు, కార్మికులతో ఐక్యంగా పోరాటం నడిపిందన్నారు.బిజెపి ప్రభుత్వం సాధించుకున్న చట్టాలను రద్దు చేసి పెట్టుబడి శక్తులకు కార్పొరేట్ శక్తులకు మేలు చేసే విధంగా అమలు చేసింది రైతులు పండించిన పంట అమ్మితే మార్కెట్లో మద్దతు ధర రావడం లేదు కానీ ఆదాని అంబానీ చేసిన అప్పులను రద్దు చేసి ప్రజల మీద భారం మోపింది. రైతులకు ఎరువులు విత్తనాలు క్రిమిసంహారక మందులు లభ్యం కావడం లేదు కార్మికులకు పోరాడి సాధించుకునే చట్టాలు పిఎఫ్ ఈఎస్ఐ గ్రాడ్యుటి బోనస్ చట్టాలు వర్తించకుండా ప్రయత్నం చేస్తుంది. అందుకోసమే పార్లమెంట్ ఎన్నికల్లోఇండియా కూటమికి తమ ఓటు వేయి గెలిపించి బిజెపి ప్రభుత్వానికి మోడీ కి స్పీడ్ బ్రేక్ కు వేసినట్లు అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మద్యం గోదాం హమాలి కార్మిక నాయకులు జీవన్ రాజు మధు నాగయ్య గురువయ్య ఆంజనేయులు శివ తదితరులు వున్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన కార్పొరేటర్ హమీద్ పటేల్



**శేరిలింగంపల్లి మే 1 అక్షరం ప్రతినిధి**

మంగళవారం చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ జి రంజిత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ ని వారి చేతులు మీదుగా కాంగ్రెస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.

# పదో వార్డులో ఘనంగా మేడే వేడుకలు

**కార్మికుల శ్రమకు విలువను తెచ్చింది మే డే ...మే డే పథకాన్ని ఆవిష్కరించిన కౌన్సిలర్ : మునిగడప పద్మ**

భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ మే.01/ అక్షరం న్యూస్‌బీ కార్మికుల శ్రమకు విలువను తెచ్చింది మే డే అని పదవ వార్డు కౌన్సిలర్ మునిగడప పద్మ అన్నారు. మేడేను పురస్కరించుకొని రామవరం పదో వార్డులో మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు .బుధవారం స్థానిక రామవరం లక్ష్మీ టాకీస్ ఏరియా, నేతాజీ బస్తి ,నాగయ్య గడ్డలో ఏర్పాటుచేసిన మేడే జెండాలను అ వార్డు కౌన్సిలర్ మునిగడప పద్మ ఆవిష్కరించారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రమకు తగ్గ ఫలితాన్ని ,శ్రమకు విలువను తీసుకొచ్చింది మేడే నే అన్నారు. కార్మికులకు అండ, దండ ఎర్రజెండాయనని ఈ సందర్భంగా ఆమె ప్రజలకు సూచించారు. నేతాజీ బస్తి లోని మేడే జెండాను 90 సంవత్సరాల వెంకమ్మ అనే వృద్ధురాలతో ఆవిష్కరించారు. ప్రపంచ కార్మికులారా ఏకంకండి! కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి !అంటూ నినాదాలతో ఘనంగా మేడను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు మునిగడప వెంకటేశ్వర్లు , నాయకులు తమ్మ సత్యనారాయణ, సూరి మేని జనార్ధన్, రామ్ కాటన్, రామ్ రాజ్, తొగరు నరేంద్ర కుమార్, పిల్లి భూపతి, రామ్ రాజేశ్వరరావు, మహిళ నాయకురాలు ముద్దం మార్తమ్మ, మేడిపల్లి వెంకటలక్ష్మి ,నూరి, షహనాజ్, రామ్ సుజాత, దేవిపుత్ర రాజమణి తదితరులు పాల్గొన్నారు.



# లేబర్ కోడ్ లతో కార్మికుల భవిష్యత్ అంధకారం.

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఏం బాల నరసింహ.**
**ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు పలుచోట్ల అరుణ పతాకాన్ని ఆవిష్కరించిన నాయకులు.**

**నాగర్ కర్నూల్ మే1 (అక్షరం న్యూస్)**

100 సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న 44 కార్మిక సంక్షేమ చట్టాలను తొలగించి వాటి స్థానంలో బిజెపి కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లతో కార్మికుల భవిష్యత్తు అందాకారం కానున్నట్లు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాల నర్సింహ ఆవేదన వ్యక్తం చేశారు కుమ్మెర ఆటో స్టాండ్ అడ్డా దగ్గర ఏఐటియుసి జెండాను ఆయన ఎగురవేశారు.అదేవిధంగా నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఏఐటియుసి ఆధ్వర్యంలో పలుచోట్ల అరుణ పతాకం ఆవిష్కరణ కార్యక్రమంనిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ రోజురోజుకు కార్మిక హక్కులు దిగజారిపోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 138 సంవత్సరాల క్రితం ఉన్న 12 గంటల పని విధానాన్ని మళ్లీ మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెడుతున్నారంటే దేశం పురోగమనంలో ఉందా లేక తిరోగమనంలో ఉందా ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. టెక్నాలజీలు మారుతున్న , యాంత్రికరణ పెరుగుతున్న కార్మికుల శ్రమను దోచుకోవటం ఇంకా పెరుగుతూనే ఉందన్నారు. అసంఘటిత రంగంలోని హమాలీలు, బిల్డింగ్ వర్కర్స్, ఆటో కార్మికులు చేసుకున్నంతకాలమే వారి జీవితం సజావుగా సాగుతుందని ఒకవేళ అనారోగ్యం పాలై, లేదా వయసు మీద పడిన తర్వాత వారు దుర్భరమైన జీవితాన్ని గడపాల్సి వస్తుందని ఆయన తెలియజేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమం కోసం సమూలంగా అధ్యయనం చేసి వారికోసం ఒక సంక్షేమ బోర్డుతో పాటు ఇంకా మెరుగైన చట్టాలను తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. పోరాడితే తప్ప కార్మికుల హక్కుల సాధించడం సాధ్యం కాదని కావున భవిష్యత్తు పోరాటానికై మే డే స్ఫూర్తితో 4 లేబర్ కోడ్ లకు రద్దు చేయడానికి కావాల్సిన పోరాట రూపు కల్పన



చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా కార్మిక లోకానికి పిలుపునిచ్చారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ముందు ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎం శివశంకర్ ఏఐటీయూసీ జెండా ను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి చిన్నపాగ శ్రీనివాసులు, వివో ఎలా సంగం జిల్లా అధ్యక్షులు బిజ్జా శ్రీనివాసులు, ఏఐటీయూసీ జిల్లా నాయకులు బాల పిరు, బండి లక్ష్మీపతి కేశమల్లే శివకృష్ణ సురేష్, నాగర్ కర్నూల్ ఏఐటీయూసీ అనుబంధ ఆటో యూనియన్ కార్మికులు ఎండి రజాక్ ఎండి సర్దార్ ఎండి మాసూమ్ భీమయ్య లక్ష్మయ్య ఎండి బాబా, రవి, సి, వెంకటయ్య, ఎల్ బాలస్వామి, సంతు, నిరంజన్ ,దాసరి కురుమయ్య, లు ఆస్పత్రి కార్మికులు అజ్మీరా గౌరమ్మ నాగమణి మణెమ్మ ఇంకా పదిమంది కార్మికులు సిపిఐ మండల కార్యదర్శి మర్యాద వెంకటయ్య, సిపిఐ టౌన్ కార్యదర్శి కపిలవాయి గోపీచారి, సిపిఐ టౌన్ సహకార దర్శి కుత్ర శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆధారాలు సమర్పిస్తే జప్తు చేసిన నగదు, ఆభరణాలు విడుదల

**డి.సి.ఓ. శ్రీమాల**

**కోటి 44 లక్షలకు పైగా నగదు జప్తు, కోటి 34 లక్షలకు పైగా విడుదల**

పెద్దపల్లి ప్రతినిధి, మే -01 అక్షరం న్యూస్

లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో నిర్వహిస్తున్న తనిఖీలలో జప్తు చేసిన సొమ్ము,ముఖ్యమైన ఆభరణాలకు సంబంధించిన ఆధారాలను సమర్పిస్తే వాటిని జిల్లా గ్రీవెన్స్ కమిటీ పరిశీలించి సహేతుకత ప్రకారం జప్తు చేసిన సొమ్ము , విలువైన ఆభరణాలను విడుదల చేయడం జరుగుతుందని ఎన్నికల ఖర్చుల నమోదు నోడల్ అధికారి, డి.సి.ఓ - శ్రీమాల తెలిపారు.పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో నిర్వహించిన తనిఖీలలో ఇప్పటి వరకు కోటి 44 లక్షల 84 వేల 482 రూపాయలను జప్తు చేసి, వీటిలో కోటి 34 లక్షల 30 వేల 102 రూపాయలను విడుదల చేశామని అన్నారు.మంథని అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోలి 6 లక్షల 81 వేల 830 రూపాయలు, లిచెన్నూరు అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోలి 5 లక్షల 49 వేల 200 రూపాయలు, లిబెల్లంపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోలి 48 లక్షల 56 వేల 722 , లిమంచిర్యాల అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోలి 15 లక్షల 17 వేల 930 రూపాయలు సీజ్ చేయగా, ఆధారాలను పరిశీలించిన గ్రీవెన్స్ కమిటీ పూర్తి స్థాయిలో నగదును విడుదల చేయడం జరిగిందని అన్నారు. రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోలి 21 లక్షల 90 వేల 90 రూపాయలు సీజ్ చేయగా ఆధారాలను పరిశీలించి 19 లక్షల 61 వేల 710 రూపాయలను, లిపెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోలి 17 లక్షల 5 వేల 500 రూపాయలు సీజ్ చేయగా, ఆధారాలను పరిశీలించి 10 లక్షల 5 వేల 500 రూపాయలను, లిధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోలి 29 లక్షల 83 వేల 210 రూపాయలు నగదు సీజ్ చేయగా, ఆధారాలను పరిశీలించి 28 లక్షల 57 వేల 210 రూపాయలను విడుదల చేశామని అన్నారు.ప్రస్తుతం పెద్దపల్లి పార్లమెంట్ నియోజక వర్గం పరిధిలో ఇప్పటివరకు ఎన్నికల నేపథ్యంలో నిర్వహిస్తున్న తనిఖీలలో భాగంగా సీజ్ చేసిన నగదు కోటి 44 లక్షల 84 వేల 482 రూపాయలలో సరైన ఆధారాలు పరిశీలించి గ్రీవెన్స్ కమిటీ కోటి 34 లక్షల 30 వేల 102



రూపాయలను విడుదల చేసినట్లు, సరైన ఆధారాలు సమర్పించని కారణంగా 10 లక్షల 54 వేల 380 రూపాయలు విడుదల చేయలేదని అన్నారు.

ఎన్నికల నేపథ్యంలో నిర్వహించిన తనిఖీలలో జప్తు చేసిన సొమ్ము , అభరణాల పై ప్రతి రోజు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా సహకార అధికారి కార్యాలయంలో రివ్యూ నిర్వహించడం జరుగుతుందని, గ్రీవెన్స్ కమిటీ ప్రతిరోజు సమావేశం నిర్వహించి, ఆధారాలను పరిశీలించి జప్తు చేసిన నగదు, ఆభరణాలను విడుదల చేయడం జరుగుతుందని, తమ సొమ్ము తనిఖీల సమయంలో జప్తుకు గురైతే ఆందోళన చెందకుండా వాటికి సంబంధించిన ఆధారాలను జిల్లా గ్రీవెన్స్ కమిటీకి సమర్పిస్తే నగదును వెంటనే విడుదల చేయడం జరుగుతుందని డి.సి.ఓ. శ్రీమాల తెలిపారు.

# కార్మికుల చెమట నుండి పుట్టిందే మేడే పండగ



**ఓదెల/ పెద్దపల్లి మే.01. (అక్షరం .న్యూస్ )**


కార్మికుల శ్రమ దోపిడీ నుండి పుట్టిందే మేడే అని ఓదెల మండల సిపిఐ కార్యదర్శి కామ్రేడ్ కోడం స్వామి అన్నారు బుధవారం ఓదెల మండలంలోని పలు గ్రామాలలో మేడే వేడుకల్లో పాల్గొని జెండా ఆవిష్కరించారు ఈ సందర్భంగా హమాలి మరియు ఇతర కార్మికులతో కలిసి జండా ఆవిష్కరించి ఘనంగా మే డే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ యాంత్రికయుగం రాకముందు మనిషి గంటలకొద్దీ పనిచేసేవాడు అని. అదొక బానిస బతుకు. మనిషి తన విజ్ఞాన పరిశోధనల మూలంగా యంత్రాలను సృష్టించుకున్నాడు. అని యాంత్రిక యుగంలో క్యాపిటలిజం ఏవిధంగా పెరిగిందో అదే స్థాయిలో సామాజిక స్పృహ, చైతన్యం కూడా పెరిగాయి. అందువల్లనే పనిగంటల పోరాటం వచ్చింది. కానీ భారతదేశంలో చికాగో కంటే ముందే, కలకత్తాలో కార్మికులు నిర్ణీత పనిగంటల కోసం హౌరా రైల్వేస్టేషన్‌లో 1862లో సమ్మెచేశారు. అప్పటివరకు ఆ రైల్వే కార్మికులు 10 గంటలు పనిచేసేవారు. అప్పుడే బెంగాల్ పత్రికల్లో పాలకవర్గానికి చెందిన అధికారులు ఎన్ని గంటలు పనిచేస్తారో మేము కూడా అన్ని గంటలే పనిచేస్తామని డిమాండ్ చేశారు . కాగా, అది విస్తృత స్థాయిలో ప్రజా పోరుగా మారలేదు. కాబట్టి ఆ సంఘటన ఉద్యమ స్వరూపాన్ని అందుకోలేదు. ఈ నేపథ్యంలో1923లో మొదటిసారి భారతదేశంలో 'మే డే'ను జరుపుకోవడం జరిగింది. 1920లో ట్రేడ్ యూనియన్ ఏర్పడటం మూలంగా అప్పటినుంచే కార్మికవర్గంలో చైతన్యం పెరగడం మొదలైంది. అప్పటినుండి 'మే డే'ను జరుపుకోవడం జరుగుతుందని కానీ అసంఘటిత కార్మికవర్గం అన్ని రంగాల్లో వచ్చింది. 1985 తర్వాత చోటుచేసుకున్న ప్రైవేటైజేషన్, లిబరలైజేషన్, గ్లోబలైజేషన్ పరిణామాల వల్ల అసంఘటిత కార్మికవర్గాల కార్మిక చట్టాలు అమలుకు నోచుకోవడంలేదు. అని అన్నారు

పెట్టుబడిదారీ వ్యవస్థ వున్నంతవరకు శ్రమదోపిడీ, ఎక్కువ పనిచేయించుకోవడం సర్వసాధారణం. కార్మిక చట్టాలను ఐ.టి. రంగంలో కూడా అమలుకై పోరాటం చేయాలని ఈనాడు అత్యంత అవసరం. కార్మిక చట్టాలు అమలు చేయబోమని పాలకవర్గాలు బహుళజాతి కంపెనీలకు హామీలిస్తూ దేశంలోకి స్వాగతిస్తున్నాయి. అసంఘటితరంగంలో అయితే సరేసరి. ఇటీవల ప్రభుత్వం కాంట్రాక్టు, పార్ట్‌టైం ఉద్యోగుల పేరుతో ప్రవేశపెట్టిన ఔట్ %-% సోర్సింగ్‌లోను కార్మిక చట్టాల నియమాలు అమలులో లేవు


ప్రపంచీకరణ వలన వంద సంవత్సరాల క్రితం సాధించిన కనీస డిమాండ్లు కూడా ఈనాడు అమలుకు నోచుకోవడంలేదు.1886లో ఆరంభమైన ఈ ఉద్యమం 135వ పండగ జరుపుకుంది. ప్రపంచంలో ఎనిమిది గంటల పనికోసం చేసిన పోరాటం పెట్టుబడిదారీ వర్గం పతనానికి ఆరంభమవుతుందనుకున్నాం. పాత పరిస్థితులకు ప్రాణప్రతిష్ఠ చేస్తున్నాయి. ఆనాటి కార్మికవర్గ చైతన్యం మరోసారి వెల్లివిరుస్తుందని, ఈ మే డే నాడు కొత్త స్ఫూర్తిని రగిలిస్తుందని ఆశిద్దాం. ప్రపంచీకరణ, సామ్రాజ్యవాదం, పెట్టుబడిదారులు, బహుళజాతి కంపెనీలు, మొదలైన పీడక వర్గాలు శ్రామిక దోపిడీకి, కార్మిక చట్టాల ఉల్లంఘనకు సంఘటితమవుతున్న ఈ తరుణంలోనే ప్రపంచ కార్మికవర్గం ఆ శక్తులను ప్రతిఘటించేందుకు ద్విగుణీకృత ఉత్సాహంతో పోరాడాలి. ప్రపంచ శాంతిని అసలు ఈ భూగోళాన్నే కాపాడుకోవాల్సిన అవసరం కూడా ఉంది. అందుకు కార్మిక శ్రేణులు ఏకం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కామ్రేడ్ కోడం స్వామి మరియు వివిధ గ్రామాల కార్మికులు హమాలి కార్మికులు భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు

# కొండా విశ్వేశ్వర్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలి.

శేరిలింగంపల్లి మే1 అక్షరం ప్రతినిధి చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపుకై శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని బసవతారక నగర్ లో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన బిజెపి స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లో గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పాల్గొని బిజెపి పార్టీ చేవెళ్ల ఎంపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ని మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ ఓట్ల కోసం రాజకీయాలు చేసే నాయకులు బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒకవైపు అయితే ప్రజా సంక్షేమ కోసం రాజకీయాలకతీతంగా ఇప్పటికే పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన బిజెపి ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి మరొకవైపు అని, ప్రజా సేవ చేయడానికి రాజకీయాల్లోకి రావాలి కానీ పదవుల కోసం కాదన్నారు. ప్రజా సంక్షేమం కోసం నిత్యం పనిచేసే నాయకుడు మన ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అని అన్నారు. ఇటువంటి నాయకుడిని మే 13న జరిగే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమం లో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వసంత్ కుమార్ యాదవ్ గచ్చిబౌలి డివిజన్ సీనియర్ నాయకులు మీన్ లాల్ సింగ్, గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు శివ సింగ్, తిరుపతి, సీనియర్ నాయకులు కిషన్ గౌలి, మహేష్ గౌలీ, శ్రీనివాస్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి, గోపాల్, బాబ్లు సింగ్, రాజు, శ్రీను, యాదయ్య, గోవింద, ప్రసాద్, ఉమేష్, గంగాధర్, కార్యకర్తలు, బసవతారక నగర్ కాలనీ వాసులు, స్థానిక నేతలు, తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ ప్రమాదాల నివారణ కోసమే అవగాహన సదస్సులు



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) మే 1:**

విద్యుత్ ప్రమాదాల నివారణ కోసమే విద్యుత్ శాఖ సిబ్బందితో పాటు వినియోగదారులకు విద్యుత్ భద్రతపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు జనగామ డిఇ ఎం. లక్ష్మీనారయణ రెడ్డి అన్నారు. విద్యుత్ భద్రతా వారోత్సవాలలో భాగంగా రఘునాథపల్లి సబ్ డివిజన్ పరిధిలోని విద్యుత్ సిబ్బందితో పాటు వినియోగదారులకు రఘునాథపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ ఆవరణలో బుధవారం నిర్వహించిన అవగాహన సదస్సుకు జనగామ డిఇ లక్ష్మీనారయణ రెడ్డి హాజరై మాట్లాడారు. విద్యుత్ ప్రమాదాలకు గురై ప్రాణాలు పోకుండా ముందస్తుగా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనే దానిపై విద్యుత్శాఖ సిబ్బందితో పాటు వినియోగదారులకు సంపూర్ణ అవగాహన కల్పించడానికే అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ నెల 2న జనగామ మండలంలో, 3న దేవరుప్పుల మండలంలో, 4న బచ్చన్నపేట మం డలంలో, 6న లింగాలఘణపురం మండలంలో, 7న తరిగొప్పుల, నర్మెట మండలాలలో విద్యుత్ భద్రతపై అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం విద్యుత్ భద్రత పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో రఘునాథపల్లి ఏడిఇ మనోహర్ రెడ్డి, ఎస్ఎవో జయరాజ్, ఎఇలు రాహుల్, రవిందర్, సబ్-ఇంజనీర్ వినయ్ కుమార్, సిబ్బంది వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# ఉపాధి హామీ కూలీలకు మహిళా సాధికారతపై అవగాహన

**ఎండాకాలం దృష్ట్యా ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు పంపిణీ**



**పెద్దపల్లి, ప్రతినిధి మే-1 అక్షరం న్యూస్**

పెద్దపల్లి మండలం రాఘవాపూర్ గ్రామంలో బుధవారం ఉపాధి హామీ కూలీలతో మహిళా సాధికారిత, గ్రామాభివృద్ధి కొరకై ప్రతి ఒక్కరూ తోడ్పడాలని మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ దయా అరుణ, స్పెషలిస్ట్ ఇన్ ఫైనాన్స్ లిటరసి ఎస్.సంధ్య అన్నారు.మహిళా సాధికారత కేంద్రం కో-ఆర్డినేటర్ దయా అరుణ, స్పెషలిస్ట్ ఇన్ ఫైనాన్స్ లిటరసి ఎస్.సంధ్య మాట్లాడుతూ,లి మహిళలు వ్యక్తిగత పరిశుభ్రత, సైబర్ నేరాల పైన అవగాహన కలిగి ఉండాలని, అలాగే బాలికల చదువు ప్రాముఖ్యత, బాల్య వివాహాల నిషేధం గురించి వివరిస్తూ,పని ప్రదేశాలల్లో మహిళలపై హింస, దాడులు జరిగినప్పుడు సంప్రదించవలసిన హెల్ప్ లైన్, టోల్ ఫ్రీ నెంబర్స్, సఖీ కేంద్రం సేవలు, అంగన్వాడి సేవలు, చైల్డ్, వయోవృద్ధులు, వికలాంగుల సంరక్షణ అంశాలపై అవగాహన కల్పించారు.అదేవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లబ్ధి, బీమా పథకాలపైన అవగాహన కల్పిస్తూ వాటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.అనంతరం ఎండాకాలం దృష్ట్యా ఎండ దెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ, ఉపాధి హామీ కూలీలకు ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ సి.హెచ్.శ్రీదర్, ఫీల్డ్ అసిస్టెంట్ సంపత్, అంగన్వాడీ టీచర్, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఆర్జి-3 ఏరియా బొగ్గు ఉత్పత్తి 93 శాతం...



**పెద్దపల్లి/సింగరేణి/ మే1/ అక్షరం న్యూస్:**

ఏప్రిల్ నెల బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణా వివరాలను ఆర్జి-3 మరియు ఏపిఏ ఏరియా జనరల్ మేనేజర్ ఎన్ సుధాకర రావు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఏప్రిల్ నెలలో ఆర్జి-3 ఏరియాకు నిర్దేశించిన 5.38 లక్షల టన్నులకు గాను 5.03 లక్షల టన్నులు 93 శాతం బొగ్గు ఉత్పత్తితో పాటు 100 శాతం మట్టి తీయడం జరిగిందని మరియు 7.44 లక్షల టన్నుల బొగ్గును రవాణా చేయడం జరిగిందన్నారు. అలాగే అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా ఏప్రిల్ నెలకు నిర్దేశించిన 1.68 లక్షల టన్నులకు గాను 0.80 లక్షల టన్నులు 48 శాతం బొగ్గు ఉత్పత్తితో పాటు 0.57 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు. ఉద్యోగులందరూ బాధ్యతాయుతంగా పనిచేస్తూ సింగరేణి సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను సాధించడానికి కృషి చేయాలన్నారు.

# శేరిలింగంపల్లి బిఆర్ఎస్/బీజేపీ కి బిగ్ షాక్..!

**కాంగ్రెస్ పార్టీలో చేరిన పలువురు నేతలు.**



శేరిలింగంపల్లి మే 1 అక్షరం ప్రతినిధి శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన చందానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ అశోక్ గౌడ్, శేరిలింగంపల్లి నియోజకవర్గ గౌడ్ సంఘం అధ్యక్షులు లక్ష్మీనారాయణ గౌడ్, నియోజకవర్గ సీనియర్ నాయకులు కరుణాకర్ గౌడ్, కుమార్ యాదవ్, రామచందర్, లక్ష్మ రెడ్డి వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏ.రేవంత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఉరిటీ వెంకట్ రావు, రవీందర్ రెడ్డి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.


# ఘనంగా కార్మిక దినోత్సవ వేడుకలు



**హనుమకొండ/భీమదేవరపల్లి/మే 01(అక్షరం న్యూస్):**

శ్రామిక వర్గాల శ్రమకు గుర్తుగా జరుపుకునే అంతర్జాతీయ కార్మిక దినం (మే డే) వేడుకలు హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ఎఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి అదరి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించగా సీపీఐ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరించి మాట్లాడారు. శ్రమ జీవుల కష్టానికి, చెమట చుక్కకు విలువ, కార్మిక పోరాటానికి దక్కిన ఫలితం మేడే అని అన్నారు. మండలంలోని ములుకనూరు, కొప్పూర్, కొత్తకొండ, వంగర, రాంనగర్ తదితర గ్రామాల్లో ఎర్రజెండాలు రెపరెపలాడాయి. ఈ వేడుకలలో కొంగల రామచంద్రా రెడ్డి, మార్పు కృష్ణారెడ్డి, నడిగోటి సుధాకర్, పిట్టల రమేష్, రావుల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కాంగ్రెస్ అత్యధిక స్థానాలు గెలుపొందడం ఖాయం



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 30/ అక్షరం న్యూస్ : రాష్ట్రంలో అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షులు బొక్క ప్రభాకర్, బీఆర్ ఎస్ మాజీ ప్రధాన కార్యదర్శి పలుగుచెరువు మహేష్ అన్నారు. బుధవారం చేవెళ్ల ఎంపీ అబ్యర్థి శ్రీ గడ్డం రంజిత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సమక్షంలో వారు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అనుముల జాన్ పాల్, మహేందర్, విశాల్, మహేష్, అరుణ్ బాబు, సురేష్, ప్రశాంత్, శాంతి కుమార్, కిషోర్, శ్రీనివాస్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# ప్రధాని పదవికే మచ్చ తీసుకొచ్చేలా మాట్లాడుతున్న “మోడీ”


- రిజర్వేషన్లు తొలగించేందుకు భారీ కుట్ర
- -మీడియా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఫైర్



రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ మే 1 (అక్షరం న్యూస్)బీ భారతదేశంలో మొదటి విడుత రెండవ విడుత లోకసభ ఎన్నికలు అయిన తర్వాత నరేంద్ర మోడీ ప్రధానమంత్రి హోదాలో ఉండి ప్రకటనలు చూస్తే ప్రధాని పదవికే మచ్చ వచ్చే విధంగా నీచంగా వ్యవహరిస్తున్నాడని బిజెపి ఓడిపోతుందని ప్రస్టేషన్లో మతిభ్రమించి మాట్లాడుతున్నాడని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ విలేకరుల సమావేశంలో ఆరోపించారు. సిరిసిల్ల పట్టణ కేంద్రం లో పలుచోట్ల మేడే కార్మికుల దినోత్సవం వేడుకల్లో వేములవాడ ఎమ్మెల్యే విప్ ఆది శ్రీనివాస్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్రావు సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ పీకే మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం సిరిసిల్ల నేతన్న విగ్రహం వద్ద నిర్వహించిన కార్నర్ మీటింగ్లో పాల్గొని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఉత్తర దక్షిణ భారతదేశంలో మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి ఓడిపోతుందని ప్రెస్టేషన్లో నరేంద్ర మోడీ ఉన్నాడని అన్నారు. నరేంద్ర మోడీ 400 సీట్లు గెలుచుకుంటే బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చవచ్చని ఎస్సీ ఎస్టీ బీసీలకు రిజర్వేషన్లు రద్దు చేయవచ్చని భావిస్తున్నారు. మూడో వంతు మెజార్టీ ఉంటే రాజ్యాంగాన్ని మార్చవచ్చని భవిష్యత్తులో నియంత పాలన కొనసాగించవచ్చని దేశంలో దళితులు, గిరిజనులు, బడుగు బలహీన వర్గాలు ఉండకూడదని కలలు కంటున్నాడని ఆరోపించారు. అందుకే ఆ ఆలోచనలో అబ్ కీ బార్ చార్సావ్ అంటున్నాడని అన్నారు. ఈ నెల 3న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిరిసిల్ల మొదటి బైపాస్ సమీపంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని వివిధ గ్రామ ప్రజలు అభిమానులు కార్యకర్తలు మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా లోని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చొప్పదండి మండలం లో ఎన్నికల ప్రచారం మొదలు పెట్టిన ఎమ్మెల్యే


- మండలం లోని చాకుంట, వెదురుగట్ట,భూపాలపట్నం గ్రామంలలో
- ఎన్నికల ప్రచారాన్ని బుధవారం రోజున మొదలు పెట్టిన
- చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



చొప్పదండి / కరీంనగర్, మే 01( అక్షరం న్యూస్ )
కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం చాకుంట, వెదురుగట్ట, భూపాలపట్నం, గ్రామాలలో పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా కరీంనగర్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేంద్ర రావు కి మద్దతుగా చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఎన్నికల ప్రచారం లో పాల్గొన్నారు.

## ఏన్కూరు, తల్లాడల్లో మంత్రి పొంగులేటి, అభ్యర్థి రఘురాం రెడ్డి ప్రచారం..

**పాల్గొన్న ఎమ్మెల్యేలు మట్టా రాగమయి , రాందాస్ నాయక్...**





ఖమ్మం/ తల్లాడ మే 1 ( అక్షరంన్యూస్)
ఈ లోక్ సభ ఎన్నికల్లో సీపీఐ, సీపీఎం బలపర్చిన కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘు రాం రెడ్డి ని గెలిపించాలని కోరుతూ.. ఏ న్కూరు, తల్లాడ మండల కేంద్రాల్లో బుధవారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి రోడ్ షో నిర్వహించారు. సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ..ప్రజా సంక్షేమ పాలన కోసం కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎన్నుకుందాం అన్నారు. మతతత్వ బీజేపీ ఆటలు ఇకపై సాగవు అని, ఇండియా కూటమి కే ప్రజలు పట్టం కట్టబోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చొప్పదండి లో బుధవారం రోజున మొదలు పెట్టిన కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

- చొప్పదండి పట్టణం లో ఇంటింటి ప్రచారం నిర్వహించిన పట్టణ అధ్యక్షులు ముద్దం తిరుపతి, కాంగ్రెస్ నాయకులు



చొప్పదండి/ కరీంనగర్, మే 01 (అక్షరం న్యూస్ )
కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణం లోని 10.12 వార్డ్ లలో పుంజుకున్న కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం ను బుధవారం రోజున మొదలుపెట్టారు.కాంగ్రెస్ చేపట్టిన గ్యారంటీలపై ప్రతి ఇంటింటికి చేరవేస్తూ గతంలో ఎమ్మెల్యే కు ఇచ్చిన మద్దతు ఈసారి మన కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వెంచాల రాజేందర్ రావు కి భారీ మెజార్టీ ఇవ్వాలని ప్రచారం చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి వెంచాల రాజేందర్ రావు సోదరుడు నిశాంత్,పట్టణ అధ్యక్షుడు ముద్దం తిరుపతి గౌడ్. మండల వైస్ ప్రెసిడెంట్. సోషల్ మీడియా కోఆర్డినేటర్ సంబోజి సునీల్ లు పాల్గొన్నారు.

## తెలుగు తమ్ముళ్ళూ కలిసి రండి..

**టీడీపీ కార్యాలయానికి వెళ్లి కోరిన మంత్రి పొంగులేటి**



ఖమ్మం/ తల్లాడ మే 1 (అక్షరంన్యూస్)
ఖమ్మం:ఈ లోక్ సభ ఎన్నికల్లో సీపీఐ, సీపీఎం బలపర్చిన కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘు రాం రెడ్డి కి మద్దతు ఇచ్చి..అందరి సహకారం తో భారీ విజయాన్ని అందిద్దాం అని కోరారు. అభ్యర్థి రఘు రాం రెడ్డితో కలిసి బుధవారం నగరంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయానికి వెళ్లారు. అక్కడి బాధ్యులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, కేతోనేని హరీష్, ఇతర ముఖ్య నాయకులతో మాట్లాడారు. బీఆర్ ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. తెలుగు తమ్ముళ్లు నేరుగా వచ్చి కలవొచ్చని భరోసా ఇచ్చారు. రఘురాం రెడ్డి కి అంతా మద్దతుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీ నారాయణ, విద్యా, మౌలిక వసతుల కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు మద్దినేని స్వర్ణకుమారి, నాయకులు ఎండీ. ముస్తఫా, కొప్పుల చంద్ర శేఖర్ రావు, బాణోత్ ఉత్తేజ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సేసీస్సీ ఫలితాలలో శ్రీ కృష్ణవేణి హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందించిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి /కరీంనగర్, మే 01 (అక్షరం న్యూస్ )
శ్రీ కృష్ణవేణి హై స్కూల్ చొప్పదండి ఎస్సేస్సీ ఫలితాల్లో 10 జీపీఏ సాధించిన కె అక్షిత ని అభినందించి,కొంత నగదును చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం, పాఠశాల కరస్పాండెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి లు అందించి, విద్యార్థులను అభినందించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు మేడి శంబయ్య టీచర్లు సంభారాజ్,సతీష్,స్వామి, శ్రీనివాస్, హకీమ్,సంధ్య తదితరులు పాల్గొన్నారు

## కార్మికులకు అండగా ఉంటాం...



**మేడే కార్యక్రమాల్లో రఘురాం రెడ్డి**

ఖమ్మం/ తల్లాడ మే 1 (అక్షరంన్యూస్) ఖమ్మం:బతుకు దెరువు, కుటుంబ పోషణ కోసం చెమటోడ్చి శ్రమిస్తున్న కార్మికుల%శీ%దరి కీ అండగా ఉంటామని కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘు రాం రెడ్డి అన్నారు. బుధవారం ఖమ్మం రూరల్ మండలం ఎదులాపురం లో సీపీఐ ఆధ్వర్యంలో ఏఐటీయూసీ, నగరంలోని గాంధీ చౌక్ లో ఐఎన్టీయూసీ జెండాల ఆవిష్కరణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రఘురా%శీ% రెడ్డి మాట్లాడుతూ..రక్షణ చట్టాలు కచ్చితంగా అమలయ్యేలా, పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు అందేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీ నారాయణ, సీనియర్ నాయకులు కొత్తా సీతారాములు, మద్దినేని స్వర్ణ కుమారి, ముదిరెడ్డీ నిరంజన్ రెడ్డి, ముస్తఫా, దీపక్ చౌదరి, కొప్పుల చంద్రశేఖర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## 2024 ఎస్సేసీస్సీ ఫలితాలలో వీణాదరి విద్యార్థుల ప్రతిభ

- ప్రతిభ కనబరచిన విద్యార్థులను అభినందించిన కరస్పండెంట్ తిప్పర్తి శ్రీనివాస్



చొప్పదండి /కరీంనగర్,మే 01అక్షరం (న్యూస్ )
కరీంనగర్ జిల్లా చొప్పదండి మండల కేంద్రంలోని వీణాధరి ఉన్నత పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు మంగళవారం ప్రకటించిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో అత్యంత ప్రతిభ కనబరిచారు. శనిగరపు హర్షవర్ధన్ 10 జిపిఏ సాధించగా, గొల్లపల్లి శ్రేయ 9.8 జిపిఏ, పొన్నాల అక్షయ 9.7 జిపిఏ, జాగిరిపూజ, రంగు అభినయశ్రీ, బద్దెనపల్లి అభినయ లు 9.5 జిపిఏ, అలాగే గుర్రం అక్షయ 9.3 జిపిఏ, మేరుగు సాయి కళ్యాణ్ 9 జీపీఏ సాధించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన అభినందన సభలో కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్ అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని, లక్ష్య సాధన కోసం, ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని అన్నారు. అప్పుడే తమ లక్ష్యం నెరవేరుతుందని అన్నారు. అంతేకాకుండా, పాఠశాల సిబ్బంది మరియు తల్లిదండ్రులు అందించిన సహకారముతో ప్రతి సంవత్సరం అత్యున్నత ప్రమాణాలతో కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ప్రతిఏటా అత్యున్నత ఫలితాలను సాధిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్, కాంగ్రెస్ నుండి బిజెపిలో భారీ చేరికలు



కోహెడ/సిద్దిపేట,మే 01(అక్షరం న్యూస్)ప్రధాని నరేంద్ర మోదీ పాలన బండి సంజయ్ పోరాట పటిమకు ఆకర్షితులై కోహెడ మండలంలోని బీఆర్ఎస్ మరియు కాంగ్రెస్ పార్టీలకు చెందిన పలువురు నాయకులు బండి సంజయ్ సమక్షంలో బిజెపిలో చేరారు.కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయంలో బిజెపి జాతీయ ప్రధానకార్యదర్శి బండి సంజయ్ సమక్షంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు ఖమ్మం వేంకటేశం ఆధ్వర్యంలో
వింజపల్లి ఎంపీటీసీ ద్యాగటి సురేందర్, తంగాళ్లపల్లి వేణుగోపాస్వామి దేవస్థానం చైర్మన్ బిఆర్ఎస్ నాయకుడు ముప్పిడి శ్రీనివాస్ రెడ్డి,తెలంగాణ ఉద్యమకారుడు బిఆర్ఎస్ మాజీ మండల ప్రధానకార్యదర్శి అన్నాడి లక్ష్మారెడ్డి, తో పాటుగా శనిగరం, గుండారెడ్డిపల్లి, తంగాళ్లపల్లి, వింజపల్లి, తీగలకుంటపల్లి గ్రామాలకు చెందిన బిఆర్ఎస్-కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు మోగిలిపాలం కృష్ణంరాజు, మాడ రాజిరెడ్డి, గుజ్జు ధర్మయ్య, గికురు శ్రీనివాస్ రేవోజు శ్రీనివాస్, పుట్ట లక్ష్మణ్, నెరేళ్ల సదానందం, సింగిరాల సంతోష్, కొట్టే రవీందర్ ఎండి. మైమత్ ఖాన్, ఆరేళ్ళ బాబు జేరుపోతుల సంతోష్, బొగుల శ్రీకాంత్, కుడుమల బాబు, మద్దెల వెంకటేష్, చిట్ట రవి, గుళ్ల సురేష్, చొప్పరి బన్నీ, పొత్తూరు సాగర్, మరాఠీ సాయి, పిల్లి శ్రీకాంత్,కొమ్మిడి బాల్ రెడ్డి, సాయిండ్ల సంపత్, మెతుకు శేఖర్ రెడ్డి, తో పాటుగా వివిధ గ్రామాల నుండి బిజెపి పార్టీలో ఈరోజున చేరారు.ఈ కార్యక్రమంలో కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, ఖమ్మం వేంకటేశం తో పాటుగా మండల కోఆర్డినేటర్ ఏనుగుల సందీప్, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు మ్యాకాల రజినీకాంత్ రెడ్డి, బిజెపి మండల ప్రధానకార్యదర్శి పిల్లి నర్సయ్య గౌడ్, బిజెపి మండల కార్యదర్శి గాజుల వేంకటేశ్వర్లు, బిజెవైఎం మండల అధ్యక్షుడు కంది సత్యనారాయణ రెడ్డి, నాయకులు నాగు అజయ్, శతాబోయిన హరీష్ యాదవ్, అన్నాడి మధుసూదన్ రెడ్డి, విశ్వనాథం రాజయ్య, తదితరులున్నారు.

## తల్లాడ యూనివర్సల్ స్కూల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు అభినందనలు ...



ఖమ్మం/ తల్లాడ మే 1 (అక్షరంన్యూస్)
రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన ఎస్ఎస్సి ఫలితాలలో మండల కేంద్రంలో గల యూనివర్సల్ పాఠశాలలో విద్యనభ్యసించినటువంటి విద్యార్థులు 10/10 జీపీఏ తో మండలంలోని ప్రథమ స్థానంలో ఉత్తీర్ణత సాధించిన విషయం అందరికీ తెలిసిందే...ఈ సందర్భంగా స్థానిక యూనివర్సల్ విద్యాలయంలో విద్యార్థులను అభినందిచే కార్యక్రమం బుధవారం ఏర్పాటు చేశారు.
ఈ సందర్భంగా కరెస్పాండంట్ టీ కె ప్రసన్నన్ మాట్లాడుతూ కష్టపడి చదివి మండలానికి మంచి పేరు ప్రతిష్టలు తెచ్చిన విద్యార్థులు మరొక అడుగు ముందుకు వేసి చదువులో మరింత ప్రతిభ కనబరిచి ఉన్నత స్థితిలో తల్లిదండ్రులకు, గ్రామాలకు,మండలానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆయన అభిప్రాయపడ్డారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను స్వీట్, బొక్కే లతో సన్మానించారు.

### విద్యార్థులను అభినంధిచిన.. ఎంపిపి

యూనివర్సల్ విద్యాలయంలో 10/10జి పి ఎ సాధించిన బి. శ్రీ హర్షిత రెడ్డి మరియు విద్యార్థులను తల్లాడ ఏం పి పి దొడ్డ శ్రీనివాసరావు అభినందించారు. కార్పొరేట్ స్థాయి పడశాలలకు దీట్టుగా అత్యుత్తమ ఫలితాలకోసం కష్టపడి పని చేసిన ఉపాధ్యాయలకు, విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధిచి కార్పొరేట్ స్థాయికి ఎదగటానికి ఉపాధ్యాయలకు మార్గానిరదేశం ఇచ్చిన మండల ఏం ఇ ఓ దామోదర్ ప్రసాద్ కు అయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో యూనివర్సల్ విద్యాలయం డైరెక్టర్ మరీ సోఫియా,ఇంచార్జి ప్రిన్సిపాల్ యాకుబ్, మోహన్, రమేష్, బీజాన్, రవి, నగేష్, మనీషా మరియు పాడశాల ఉపాధ్యాయని ఉపాధ్యాయలు పాల్గొన్నారు.

## కురుమ యాదవుల సంపూర్ణ మద్దతు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రఘు రాంరెడ్డి కే ఉంటుంది ....

**డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్**



ఖమ్మం/ తల్లాడ మే 1 (అక్షరంన్యూస్)

జిల్లా కురుమ, యాదవుల సంపూర్ణ మద్దతు కాంగ్రెస్ పార్టీకి ఉంటుందని, కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించుకుంటామని, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, సింగరేణి పి ఎస్ ఎస్ డైరెక్టర్ దేగల ఉపేందర్, సంత చైర్మన్ అడ్డగోడ ఐలయ్య యాదవ్ తెలిపారు. బుధవారం నాడు సింగరేణి మండల కేంద్రంలో యాదవ ప్రముఖుల సమావేశంలో మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ కురుమ యాదవులకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఏమి చేయకపోగా కల్లబొల్లి మాటలతో, గతంలో జరిగిన రెండు అసెంబ్లీ ఎన్నికలలో మాయమాటలతో మోసం చేసి ఓట్లు వేయించుకోవడం జరిగిందని , దాదాపు 50 లక్షల జనాభా ఉన్న కురుమ యాదవులకు కేవలం 3 లక్షల మందికి కంటి తుడుపుగా గొర్రెలు ఇప్పించి, అది కూడా దళారీలు, అధికార పార్టీ నాయకులు, అధికారులు కలిసి గొర్రెలు ఇప్పించడంలో మోసం చేయడం జరిగిందని విమర్శించారు. కురుమ యాదవులకు కాంగ్రెస్ పార్టీ మాత్రమే న్యాయం చేసిందని, గొర్రెలకు భీమా చేయించింది, గొర్రెల సంఘాలు ఏర్పాటు చేసింది, ఎన్సీడీసీ స్కీముని ఏర్పాటు చేసింది, ప్రమాదవశాత్తు మరణించిన గొర్రెల కాపరి కి ఒక లక్ష రూపాయలు ఎక్స్గ్రేషియా ఇప్పించింది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని, బి ఆర్ఎస్ ప్రభుత్వంలో గత పథకాలు నెర వేర్చకపోగా వాటిని రద్దు చేసిందని మళ్లీ కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుంటేనే కురుమ యాదవులకు అభివృద్ధి జరుగుతుందని బి ఆర్ఎస్ పార్టీకి ఓట్లు వేస్తే మురిగిపోయినట్లేనని మల్లి బాబు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గడ్డం వెంకటేశ్వర్లు, కిసాన్ సెల్ నాయకులు దాసరి ఐలయ్య, కాంగ్రెస్ పార్టీ మాజీ యువజన అధ్యక్షులు ఆవుల వెంకటేశ్వర్లు, బండారు మోహన్ రావు, పచ్చిపాల వెంకట్ యాదవ్, మద్దె బోయిన మల్లేష్ , పచ్చిపాల యుగేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## వైరా మండలంలో బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు..

**ఎంపీటీసీలు సర్పంచులు కి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన..వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్**



ఖమ్మం/ వైరా మే 1 (అక్షరంన్యూస్)

వైరా మండలం నారపనేనిపల్లి గ్రామంలో వైరా శాసనసభ్యులు మలోతు రామదాసు నాయక్ ఆధ్వర్యంలో ఖమ్మం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దుర్గాప్రసాద్ సమక్షంలో గొల్లపూడి సర్పంచ్ మరియు వైరా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పసుపులేటి మోహన్ రావు రెబ్బవరం గ్రామ సర్పంచ్ సాధు రామారావు నార్పునేనిపల్లి గ్రామ సర్పంచ్ మరియు ఎంపీటీసీ సేలం వెంకటరామిరెడ్డి సౌజన్య దంపతులు మరియు వైరా మార్కెట్ కమిటీ డైరెక్టర్ వేల్పుల మురళి గరికపాడు సొసైటీ డైరెక్టర్ మెరుగు రత్నరాజు పూసలపాడు సొసైటీ చైర్మన్ గాలి శ్రీనివాస్ గారు మోరంపూడి బాబురావు ముసలిమడుగు మాజీ ఎంపీటీసీ తడకమళ్ళ నాగేశ్వరావు వైరా మున్సిపాలిటీ కోఆప్షన్ నెంబర్ షేక్ బీభ యువజన నాయకులు మణిదీప్ మరియు మూల దుర్గ తదితరులు టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

## కార్మికులను అనిచి, కార్పొరేట్ శక్తులకు సేవలో తరిస్తున్న కేంద్ర ప్రభుత్వం..

మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు




ఖమ్మం/ తల్లాడ మే 1 (అక్షరంన్యూస్)

కేంద్ర రాష్ట్ర పాలకులు సమస్త ఉత్పత్తులను సృష్టిస్తున్న కార్మిక వర్గాన్ని అణిచివేసి ,కార్పొరేట్ శక్తుల సేవలో తరిస్తుందని సిపిఐ ఎంఎల్ మాస్ లేన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు అన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే ని పురస్కరించుకొని స్థానిక రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో ఐఎఫ్టియు ఖమ్మం ఏరియా కార్యదర్శి కే శ్రీనివాస్ అధ్యక్షతన జరిగినసదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ కార్పొరేట్ అనుకూల విధానాలను నిసిగ్గుగా బిజెపి అమలు చేస్తుందని ఆయన పాలన విధానాల కారణంగా కార్పొరేట్లకు లాభాల పంటలు పెరిగాయని ఇదే సందర్భంలో మరోపక్క కార్మికులకు దరిద్రం పేదరికం ఆకలి అవమానాల్నిలను మూటగడుతున్నారని ఆయన అన్నారు.ఖనిజ సంపదను ప్రైవేటు వ్యక్తులకు కార్చౌకగా అప్పగిచే ప్రయత్నాలను వేగవంతం చేశారని లాభాలు , ఆస్తులు ఉన్న ప్రభుత్వ రంగ సంస్థల సైతం, బ్యాంకులను బీమా కంపెనీలను కార్పొరేట్లకు అప్పజెప్పారని ఆయన విమర్శించారు. మరోపక్క కార్మికులను కట్టు బానిసలుగా మార్చేందుకు ప్రయత్నాలను ముమ్మరంగా చేస్తూ సవరణ పేరుతో కార్మికులకు ఉపయోగపడే చట్టాలను నిర్వీణ పరచడం రద్దు చేయడం లాంటి చర్యలకు పూనుకుంటున్నారని ఆయన మండిపడ్డారు దేశంలో 40 కోట్లకు పైగా ఉన్న కార్మిక వర్గం 93% అసంఘటిత రంగ కార్మికుల గానే ఉన్నారని వీరి జీవన ప్రమాణాలు చట్టపద్ధ హక్కులు నోచుకోని తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ట్రేడ్ యూనియన్ ఉద్యమం వారి హక్కుల కోసం మరింత ముందుకు ఉద్యమాలను తీసుకెళ్లాలని ఆయన అభిలాషించారు. ఈ ఎన్నికలలో భారత రాజ్యాంగాన్ని మారుస్తారన్న పాసిస్తూ పార్టీలను ఓటుతో కార్మిక వర్గం బుద్ధి చెప్పాలని ఆయన కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.సదస్సుకు ముందు ఎన్టీఆర్ సర్కిల్ నుండి బైపాస్ రోడ్డు ఆర్టీఓ రోడ్ ఎన్ఎస్పీ క్యాంపు గా రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రం కి ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వర్లు జిల్లా కార్యదర్శి జి రామయ్య గుర్రం మచ్చయ్య ఆవుల అశోక్ కె శ్రీనివాస్ శిరోమణి ఝాన్సీ ఆజాద్ మంగతాయి శోభ బొమ్మ కంటి రమేష్ జలగం రమేష్ తిరుపయ్య, కృష్ణ పాక లింగన్న దున్న గురవయ్య, కిన్నెర నారాయణ, ములకలపల్లి లక్ష్మీనారాయణ, పేరబోయిన వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# లోకసభ ఎన్నికలకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు

**శాంతియుతంగా ఎన్నికలకొరకు ప్రతి ఒక్కరు సహకరించాలి**

**-జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**




రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ మే 1 (అక్షరం న్యూస్): వచ్చే లోకసభ ఎన్నికలను పురస్కరించుకొని శాంతియుతంగా ఎన్నికల నిర్వహణకు గత ఎన్నికల్లో జరిగిన లోటు పాటులు పునరావృతం కాకుండా క్షేత్రస్థాయిలో చేపట్టవలసిన భద్రత ఏర్పాట్లు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పోలీస్ అధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికలను పకడ్బద్బందీగా నిర్వహించడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలన్నారు. ఎన్నికల సంఘం నియంత్రణలో క్రమశిక్షణతో పని చేయాలన్నారు. ఎన్నికలలో ఎటువంటి పొరపాట్లు జరుగకుండా చూసుకోవాలన్నారు. జిల్లాలో పరిధిలో ఏర్పాటు చేసిన చోట్ల చెక్ పోస్టులతో పాటుగా విజిబుల్ పోలీసింగ్ కు అధిక ప్రాధాన్యం ఇస్తూ డైనమిక్ చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి ముమ్మర తనిఖీలు నిర్వహిస్తూ అక్రమంగా తరలిస్తున్న డబ్బు, మద్యం అడ్డుకట్ట వేయాలన్నారు. ఎన్నికల విధులకు సంబంధించిన నిర్దిష్టమైన సూచనలను తమ కింది స్థాయి సిబ్బందికి అందించాలన్నారు. క్షేత్రస్థాయిలో విధులు నిర్వర్తించే సిబ్బందికి కూడా ఎన్నికల నిబంధనల మీద అవగాహనను కల్పించడానికి సిబ్బందితో సమావేశాలు ఏర్పాటు సంపూర్ణ పరిజ్ఞానం కల్పించాలన్నారు. ఎన్నికల నియమావళికి విరుద్ధంగా ఓటర్లను ప్రలోభపరిచేలా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తూ,ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేస్తూ అక్రమ నగదు,మద్యం,ఉచిత పంపిణీలపై ప్రత్యేక నిఘా ఉంచాలని అన్నారు.ప్రతి పోలీస్ స్టేషన్ లో వాహనాల తనిఖీ, డైనమిక్ చెక్ పోస్ట్ లు పెట్టి ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలన్నారు. లోక్ సభ ఎన్నికల సందర్భంగా సోషల్ మీడియా పై దృష్టి సారించాలని, విద్వేషాలు రెచ్చగొట్టేలా, ప్రజలను తప్పుదోవ పట్టించేలా వచ్చే ప్రకటనలు,ఫొటోలు షేర్ చేసే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ట్రైనీ ఐపీఎస్ రాహుల్ రెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ లు చంద్రశేఖర్ రెడ్డి, నాగేంద్రాచారి, మురళి కృష్ణ, సర్వర్ , సి.ఐ లు రఘుపతి, సదన్ కుమార్, శ్రీనివాస్, వీరప్రతాప్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, అనిల్ కుమార్, శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్, మాధుకర్, ఆర్.ఐ లు యాదగిరి, మధుకర్,రమేష్, ఎస్.ఐ లు ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

## సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు



హుస్నాబాద్ /సిద్దిపేట మే 01(అక్షరం న్యూస్ )

కార్మికులకు ఎనిమిది గంటల పని దినం కోసం పోరాడి అమరులైన చికాగో అమరవీరుల పోరాటాలను స్ఫూర్తిగా తీసుకొని కార్మికులు పోరాటాలు చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేశ్ పిలుపునిచ్చారు.బుధవారం నాడు ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే ఉత్సవాలను హుస్నాబాద్ పట్టణంలోని అనభేరి, సింగిరెడ్డి అమరుల భవన్ వద్ద ఆయన అరుణపతాకం ఎగురవేశారు.అనంతరం సామిల్ వర్కర్స్,ఆర్టిసి బస్ డిపో వద్ద,ఎఐటియుసి అనుబంధ సంఘం ఆర్టిసి ప్రయివేటు డ్రైవర్,క్లినర్,వర్కర్స్ అసోసియేషన్ బస్ భవన్ వద్ద,మండలంలోని గాంధీనగర్,పందిల్ల,పోట్లపెల్లి గ్రామాల్లో మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్ళి గడిపె మల్లేశ్ మేడే జెండాలను ఎగురవేసి మేడే కార్యక్రమాలను ఘనంగా నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా కార్మికులను ఉద్దేశించి గడిపె మల్లేశ్ మాట్లాడుతూ 138 సంవత్సరాల క్రితం అమెరికాలోని చికాగో నగరంలో కార్మికులకు ఎనిమిది గంటల పని దినం కోసం వేలాది మంది అమరులయ్యారని అమరులైన వారి రక్తంతో తడిసిందే ఈ ఎర్రజెండా అని ఆ ఎర్ర జెండా ఆధ్వర్యంలో కార్మికులు అనేక పోరాటాలు చేసి హక్కులను సాధించుకున్నారని గడిపె మల్లేశ్ అన్నారు.నేడు భారతదేశంలో ఎనిమిది గంటల పని దినాన్ని ఏ యాజమాన్యం పాటించడం లేదని కార్మికలను శ్రమ దోపిడి చేస్తున్నారని ఇప్పటికీ కార్మిక సంఘాలు శ్రమ దోపిడిపై ప్రభుత్వాలు యాజమాన్యాలతో భారత కమ్యునిస్టుపార్టీ సిపిఐ అనుబంధ సంఘం ఏఐటియుసి నిరంతరం పోరాడుతూనే ఉందని ప్రజా పోరాటాల్లో కార్మికులు కదలి కలిసి రావలనీ గడిపె మల్లేశ్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యెడల వనేష్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు అయిలేని సంజీవరెడ్డి,ఎగ్గోజు సుదర్శన్ చారి,ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జనగాం రాజు కుమార్, భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గూడ పద్మ, తెలంగాణ దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి వెల్పుల శ్రీనివాస్,తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మండల ఉపాధ్యక్షురాలు జంగ విజయ,పట్టణ అధ్యక్షులు కాల్వల ఎల్లయ్య,సిపిఐ మండల నాయకులు అయిలేని మల్లారెడ్డి, సిపిఐ పందిల్ల,పోట్లపెల్లి గాంధీనగర్,గ్రామ శాఖల కార్యదర్శులు పుదరి రఘుపతి,మౌటం బాలయ్య,పోదిల కనకస్వామి,ఇంద్రాల మల్లయ్య మేకల విజయ,పోగులు నవ్య నేలవేని స్వప్న,దొంతరవేని రజిత,బిచ్చాల శ్రీనివాస్,కాంసాని బుడ్డు,దండుగుల ఎల్లయ్య,దొంతరవేనిరాజవ్వ, భాస్కర్,కరుణాకర్,పోలోజు సత్తయ్య, నంగునూరి నాగరాజు,తిరుపతి,

గద్దల ఎంకన్న,సారయ్య,శివరాత్రి మల్లయ్య,పాశం సంపత్ పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ పట్నాల మహొత్సవంలో ఎమ్మెల్యే విజయ రమణారావు



పెద్దపల్లి రూరల్ మే 1 అక్షరం న్యూస్

పెద్దపల్లి మండలం హనుమంతునిపేట గ్రామంలో శ్రీ శ్రీ. రేణుక ఎల్లమ్మ తల్లి పట్నాల మహొత్సవ కార్యక్రమంలో పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గౌడ సంఘం సోదరులు తదితరులు పాల్గొన్నారు.



## కార్మికుల పక్షపాతి టీఆర్వికె ఎస్...

సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు గుండాల కృష్ణ

ఖమ్మం/ తల్లాడ మే 1 (అక్షరంన్యూస్)

విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కార%శీ% కోసం పనిచేస్తూ టిఆర్ వికెఎస్ పనిచేస్తూ కార్మికుల పక్షపాతిగా నిలిచిందని ఆ సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు గుండాల కృష్ణ పేర్కొన్నారు.మేడే దినోత్సవం సందర్భంగా నగరం లోని మమత హాస్పిటల్ సబ్ స్టేషన్ వద్ద సంఘం ఆధ్వర్యం లో బుదవారం ఏర్పాటు చేసిన వేడుకల్లో కృష్ణ అతిథిగా పాల్గొని జెండా ఆవిష్కరణ గావించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మికులు 8 గంటల పనివిదానం కోసం పోరాడి విజయం సాధించిన సందర్భంగా మేడే దినోత్సవం ను నిర్వహిస్తున్నామని తెలిపారు.ఆ స్ఫూర్తి తోనే సంఘం ఆధ్వర్యంలో ఇప్పటికే పలు సమస్యలను పరిష్కరించడం జరిగిందని తెలిపారు. భవిష్యత్ లో నూ సమస్యల పరిష్కారం కోసం తమ సంఘంఅగ్ర భాగాన నిలుస్తుం దని వెల్లడించారు.ఈ సందర్భంగా కార్మికులకు మేడే దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. సంఘం జిల్లా అధ్యక్షులు బాణోత్ ఉపేందర్ ఆధ్వర్యం లో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి యు. శ్రీనివాసరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ లు ఎస్. కె.షరీఫ్ మియా, శేషగిరి రావు, రాష్ట్ర నాయకులు కొండా నరసింహ రావు,టౌన్ డివిజన్ నాయకులు గుడిసె రమేష్, కె. నాగేశ్వర రావు,ఆనంద రావు,రూరల్ డివిజన్ నాయకులు ఆర్. కోటేశ్వరరావు, ప్రభాకర్,వర ప్రసాద్ , హనుమం తరావు,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రఘునాథపల్లి లో ఘనంగా మే డే ఉత్సవాలు



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), మే 1: ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా మండలంలో వివిధ రంగాలకు చెందిన కార్మికులు మే డే ఉత్సవాలను బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సిపిఎం, సిపిఐ, భవన నిర్మాణరంగ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు పొదల నాగరాజు, గంగాపురం మహేందర్, సిపిఐ నాయకులు కావటి యాదగిరి, జనార్ధన్, భవన నిర్మాణరంగ కార్మిక సంఘం నాయకులు రాసమల్ల కొంరయ్య, కృష్ణ,

అంజయ్య, సమ్మయ్య, కిషన్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా నార్సింగి మున్సిపల్ కాంగ్రెస్ కార్యదర్శి మైలారం ప్రదీప్‌కుమార్ జన్మదిన వేడుకలు



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే 01/ అక్షరం న్యూస్ : నార్సింగ్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మైలారం ప్రదీప్ కుమార్ జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ నాయకుల మధ్య ప్రదీప్‌కుమార్ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు ప్రదీప్‌కుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి కేక్ తినిపించారు.

## రాబోయే పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు ప్రకటించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్...



ఖమ్మం/ తల్లాడ మే 1 ( అక్షరంన్యూస్)

పెళ్లూరి విజయ్ కుమార్ అధ్యక్షన ఖమ్మంలో జరిగిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ సమావేశంలోలి తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె.వి.కృష్ణారావు మరియు ముఖ్యులు మాట్లాడుతూ 2024 మే

13 న జరిగే పార్లమెంటు ఎన్నికలలోలి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలనీ తద్వారా మతోన్మాద శక్తులను ప్రేరేపించే ఎన్డీఏ కూటమిని ఓడించాలని వక్తలు పేర్కొన్నారు.భారత దేశంలో ప్రజాస్వామ్యఖు ని,

రాజ్యాంగాన్ని మార్చాలనే ప్రయత్నం బిజెపి పార్టీ మరియు దాని మిత్ర పక్షం చేస్తున్నాయి. కావున రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతిపౌరుడిపై ఉందని అందుకే లౌకిక శక్తులైన ఇండియా కూటమిని గెలిపించాలని పిలుపునిచ్చారు. మతోన్మాద శక్తుల దాడినీ ఖండించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్

:- ఈ సంధర్బంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ ముఖ్యులు మాట్లాడుతూ


కాకతీయ యూనివర్సిటీలో లౌకిక కవులు కళాకారులు రచయితల సమూహంపై మతోన్మాద శక్తుల దాడులను ఖండిస్తూ,దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు గోపాగని శంఖరావు,భూక్యా రాంబాబు నాయక్,బట్టు రాజేందర్,బెల్లంకొండ నాగేశ్వరావు, ఎండి వసీం,భాస్కర్ రెడ్డి, పద్మచారి, బాసాటి హనుమంతరావు, మోతీలాల్ నాయక్, గద్దె వెంకట్రామయ్య, దేవిరెడ్డి విజయ్,మహిళలు: రెడ్డిబొయిన వరలక్ష్మి, విక్టోరియా,అనంతలక్ష్మి, ధనలక్ష్మి, కృష్ణవేణి,పద్మ, స్వరూపరాణి, నిర్మల, విజయకుమరి. ఉమా తదితరులు పాల్గొన్నారు.

## కడియం కావ్య మేజార్టీ సాధించడమే లక్ష్యంగా అంకిత భావంతో పని చేయాలి



జనగామ జిల్లా/రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్ )మే 1: వరంగల్ లోకసభ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య అత్యధిక మేజార్టీ సాధించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు అంకిత భావంతో పని చేయాలని జిల్లా కాంగ్రెస్ ఉపాద్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి అన్నారు. మండల కేం ద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో కాంగ్రెస్ నాయకులతో పాటు ముఖ్య కార్యకర్తలు బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుతం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు రాబోయే కాలంలో అమలు చెయ్యబోయే పథకాలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను అత్యధిక మేజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ బొల్లం అజయ్మణికంఠ, మండల కాంగ్రెస్ అద్యక్షుడు కోళ్ల రవిగౌడ్, మారజోడు రాంబాబు, నామాల బుచ్చయ్య. నీలం యువరాజ్, కొలిపాక మల్లేష్, రాపోలు రామ్మూర్తి , పేర్నె ఉషరవి. గాదె మహేందర్ రెడ్డి, ఇబ్రహీం పాష, రాయపు రెడ్డి, రంగు రాజు తదితరులు పాల్గొన్నారు.

## మేడేను పురస్కరించుకొని కార్మికులను సన్మానించిన కౌన్సిలర్ ఉషారాణి



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే 01/ అక్షరం న్యూస్ : కార్మికుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తున్నట్లు నార్సింగి మున్సిపాలిటీ కౌన్సిలర్ ఉషారాణి అన్నారు. బుధవారం 7వ వార్డు లోని పారిశుద్ధ్య కార్మికులకు వసంత, నాగమణి, లక్ష్మమ్మ, సూపర్వైజర్ జనార్దన్ రెడ్డి, వాటర్ లైన్మెన్ వెంకటేష్, సన్నీ, కిరణ్ లను కౌన్సిలర్ సన్మానించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ.. మున్సిపల్ పరిధిలో కార్మికులు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తనకు తెలియజేయాలన్నారు. వాటిని పరిష్కరించడం జరుగుతుందన్నారు. కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని వాటిని ఉన్నతాదికారులకు వివరిస్తామన్నారు.

## కష్టజీవులకు అండ కాంగ్రెస్ జెండా కాంగ్రెస్ పార్టీకి మీ ఓటు ప్రేమ్ సాగర్ రెడ్డి



ఓదెల/ పెద్దపల్లి మే 01. (అక్షరం న్యూస్ ) బుధవారం ఓదెల మండలంలోని . భీమరిపల్లి, గూడెం, గ్రామాల్లో పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీ తరుపున ఇంటింటి ప్రచారం నిర్వహించిన మండల పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆదేశాల మేరకు ఉపాధి హామీ కూలీల వద్ద వెళ్లి ముందాలు మే డే శుభాకాంక్షలు తెలుపుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం ఉపాధి హామీ కులీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ప్రేమ్ సాగర్ రెడ్డి మాట్లాడుతూ..

తెలంగాణ ఇచ్చిన శ్రీమతి సోనియా గాంధీ కేంద్రంలో రాహుల్ ప్రధానమంత్రి చేస్తే ఐదు పథకాలను ప్రవేశపెట్టడం జరుగుతుంది అన్నారు. అన్ని పంటలకు మద్దతు ధర, ఉపాధి హామీ కూలీలకు రూపాయలు 400 , ప్రతి తెల్ల రేషన్ కార్డు ఉన్న మహిళకు లక్ష రూపాయలు, జమ చేస్తామని సంవత్సరముకు 30 లక్షల ఉద్యోగాలు, రాజీవ్ ఆరోగ్యశ్రీ 25 లక్షలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు.

ఇండ్లు లేని వారందరికీ జూన్ 15 నుంచి ఇందిరమ్మ ఇండ్లకు ఐదు లక్షలు ఇవ్వడం జరుగుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ ఆళ్ళ సుమన్ రెడ్డి . కాంగ్రెస్ నాయకులు రంగు మల్లేష్ గౌడ్. కాంగ్రెస్ నాయకులు. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## శంషాబాద్‌లో స్వీప్ కార్యక్రమం



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే 01/ అక్షరం న్యూస్ : ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగించుకోవాలని సిస్టమేటిక్ వోటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ కార్యక్రమం నోడల్ ఆఫీసర్, బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర అన్నారు. బుధవారం శంషాబాద్ మునిసిపల్ పరిధిలోని మెహింది గార్డెన్స్ కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ లోని సీనియర్ సిటిజన్స్ కి ఓటు హక్కు పై అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ అందరు తప్పక ఓటును వినియోగిస్తున్నారని, దీంతో పాటు ప్రతి పౌరుడు ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఈ సందర్బంగా అందరిచే ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ కమీషనర్ బి. సుమన్ రావు, శానిటరీ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్, కాలనీ ప్రెసిడెంట్ ఖాజా, సెక్రటరీ గౌస్, సీనియర్ సిటీజన్స్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లో ఘనంగా మేడే వేడుకలు




రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే 01/ అక్షరం న్యూస్ : దేశంలో మోడీ ప్రభుత్వం కనీస వేతనాలు అమలుపరచడం లేదని కార్మికుల పట్ల కర్కశమైనటువంటి నిర్ణయాలు తీసుకొని కార్మిక శ్రేయస్సు కోసం ఏమాత్రం ఆలోచించడం లేదని చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ గడ్డం రంజిత్ రెడ్డి సతీమణి సీతా రెడ్డి అన్నారు. 138 వ మేడే దినోత్సవం పురస్కరించుకొని బుధవారం మైలార్దేవ్పల్లి డివిజన్లోని కాటేదాన్ ప్రాంతంలో ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. అఖిలపక్ష ట్రేడ్ యూనియన్ ట్రేడ్యుల ఆధ్వర్యంలో చేవెళ్ల పార్లమెంట్ లోని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి కార్మికుల మద్దతును ఇవ్వాల్సిందిగా కోరారు. రాహుల్ గాంధీ గారిని ప్రధాని మంత్రి చేయాలంటే తెలంగాణ ప్రాంతంలోని అన్ని పార్లమెంటు పరిధిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల కార్యదర్శి టి ఆనంద్, అధ్యక్షులు వై సాయిలు, సహాయ కార్యదర్శి ఏ రాజు, సిపిఐ పార్టీ నాయకులు జే ఆనంద్ గౌడ్ , అనంత మోహన్ గౌడ్ , మైలార్దేవపల్లి డివిజన్ కోఆర్డినేటర్ సామా ఇంద్రపాల్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా ఐఎన్టీయూసీ అధ్యక్షులు మైలార్దేవ్పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎన్ ధనుంజయ, రవీందర్ రెడ్డి, నరసింహ యాదవ్, శాంతా, సవితారెడ్డి, రేణుక, యాదయ్య, కార్మికులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అభ్యుదయ రచయితల సంఘం ఆధ్వర్యంలో కవి గాయక సమ్మేళనం




జ్యోతి నగర్ మే ఒకటి పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం పురస్కరించుకొని కరీంనగర్ ఉమ్మడి జిల్లా అభ్యుదయ రచయితల సంఘం ఆధ్వర్యంలో స్నేహ సాహితీ గ్రంథాలయంలో కవి గాయక సమ్మేళనం బుధవారం సాయంత్రం జరిగింది ఈ కవి సమ్మేళనానికి స్నేహ సాహిత్య అధ్యక్షులు ఏలేశ్వరం వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా కవులు వేల్పుల నారాయణ రాకుమారా లెనిన్ ఎం గట్టయ్య శ్రీ దాస్యం లక్ష్మయ్య తాళ్ల రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా మేడే దినోత్సవం కీర్తిస్తూ పలువురు కవితలు చదివారు. గాయకులు పాటలు పాడారు. అనంతరం కవులను గాయకులను సన్మానించారు.

## నార్సింగి మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే 01/ అక్షరం న్యూస్ : చేవెళ్ల ప్రజలు కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించడం ఖాయమని తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు. బుధవారం నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో మున్సిపాలిటీ అధ్యక్షులు క్యాతం అశోక్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీకి ప్రజల నుంచి విశేష స్పందన వస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకుపోయేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వచ్చిందన్నారు. ఇక ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కిరణ్, వేణు, జల్లి వెంకటేష్, దుడ్డు కిరణ్, వినోద్, రాము, తదితరులు పాల్గొన్నారు.

## చదువుల తల్లి సౌమ్య కు ఘనంగా సన్మానం




జ్యోతి నగర్ మే1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

పదవ తరగతిలో 9.8 జిపిఏ సాధించిన పోచంపల్లి సౌమ్యకు అభినందన సమావేశం బుధవారం జరిగింది.డి ఎల్ ఎన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథి ప్రముఖ న్యాయవాది గడమల్ల వరలక్ష్మి మహిళా కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్పర్సన్ గారి చేతుల మీదుగా శాలువా కప్పి స్వీట్ తినిపించి అభినందించారు. రెయిన్బో స్కూల్లో చదువుతూ ఎం డి హెచ్ డబ్ల్యు ఎస్ ఆశ్రమ నిర్వాకుడు పోచంపల్లి రాజన్న కూతురు సౌమ్య ఒక లక్ష్యం పెట్టుకుని ఐఏఎస్ సాధించాలని వారికి ప్రోత్సాహంగా ఎలాంటి సహకారం అందించడానికి సిద్ధంగా ఉంటామని పేద విద్యార్థులకు అండగా నిలబడుతూ ఆశ్రమ నిర్వహిస్తున్న పోచంపల్లి రాజన్న ను ఈ సందర్భంగా న్యాయవాది వరలక్ష్మి అభినందించారు. ఈ కార్యక్రమంలో డి ఎల్ ఎన్ ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ దేవి లక్ష్మీనరసయ్య బాలల సంరక్షణ సంస్థ స్థాపకులు ఎస్సీ ఎస్ టీ అట్రాసిటీ కమిటీ సభ్యులు పోచంపల్లి రాజన్నఅనాథ పిల్లల హక్కుల పోరాట సమితి నూనేటి రాజు పిల్లలు వశిష్ట గోగులు సౌమ్యకు శుభాకాంక్షలు తెలిపినారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన నార్సింగి మున్సిపాలిటీ కౌన్సిలర్లు





రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే 01/ అక్షరం న్యూస్ : రాజేంద్ర నగర్ నియోజకర్గం నార్సింగి మున్సిపల్ అభివృద్ధి కోసం బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరుతున్నామని కౌన్సిలర్లు సునీత గణేష్, శివారెడ్డి, ఉషారాణి, మాజీ జెడ్పిటిసి రేఖాదేవి, మహిళా అధ్యక్షురాలు హీన కరీంలు అన్నారు. బుధవారం వారు బీఆర్ ఎస్ పార్టీని వీడారు. పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్, కస్తూరి నరేందర్, ముంగి జైపాల్ రెడ్డి, అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ ఖండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమ పథకలను అందించేందుకు పార్టీ మారామన్నారు. అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ తరపున పని చేస్తామని వెల్లడించారు.


## మేడే జెండా ఆవిష్కరణ



గద్వాల్ జిల్లా/అయిజ మండలం/మే01/అక్షరం న్యూస్:- మండల పరిధిలో

మేడే సందర్భంగా అయిజ లో 33 %ఖబ/ 11 ఖబ% సబ్స్టేషన్ ముందు జెండా ఆవిష్కరణ చేయండం జరిగింది. ఈ సందర్భంగా మేడే గూరించి కరిగించి వీఓ నల్లభ క్మాకుల పనిగంటలు తగ్గించరుం అలుగే కార్మిచట్టాలు ఏర్పాటు, కాశికుల సంక్షే మార కాశ్మీరేషన్లులు,ప్రభత్యాలు ఏర్పాటు చేయడం.జరిగింది. లాగే కాళ బీమా,ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సంబర్భంగా ఉద్యోగలు అధిక సంఖ్య పాల్గనడం జరిగింది. పాల్గోన రాయిపృష్ఠ జిల్లా అధ్యక్షులు, యుక్తా డివిజన్ అడిషినాల్ సెక్రటరీ, మ్మద్,ఏబిఆర్ అరుయలీష్ ఐఎల్యం, సదాకర్,కార్తీక్,రంగారెడ్డి మీ సత్రృతయు,5 వీరేష్ఆ ఎల్ యం మైశ క్రిష్టశర,యెహాన్ పాల్గొన్నారు.

# మడక గ్రామంలో ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డే వేడుకలు



ఓదెల/ పెద్దపల్లి మే01 (అక్షరం న్యూస్ ) ఓదెల మండలము లోని ఓదెల మరియు మడక గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి భాస్కర్ ఏపీఓ ఆధ్వర్యంలో గ్రామ పంచాయితీ లో పని చేసే పారిశుద్ధ్య కార్మికులకు మరియు పంచాయతీ కార్యదర్శులు అయిన సత్యనారాయణ రెడ్డి మరియు దిలీప్ కుమార్ కు మే డే సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాలతో ఘనంగా సన్మానము చేసి స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా ఎంపీఓ కాటం భాస్కర్ మాట్లాడుతూ ప్రపంచ కార్మిక దినోత్సవం జరుపుకోవడం అదేవిధంగ మిమ్మల్ని సన్మానించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు మే డే భారత్లో మొట్టమొదటిసారిగా 1923లో మే 1న కార్మిక దినోత్సవం జరుపుకోవడం మన దేశంలో ఇతర దేశం కంటే ముందే కలకత్తాలో కార్మికుల పని గంటల కోసం హౌరా రైల్వే స్టేషన్ లో 1862లో సమ్మె చేశారని 1923లో తొలిసారిగా భారత దేశంలో మేడేను జరుపుకోవడం జరిగిందని అన్నారు 1920లో ట్రేడ్ యూనియన్ ఏర్పడడం మూలంగా అప్పటినుంచి కార్మిక వర్గాల్లో చైతన్యం పెరగడం మొదలైందని అప్పటినుండి మేడేను కార్మికులు జరుపుకుంటున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీఓ కాటం భాస్కర్ పంచాయతీ కార్యదర్శులు సత్యనారాయణ రెడ్డి దిలీప్ కుమార్ గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు

## జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులుగా గుగులోత్ కొమురెల్లి



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) మే1: మండలంలోని కుసుమ బాయి బండ తండా గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు గూగులోత్ కొమురెల్లిని జిల్లా కాంగ్రెస్ పార్టీయస్ టి సెల్ ఉపాధ్యక్షులుగా నియమిస్తూ బుధవారం టిపిసిసి ప్రధాన కార్యదర్శి స్టేషన్ ఘనపూర్ ఇన్చార్జ్ సింగపురం ఇందిరా నియామక పత్రం అందజేశారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు కొమురెల్లి మాట్లాడుతూ గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీకి ప్రతిష్ట కోసం పనిచేస్తానని అన్నారు,నా నియామకానికి సహకరించిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి సింగపూర్ ఇందిరకు జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, మేకల నరేందర్ మాసంపల్లి లింగాజి, లింగాల సుభాష్ రెడ్డి, కోళ్ల రవి గౌడ్ నునావత్ సుమన్ కొంకీస్ బాల్ రెడ్డి తదితలకు కృతజ్ఞతలు తెలిపారు తెలిపారు

## బీజేఎంసీ కొత్త చెరువును కాపాడాలని అధికారులకు ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నాయకులు



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే 01/ అక్షరం న్యూస్ : బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గంధం గూడ ప్రాంతానికి చెందిన సర్వేనెంబర్ 66 లోని 4 ఎకరాల 13 గుంటల కొత్తచెరువు కబ్జాకు గురవుతున్నా పట్టించుకోవడం లేదని కాంగ్రెస్ పార్టీ నాయకులు భోగాల శ్రీకాంత్, దుద్దు ఆకాష్ లు ఆరోపించారు. ఈ మేరకు బుధవారం రాజేంద్రనగర్ ఆర్డీవో కార్యాలయంలో ఏవో ప్రవీణ్ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థలం అన్యాక్రాంతం అంశంపై గత ఐదు రోజుల క్రితం గండిపేట్ మండల తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డిని కలిసి ఫిర్యాదు చేశామన్నారు. అయినా నేటికీ చర్యలు తీసుకోలేదన్నారు. ఇప్పటికైనా స్పందించిన చెరువును కాపాడాలని కోరారు.

## వీసా గడువు పూర్తయినా దేశంలోనే నివసిస్తున్న విదేశీ మహిళ అరెస్ట్

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 30/ అక్షరం న్యూస్ :

వీసా గడువు పూర్తయినా దేశంలోనే నివసిస్తున్న ఓ మహిళను నార్సింగి పోలీసులు అరెస్ట్ చేశారు. ఇన్స్పెక్టర్ జీ.హరికృష్ణారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం బుధవారం తెల్లవారుజామున సిబ్బందితో పాటుగా హైదర్షకోట్ ప్రాంతంలో కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా హీరో హోండా షోరూం వెనుక భాగంలోని స్టార్ అబ్దే అపార్టుమెంట్లో నివసిస్తున్న సూడాన్ కు చెందిన ముహమ్మద్ జక్రాయత్ సాద్ తౌఫోర్ వీసా గడువు పూర్తయినా దేశంలోనే ఉంటుంది. దీంతో మహిళా కానిస్టేబుల్ సహకారంతో సదరు మహిళను అరెస్ట్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నేడు హరిహరవీరమల్లు టీజర్ విడుదల







పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ , క్రియేటివ్ డైరెక్టర్ క్రిష్ కాంబినేషన్లో ఏఎం రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్ పతాకంపై ఏ. దయాకర్రావు నిర్మిస్తున్న చిత్రం 'హరిహర వీరమల్లు' ఈ సినిమాకు సంబంధించి ఇటీవల మేకర్స్ ఓ అప్డేట్ ఇచ్చిన విషయం తెలిసిందే. త్వరలో టీజర్ విడుదల అని తెలిపిన మేకర్స్.. తాజాగా టీజర్ ఎప్పుడు విడుదల కాబోతుందో తెలియజేశారు. మీ ముందుకు... 'ధర్మం కోసం యుద్ధం' త్వరలో! అని తెలుపుతూ.. టీజర్ అతి త్వరలో విడుదల చేయనున్నామని మెగా సూర్య ప్రొడక్షన్స్ సంస్థ అధికారికంగా ట్విట్టర్ ఎక్స్లో పోస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఈ టీజర్కు సంబంధించి తాజాగా మేకర్స్ అదిరిపోయే అప్డేట్ ఇచ్చారు. టీజర్ని గురువారం అంటే 2వ తేదీ ఉదయం 9 గంటలకు విడుదల చేయబోతున్నట్లుగా మేకర్స్ అధికారికంగా తెలుపుతూ.. ఓ పోస్టర్ వదిలారు. ఈ పోస్టర్లో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ 'వీరమల్లు' గెటప్ షెడ్ కనిపిస్తోంది. చేతిలో పవర్ ఫుల్ కత్తితో యుద్ధానికి సిద్ధమైన సైనికుడిలా పవన్ కళ్యాణ్ కనిపిస్తున్నారు. వాస్తవానికి ఈ సినిమా ఆగిపోయినట్లుగా ఇటీవల వార్తలు వైరల్ అయ్యాయి. పవన్ కళ్యాణ్ పొలిటికల్గా బిజీ కావడంతో.. ఇక ఈ సినిమా సెట్స్కి వెళ్లడమే కష్టమే అనేలా వచ్చిన వార్తలకు నిర్మాత ఏఎం రత్నం.. ఎప్పటికప్పుడు క్లారిటీ ఇస్తూ వస్తున్నారు. ఇప్పుడు టీజర్ వదిలి.. అలాంటి వార్తలకు పూర్తిగా ఫుల్స్టాప్ పెట్టే ప్రయత్నం చేయబోతున్నారు. ఎన్నికల అనంతరం పవన్ కళ్యాణ్ ఈ సినిమా బ్యాలెన్స్ షూట్లో పాల్గొనున్నారని తెలుస్తోంది. టీజర్ గూస్బంప్స్ తెప్పించడం ఖాయమని తాజా అప్డేట్ చెప్పకనే చెబుతోంది.పవన్ కల్యాణ్ కెరీర్లో తొలిసారి పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో నటిస్తున్న ఈ చిత్రంలో నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్లో నటిస్తోంది. బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాకు లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి ఈ చిత్రానికి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. హరిహరవీరమల్లు రెండు పార్టులుగా రాబోతుందని ఇన్సైడ్ టాక్. ఇప్పటికే లాంఛ్ చేసిన హరిహరవీరమల్లు పోస్టర్లు, గ్లింప్స్ వీడియోలు సినిమాపై అంచనాలు పెంచుతున్నాయి. హరిహరవీరమల్లు అండ్ టీంపై వచ్చే హై ఆక్టేన్ యాక్షన్ సీన్లను ఇప్పటికే రామోజీఫిలింసిటీలో చిత్రీకరించారు. పవన్ కల్యాణ్ మరోవైపు ఓజీ, ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాలు కూడా చేస్తున్నాడు.

# ఐపిఎల్ వేరు..ప్రపంచ కప్ వేరు

## సునీల్ గవాస్కర్ విశ్లేషణ



న్యూఢిల్లీ,మే1 అక్షరం న్యూస్ )

టీ20 ప్రపంచకప్ కోసం భారత జట్టును ప్రకటించిన తర్వాత వివిధ వర్గాల నుంచి మిశ్రమ స్పందన వచ్చింది. కొందరు టీమ్ సమతూకంగా ఉందని అభినందించగా.. కొందరు ఫామ్లో లేని వారిని ఎందుకు ఎంపిక చేశారంటూ విమర్శలు చేశారు. మరీ ముఖ్యంగా ఐపీఎల్లో పెద్దగా రాణించలేక పోతున్న హార్దిక్ పాండ్య సెలక్షన్పై సోషల్ మీడియాలో కామెంట్లు వస్తున్నాయి. పది మ్యాచుల్లో కేవలం 197 పరుగులు చేసిన పాండ్య 4 వికెట్లను మాత్రమే తీశాడు. అతడినే వైస్ కెప్టెన్గా చేయడం గమనార్హం. తాజాగా వాటిపై భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గావస్కర్ కీలక వ్యాఖ్యలు చేశాడు. 'ఐపీఎల్లో ఆడటం.. దేశం కోసం ప్రాతినిధ్యం వహించడానికి చాలా వ్యత్యాసం ఉంటుంది. జాతీయజట్టుకు ఆడేటప్పుడు ప్రతీ ఆటగాడు గర్వంగా ఫీలవుతాడు. హార్దిక్ పాండ్య విషయంలోనూ ఇదే ఉంటుంది. ఐపీఎల్లో అతడు చాలా సమస్యలను అధిగమిస్తూ ఉన్నాడు. వాటిని చక్కగా నిర్వహిస్తుండటం అభినందనీయం. వరల్డ్ కప్లో భారత్ తరఫున పాండ్య విదేశాల్లో ఆడనున్నాడు. ఇప్పుడున్న పరిస్థితి నుంచి పూర్తి భిన్నమైన మైండ్సెట్తో బరిలోకి దిగుతాడు. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో హార్దిక్ భాగస్వామ్యం అత్యంత కీలకం కానుంది. తప్పకుండా టీమ్ఇండియా టైటిల్ రేసులో ముందుంటుంది. అంతర్జాతీయ స్థాయిలో కొన్నిసార్లు అదృష్టమూ కలిసిరావాలి. ఇప్పుడీ టీమ్కు లక్ ఉందని భావిస్తున్నా. 2007 మళ్లీ పునరావృతం కావడం ఖాయం. భారత్కు టీ20 ప్రపంచకప్ వచ్చేయడం తథ్యం. జట్టులోని ప్రతిఒక్కరూ మంచి ఫామ్లో ఉన్నారు. ఐపీఎల్ తర్వాత మెగా టోర్నీ ప్రారంభానికి ముందు ఒక వారం విరామం లభించనుంది' అని గావస్కర్ తెలిపాడు.

## దూబె ఎంపిక భారత్పై 'ఇంపాక్ట్' ఉంటుంది: స్టీఫెన్ ఫ్లెమింగ్

న్యూఢిల్లీ,మే1అక్షరం న్యూస్ ) చెన్నై సూపర్ కింగ్స్ ఆల్రౌండర్ శివమ్ దూబెను వరల్డ్ కప్ కోసం ఎంపిక చేయడంపై ఆ ఫ్రాంచైజీ ప్రధాన కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ స్పందించాడు. స్పిన్నర్లపై ఎదురుదాడి చేయడంలో దూబెని మించిన వారెవరూ లేరని నిరూపించుకున్నాడు. అతడి పవర్ అద్భుతం. తప్పకుండా వరల్డ్ కప్లో భారత్ 'ఎక్స్' ఫ్యాక్టర్ అవుతాడు. ఇంత మంచి అవకాశం లభించినందుకు ఆనందంగా ఉంది. మ్యాచ్ను అర్థం చేసుకుని దానికి తగ్గట్టుగా ఆడటంలో నేర్పరి. చెన్నై జట్టుకు దూబె బలంగా మారాడు. తాను సరిగ్గా ఆడలేని బంతులను ఎదుర్కొనేందుకు చాలా కష్టపడతాడు. ఇప్పుడు ఫామ్తో భారత్పై 'ఇంపాక్ట్' చూపిస్తాడు' అని ఫ్లెమింగ్ వ్యాఖ్యానించాడు.

# రింకూను పక్కన పెట్టడం సరికాదు

## మాజీ క్రికెటర్ల విశ్లేషణలు



న్యూఢిల్లీ,మే1అక్షరం న్యూస్ )

టీ20 ప్రపంచకప్ జట్టులోకి రింకూ సింగ్కు స్థానం కల్పించకపోవడం అతిపెద్ద షాక్గా క్రికెట్ మాజీలు, విశ్లేషకులు భావిస్తున్నారు. ధోనీని తలపించేలా మ్యాచ్లకు అద్భుతమైన ఫినిషింగ్ను ఇవ్వగల సత్తా అతడి సొంతం. కేవలం 15 అంతర్జాతీయ టీ20లు ఆడిన అతడు 176 స్ట్రయిక్ రేటుతో 356 పరుగులు సాధించాడు. సగటు 89. ఈ సారి ఐపీఎల్ సీజన్లో అతడు 82 బంతులు ఆడి 150 స్ట్రైక్ రేటుతో 123 పరుగులు చేశాడు. హార్దిక్, అర్ష్దీప్ వంటి వారి ఎంపికకు ఐపీఎల్ ఆటతీరును ప్రామాణికంగా తీసుకోని సెలక్టర్లు.. రింకూ విషయంలో మాత్రం దానిని ఎందుకు తీసుకొన్నారన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. కేకేఆర్ జట్టు బ్యాటింగ్లో తగినన్ని అవకాశాలు ఇచ్చి రింకూకు సహకరించలేదని ఆకాశ్ చోప్రా పేర్కొన్నాడు. 'టీ20ల్లో రింకూ సింగ్ విస్మరించలేని ఆటగాడు. అతడు జట్టులో లేకపోవడం ఆశ్చర్యకరం. ఆరు నెలల క్రితం మనం టీమ్ను ఊహించుకొంటే 11 మందిలో తొలుత అతడి పేరే ఉండేది. యశస్వితో కలిసి అతడు ఆడతాడని అనుకొన్నాం. ఇటీవల రింకూ ఫామ్నే సెలక్టర్లు చూశారు. కోల్కతా అతడికి తగినన్ని బ్యాటింగ్ అవకాశాలు ఇవ్వలేదు. అది అతడి ఎంపికపై ప్రభావం చూపింది. రింకూ-దూబే మధ్య షూటౌట్ వంటి పరిస్థితులు నెలకొన్నాయి. సెలక్టర్లు శివం వైపు మొగ్గారు. జట్టులో ఆల్రౌండర్లు లేకపోవడం కూడా రింకూ ఎంపికపై ప్రభావం చూపింది. జడేజా టీ20ల్లో పెద్ద ఆల్రౌండర్ కాదు. టాప్-6లో హార్దిక్ పాండ్యా కొద్దిగా బౌలింగ్ చేస్తాడు. ఇక లెఎ÷-టార్మ్ స్పిన్నల్లంల్గ÷న జడ్డూ, అక్షర్ ఇద్దరూ ఒకేసారి జట్టులో ఉండే పరిస్థితి లేదు. దీంతో టాప్ సిక్స్లో సరిగ్గా బౌలింగ్ చేసే ఆల్రౌండర్ కరవయ్యాడు. రింకూ బౌలర్ కాదు. దీంతో అతడు బలయ్యాడు. ప్రపంచకప్లో ఆడే అవకాశం ఈ సారి మిస్ అయితే.. తర్వాత వస్తుందిలే అనుకొంటారు.. కానీ, ఎప్పటికీ రాదు. కావాలంటే వీవీఎస్ లక్ష్మణ్ను అడగండి. జట్టులో లెఫ్ట్హ్యాండర్ల సంఖ్య పెరగడం కూడా రింకూను ట్రావెల్ రిజర్వ్కు పరిమితం చేయడానికి కారణం కావచ్చు. రోహిత్, కోహ్లీతో ఇన్నింగ్స్ ఓపెన్ చేయించినా. తర్వాత సూర్యకుమార్ను తప్పితే.. దూబె,పంత్,రింకూ లెఫ్ట్హ్యాండ్లంల్గ÷పోతారు. దీంతో జట్టు కూర్పు కోసం కూడా అతడిని పక్కన పెట్టి ఉండొచ్చు' అని చోప్రా విశ్లేషించాడు. ఈ ఏడాది జనవరి వరకు రెండు అర్ధశతకాలతో 176 స్ట్రైక్ రేటుతో పరుగుల చేసిన వ్యక్తికి టీ20 ప్రపంచకప్ జట్టులో స్థానం ఇవ్వకపోవడం అన్యాయమని మాజీ క్రికెటర్ శ్రీకాంత్ అభిప్రాయపడ్డాడు. అసలు జట్టు ఎంపిక వెనుక ఉన్న హేతుబద్ధతను ఆయన ప్రశ్నించారు. 'ఈ ఎంపికపై నేను సంతోషంగా లేను. రింకూ గురించి ప్రపంచం మొత్తం మాట్లాడుకుంటోంది. అవకాశం వచ్చిన ప్రతిసారీ నిరూపించు కొన్నాడు. అలాంటి వ్యక్తిని జట్టు నుంచి ఎలా డ్రాప్ చేస్తారు. మీరు ఎవరిని తప్పించినా నాకు ఏమీ అనిపించదు.. కానీ, రింకూని మాత్రం జట్టులోకి తీసుకోవాల్సిందే. అవసరమైతే యశస్విని పక్కనపెట్టినా ఇబ్బంది లేదు. రింకూ దక్షిణాఫ్రికాలో విజయాలను అందించే ఇన్నింగ్స్లు ఆడాడు. అఎ÷-గానిస్థాన్తో జరిగిన మ్యాచ్లో ఒంటిచేత్తో జట్టును ఆదుకొన్నాడు. టీమ్కు అవసరమైన ప్రతిసారీ పూర్తి స్థాయిలో ఆడాడు. ఇదో చెత్త సెలక్షన్. మీకు (సెలక్టర్లను ఉద్దేశించి) అసలు నలుగురు స్పిన్నర్లు ఎందుకు..? వీరంతా ఆడాల్సిందేనా..? ఎవరో కొందరిని సంతోష పెట్టడానికి జట్టును ఎంపిక చేశారు.

# ఎన్టీఆర్ను కలిసిన అనుపమ్ ఖేర్

## సోషల్ మీడియాలో ఫోటో షేర్



'వార్2' షూటింగ్తో ఎన్టీఆర్ బిజీగా ఉన్నారు. దీని చిత్రీకరణ కోసం ఆయన ముంబయిలో బస చేసిన ఎన్టీఆర్ ఇటీవల అక్కడి స్టార్స్ పార్టీలోనూ ఈ హీరో సందడి చేశారు. తాజాగా సీనియర్ నటుడు అనుపమ్ ఖేర్ ఆయనను కలిశారు. తారక్తో దిగిన ఫొటోను సోషల్ మీడియాలో పంచుకున్నారు. తన అభిమాన నటుడైన జూనియర్ ఎన్టీఆర్ను కలవడం ఆనందంగా ఉందన్నారు. ఆయన పనిచేసే విధానం తనకెంతో ఇష్టమని ప్రశంసించారు. ఆయన ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ పోస్ట్పై తారక్ స్పందించారు. 'నన్నెప్పుడూ మెచ్చుకునే మీ పనితీరు కూడా మాటలకందనిది. భవిష్యత్తు తరాలకు మీరు స్ఫూర్తినిస్తూనే ఉండాలని కోరుకుంటున్నా' అని రాసుకొచ్చారు. ఈ ఫొటోను షేర్ చేస్తోన్న అభిమానులు.. 'ప్రశాంత్ నీల్-ఎన్టీఆర్ కాంబోలో రానున్న చిత్రంలో అనుపమ్ఖేర్ నటిస్తున్నారా?' అని కామెంట్స్ చేస్తున్నారు. మరికొందరేమో 'వార్2'లో ఆయన ఉన్నారని భావిస్తున్నారు. ప్రస్తుతం తారక్ 'దేవర'లో నటిస్తున్నారు. దీని షూటింగ్ చివరి దశకు చేరుకుంది. ప్రస్తుతం పాటలు చిత్రీకరిస్తున్నట్లు సమాచారం. సముద్రతీరం నేపథ్యంలో సాగే యాక్షన్ డ్రామా ఇది. ఈ చిత్రంతో జాన్వీ తెలుగు తెరకు పరిచయమ వుతుండగా, సైఫ్ అలీఖాన్ ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. రెండు భాగాలుగా విడుదల కానున్న ఈ చిత్రం మొదటి పార్ట్ను అక్టోబర్ 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. దీనితో పాటు బాలీవుడ్లో హృతిక్ రోషన్ హీరోగా రూపొందుతోన్న 'వార్2'లోనూ ఎన్టీఆర్ నటిస్తున్నారు. ఆర్ఆర్ఆర్ సినిమాతో బాలీవుడ్తోపాటు వరల్డ్వైడ్గా ఫ్యాన్

## ప్రజల దాహార్తిని తీర్చడం కోసమే చలివేంద్రాలు ఏర్పాటు

**- వాసవి క్లబ్ వైస్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి**




**సూర్యాపేట/నేరేడుచర్ల/ మే01 (అక్షరం న్యూస్ ):** ప్రస్తుత వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చడం కోసమే వాసవి వనిత క్లబ్బుల ఆధ్వర్యంలో చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు వాసవి క్లబ్ వైస్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి అన్నారు, బుధవారం నేరేడుచర్లలో వాసవి వనిత క్లబ్బుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజల ప్రయాణికుల ,చిరు వ్యాపారుల దాహార్తిని తీర్చడం కోసం వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు, ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గరిణెఅరుణకుమారి రీజనల్ చైర్మన్ వీరవల్లి పద్మావతి, జిల్లా అధికారి బొగ్గారపు లావణ్య, జోన్ చైర్మన్లు కొత్త లక్ష్మణ్, వీరవల్లి శ్రీలత, సోమప్ప ఆలయ కమిటీ మాజీ చైర్మన్ రాచకొండ శ్రీనివాసరావు, వాసవి క్లబ్ అధ్యక్షుడు గెల్లి నరసింహారావు, ప్రధాన కార్యదర్శి జూలూరు అశోక్, కోశాధికారి తాళ్లూరి శ్రీనివాస్, వనిత క్లబ్ అధ్యక్షురాలు ప్రసన్నలక్ష్మి, ప్రధాన కార్యదర్శి చెరుకు కవిత, కోశాధికారి గరిణెజ్యోతి, ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కందిబండ శ్రీనివాసరావు, మాజీ అధ్యక్షుడు ఊటుకూరు నటరాజ్, గుండా సత్యనారాయణ, తడకమళ్ళ పరమేశం, చెరుకు రాము, సిపిఐ నాయకులు ధూళిపాల ధవంజనాయుడు ,కత్తి శ్రీనివాస్ రెడ్డి, గోవింద్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

## పదిలో 10 జీపీఏ సాధించిన విద్యార్థులను అభినందించిన పాఠశాల యజమాన్యం



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మే 01 అక్షరం న్యూస్ :** ఏప్రిల్ 30వ తేదీన న విడుదల అయిన పదవ తరగతి వార్షిక పరీక్షల ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరచి 10/10 జిపిఏ సాధించి ఉమ్మడి కమాన్ పూర్ మండలం లో మొట్ట మొదటి స్థానం సంపాదించిన స్థానిక కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థి కొలిపాక కృష్ణ మనోహర్ ను అక్షర 9.8, రాజ్ కుమార్ 9.7, కార్తీక్ 9.7, అమూల్య 9.5, అక్షయ 9.5, సుమిత్ 9.2, విఘ్నేష్ 9.2, యశ్వంత్ 9.2, శ్రీ నిధి 9.2, శ్రీజ 9.2, అను శ్రీ 9.2, ఆశ్రిత 9.2, ఆకాష్ 9.0, శిరీష 9.0, ఆశ్రిత 9.0, నంద కిషోర్ 9.0 లను పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల. తిరుపతి రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు బర్ల శ్రీనివాస్, డైరెక్టర్స్ శ్రీధర్ బాబు, అనిల్ కుమార్ రెడ్డి, రంజిత్ రెడ్డి మరియు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అభినందించారు.

## సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా మే డే



**జ్యోతి నగర్ మే 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** అంతర్జాతీయ కార్మిక దినోత్సవం 139 వ మేడే ను పురస్కరించుకొని బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో ఎన్టిపిసి ప్రాజెక్టు గేట్ 2 మరియు ఎన్టిపిసి యాష్ పాండ్ వద్ద రామగుండం ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి నాంసాని శంకర్, సండే మార్కెట్లో హమాలి సంఘం నాయకుడు పోచం, మేడిపల్లి సెంటర్లో భవన నిర్మాణ సంఘం తరపున ఎన్టిపిసి రామగుండం ఏరియా కమిటీ కన్వీనర్ గిట్ల లక్ష్మారెడ్డి మేడే జెండా ఆవిష్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ మేడే అంతర్జాతీయ కార్మిక వర్గా ఐక్యతకు సంకేతమని, కార్మిక వర్గ చైతన్యానికి ప్రతిరూపమని, శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా వేలాది గొంతుకలు ఒకటైన కాలానికి నిలువెత్తు సాక్షమని, 8 గంటల పని దినం కోసం కార్మిక హక్కుల కోసం విరోచితంగా పోరాడి అమరులైన వారి త్యాగాలను స్మరించుకుంటూ, కార్మికులు సంఘటితంగా రాబోయే కాలంలో కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ, నాలుగు లేబర్ కోడ్ ల రద్దుకు కార్మికులంతా ఐక్యంగా పోరాడి కార్మిక హక్కులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.జెండా ఆవిష్కరణలో యూనియన్ నాయకులు దండ రాఘవరెడ్డి, కాదశిమల్లేష్,కేరాజకుమార్, భూమయ్య, బిక్షపతి, టిరవీందర్,ఎండస్కర్,శంకరాచారి, కయ్య,రాజమల్లు, రామన్న, రమేష్ పాల్గొన్నారు.

## గుర్తింపు యూనియన్ కార్యాలయంలో మేడే జెండా ఎగురవేసిన బాబర్



**జ్యోతి నగర్ మే1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ :** ఎన్టిపిసి టౌన్షిప్ లోని గుర్తింపు యూనియన్ ఐ ఎన్ టి సి మజ్దూర్ యూనియన్ కార్యాలయంలో మేడే దినోత్సవాన్ని పురస్కరించుకుని యూనియన్ సెక్రటరీ జనరల్ ఐఎన్టియుసి జాతీయ నాయకులు బాబర్ సలీం బాషా జండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల కృష్ణయ్య ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా బాబర్ మాట్లాడుతూ చికాగో అమరవీరుల పోరాట స్ఫూర్తిని గుర్తు చేశారు. కార్మిక వర్గం ఉన్నంతకాలం ఐక్యంగా ఉండి పోరాడి సాధించుకోవాల్సిందే తప్ప ప్రస్తుత పరిస్థితుల్లో యాజమాన్యాలు బిజెపి ప్రభుత్వం కార్మికులకు న్యాయం చేసే పరిస్థితి లేదని అన్నారు. రోజురోజుకు కొత్త కొత్త చట్టాలు తెస్తూ కార్మికులను వారి స్వేచ్ఛను హరించి వేస్తూ ఖైదీల్ల పరిశ్రమంలో వాడుకుంటున్నారని అన్నారు. మే డే స్ఫూర్తిగా కార్మికులందరూ ఐక్యంగా ఉండి పోరాటాలు చేయాల్సిన బాధ్యతను మర్చిపోకూడదని అన్నారు

## నర్సాపూర్ కాగజ్ మద్దూర్ లో బీజేపీ ప్రచారం..



**మెదక్ బ్యూరో, నర్సాపూర్, మే01(అక్షరం న్యూస్):** రఘునందన్ రావు నాయకత్వం బలపరిచేందుకు కాగాజ్ మద్దూర్ ,నత్నయపల్లి ,నర్సాపూర్ పట్టణము, నుండి యువకులు శశి గౌడ్ , ప్రవీణ్ , హరీష్ , వెంకటేష్ , భాస్కర్ , అనిల్ , ఉదయ్ కిరణ్ , నాగరాజ్ గౌడ్ , అక్ష్యాయ్ , బన్నీ , అర్వింద్ ,హరీ క్రిష్ణ , బీజేవైఎం నాయకులు అర్వింద్ వాల్దాస్ గారి అధ్వర్యంలో రఘునందన్ రావు సమక్షంలో బీజేపి లో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేవైఎం నర్సాపూర్ మండల్ అధ్యక్షులు రాజేష్, నర్సాపూర్ బీజేవైఎం ఉపాధ్యక్షులు చారి, నర్సాపూర్ బీజేవైఎం ప్రధాన కార్యదర్శి సురేష్, కార్యదర్శి ప్రవీణ్, బీజేవైఎం నాయకులు పోతరాజు అనిల్, ఉదయ్ గౌడ్, వేణు గౌడ్, వంశీ పాల్గొన్నారు.

# కార్మిక వర్గం అంతా ఐక్యం అవుదాం..






**- మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించుదాం**

**- మే డే ప్రదర్శన సభలో ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు తోకల రమేష్, గుజ్జుల సత్యనారాయణ రెడ్డి**

**జ్యోతి నగర్ మే 1 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్ :** మే డే దినోత్సవాన్ని పురస్కరించుకొని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా అనుబంధ ఐఎఫ్టియు ఆధ్వర్యంలో బుధవారం జెండా ఆవిష్కరణలు ఘనంగా జరిగాయి. గోదావరిఖని, ఎన్టిపిసి, ఆర్ ఎఫ్ సి ఎల్, రామగుండం, అంతర్గాం, ఎగ్లాస్పూర్, బ్రాహ్మణపల్లి ప్రాంతాల్లో జెండాలను ఎగరవేయడం జరిగింది. ఎన్టిపిసి లో మే డే ప్రదర్శన, సభ జరిగింది. ఎన్టిపిసి కార్యాలయం వద్ద జెండాను ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు తోకల రమేష్, ప్రశాంత్ నగర్ లో జెండాను పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి గుజ్జుల సత్యనారాయణ రెడ్డి, పెద్దంపేటలో జెండాను ఆడేపు శంకర్, ఎగ్లాస్పూర్ లో జెండాను గోర్క శ్రీనివాస్ రామగుండంలో పార్టీ జిల్లా నాయకులు గూడూరి వైకుంఠం, పెద్దంపేట రైల్వే గేట్ వద్ద గ్రామ కార్యదర్శి గొల్లపల్లి చంద్రయ్య, కమ్యూనిటీ హాల్ ముందు పెండ్యాల సాయక్క, స్టేషన్ ఏరియాలో మార్త రాధ, సుభాష్ నగర్ లో తుళ్ళ శంకర్, గోదావరిఖనిలో పార్టీ జిల్లా నాయకులు గుమ్మడి వెంకన్న, ఆర్ ఎఫ్ సి ఎల్ ముందు కార్యదర్శి ఇనుగాల రాజేశ్వర్, అంతర్గంలో దేవన్న, గోలి వాడలో జాన్, బ్రాహ్మణపల్లి లో కొట్టే తిరుపతి జెండాలను ఎగరవేయడంజరిగిన జరిగింది.

ఎన్టిపిసి లో మేడే ప్రదర్శన-సభలో రాష్ట్ర నాయకులు తోకల రమేష్, గుజ్జుల సత్యనారాయణ రెడ్డి, గుమ్మడి వెంకన్న గూడూరి మార్త రాములు, ఆడెపు శంకర్ హాజరై మాట్లాడుతూలి దేశంలో మోడీ ప్రభుత్వ పాలనలో కార్మిక వర్గం పెను ప్రమాదంలో పడింది. పోరాడి సాధించుకున్న హక్కులను ఆదాని అంబానీ లాంటి కార్పొరేట్ శక్తులకు తాకట్టు పెట్టింది.

12 గంటల పని విధానాన్ని ప్రవేశపెట్టింది. కార్మిక చట్టాలను సైతం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా తయారు చేసింది. మతతత్వ పాసిస్టు విధానాల్లో అనుసరిస్తూ లౌకికవాదాన్ని దెబ్బతీస్తున్నది. మూడోసారి మోడీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్నే మారుస్తామంటూ మాట్లాడుతున్న దుస్థితి దేశంలో కొనసాగుతున్నది.

ఈ పోరాడాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ జెండావిష్కరణలలో, మేడే సభలో మాస్ లైన్ ప్రజాపంథా, సంఘాల నేతలు తోకల రమేష్, గుజ్జుల సత్యనారాయణ రెడ్డి, గుమ్మడి వెంకన్న, ఆడేపు శంకర్, మార్త రాములు, గొల్లపల్లి చంద్రయ్య, గూడూరి వైకుంఠం, పెండ్యాల రమేష్, కోడిపుంజుల లక్ష్మి, పెండ్యాల సాయక్క, కోడిపుంజుల మహిపాల్ కట్ట తేజేశ్వర్, కొట్టే తిరుపతి, మార్త రాద, తూల్ల శంకర్, ఇనుగాల రాజేశ్వర్, తీగుట్ల రాములు, కలవల రాయమల్లు, వేముల లక్ష్మణ్, పి దేవన్న, తీగుట్ల కనకయ్య, మాట్ల సమ్మయ్య, కొయ్యడ శంకర్ , నరేష్ , మార్త రాద, నాని లతోపాటు 200 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# లోకానికి శ్రమ విలువను తెలియజేసింది మే డే



**సూర్యాపేట/నేరేడుచర్ల/మే 01 (అక్షరం న్యూస్):** లోకానికి శ్రమవిలువను తెలియజేసింది మే డే అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు బుధవారం నేరేడుచర్ల మండలంలోని గంట వారి గూడెం గ్రామం లో జరిగిన 138వ మే డే దినోత్సవం లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, ప్రపంచ వ్యాప్తంగాజరుగుతున్న శ్రమ దోపిడికి వ్యతిరేకంగా 1886వ సంవత్సరం అమెరికా దేశంలోని చికాగో నగరంలో రెండు లక్షల మంది కార్మికులు సమ్మె బాట పట్టాగా యజమానులకు కార్మికులకు జరిగిన పోరాటంలో ఆనాటి పోలీసులు జోక్యం చేసుకొని కార్మికులను విచక్షణ రహితంగా కాల్చివేసి వేలాది మంది ప్రజల ప్రాణాలు బలిగొన్నారని వారి రక్తంలో తడిసింది ఎర్రజెండా అని, ఆనాటి నుంచి ఈనాటి వరకు ఎనిమిది గంటల పని విధానం దేశవ్యాప్తంగా అమలవుతుంటే కేంద్రంలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చాక అది 12 గంటలుగా మార్చివేసి మళ్ళీ కార్మికుల శ్రమలు దోచుకుంటున్నారని ఆయన మండిపడ్డారు నరేంద్ర మోడీ 2004లో అధికారంలోకి వచ్చాక అవినీతి విచ్చలవిడిగా పెరిగిపోయిందని ఎలక్ట్రోరల్ బాండ్స్ రూపంలో సుమారు నాలుగు లక్షల కోట్ల రూపాయల అవినీతి జరిగిందని బిజెపి పార్టీకి చందాలు ఇచ్చిన ఫార్మా సూట్ కంపెనీలకు నకిలీ మందులు తయారుచేస్తానికి అనుమతి ఇచ్చారని ప్రైవేటు కంపెనీల దగ్గర పార్టీ ఫండ్ తీసుకొని ప్రాజెక్టుల నిర్మాణం చేయించారని గత 45 ఏళ్లలో ఎన్నడూ లేనంత గరిష్ట స్థాయికి నిరుద్యోగం పెరిగిపోయిందని నిరుద్యోగులుగా 47 శాతం మంది యువత అల్లాడుతున్నారని, అందువల్ల కార్మికులు శ్రామికులు, రైతులు మహిళలు విద్యార్థులు మే డే స్ఫూర్తితో ఉద్యమించి కేంద్ర సర్కారును గద్దె ది%శీ%చాలని ఆయన కోరారు .కార్యక్రమంలో మండల సిపిఐ కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి పట్టణ సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి, ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు ఊదర వెంకన్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ లక్ష్మి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను సిపిఐ నాయకులు బెల్లంకొండ గోవిందు కొమర్రాజు వెంకట్ తిప్పన రామిరెడ్డి కొండ అంజయ్య వంకాయల రంజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాన్ని ఉధృతం చేయండి



ర్యాలీ




**- 138వ,మేడే ను పురస్కరించుకుని సి పి ఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి కె. రాజన్న పిలుపు**

**జ్యోతి నగర్ మే 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ :** ఎన్టీపీసీ పెద్దపల్లి జిల్లా కాంట్రాక్టు కార్మికుల సంఘం ఆద్వర్యంలో మేడే సందర్భంగా ఎన్టీపీసీ ఐఎఫ్టియు ఆఫీసు వద్ద సి పి ఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి కె.రాజన్న, జెండావిష్కరణ చేశారు. అలాగే ఎన్టీపీసీ గేట్ నెంబర్ 2 వద్ద ఐఎఫ్టియు పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు చిలుక శంకర్ జెండావిష్కరణ చేశారు. కాంట్రాక్టు కార్మికుల సంఘం జెండాను బ్రాంచ్ కార్యదర్శి బుచ్చన్న . ఆవిష్కరించారు. రామగుండం ఏరియా మోటార్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు బి కొమురయ్య జెండావిష్కరించారు. అలాగే పి కె రామయ్య కాలనీ లోని జెండాను ఐఎఫ్టియు నాయకులు ఎ. రవి, మల్కాపురం పి వై ఎల్ జెండాను పీసీకేఎస్ నాయకులు గుండు. రాజయ్య, నర్రా శాలపల్లి లోని పార్టీ జెండాను ఆర్ రాయమల్లు,ఖిజిపల్లి లోని పి వై ఎల్ జెండాను టౌన్ అధ్యక్షుడు ఓ. సుధాకర్ జెండాలు అవిష్కరించి మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు.లి అనంతరం ఎన్టీపీసీ ఆటోనగర్ లోని ఆఫీసు నుండి మేడిపల్లి సెంటర్ వరకు 300. మంది కార్మికులతో భారీ నిర్వహించారు అనంతరం జిల్లా నాయకులు బి బుచ్చన్న అద్యక్షతన ఆఫీసు ముందు సభ నిర్వహించడం జరిగింది ఈ సభకు లిసి పి ఐ (ఎం ఎల్)న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి %ఖ% రాజన్న. మరియు పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు చిలుక శంకర్ పిఓడబ్లా అధ్యక్షురాలు కె.జ్యోతి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ పారిశ్రామిక విప్లవం ద్వారా పెట్టుబడిదారీ వర్గం తో పాటు ఆధునిక పారిశ్రామిక శ్రామిక వర్గం కూడా ఉనికిలోకి వచ్చింది కార్మికులపై శ్రమ దోపిడి పెరిగిందని పని గంటలకు పరిమితులు లేక అతి తక్కువ వేతనాలు ఉండేవి అని సూర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకు జరుగుతున్న శ్రమ దోపిడికి వ్యతిరేకంగా కార్మికవర్గం తిరుగుబాటు చేసిందన్నారు,1886 లో అమెరికా లోని చికాగో నగరాన్ని కేంద్రంగా చేసుకుని 8 గంటల పని దినాన్ని కోరుతూ పారిశ్రామిక యాజమాన్యాలకు వ్యతిరేకంగా సమ్మెకు దిగి అరెస్టులు, కాల్పులు, కేసులు, నిర్భందం, ఉరి శిక్షలు వరుసగా జరిగాయని వారి త్యగాల ఫలితం వల్లనే 8 గంటల పని దినాన్ని సాదించుకుందని ఆరోజు నుండి ప్రపంచ కార్మిక వర్గం మే 1 వ తేదీన శ్రామిక వర్గ పోరాట దినంగా మేడే గా జరుపుకుంటున్నామన్నారు. తమ సమస్య పరిష్కారం కోసం చెప్పుకోవడానికి అవకాశం లేక సింగరేణి, ఎన్టీపీసీ, గ్రామపంచాయతీ, మున్సిపల్, హమాలీ,భవణ నిర్మాణం, ఆటో, బీడీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు వర్ణనితీతమన్నారు, దేశవ్యాప్తంగా కార్మికవర్గం లోని అన్ని రంగాల కార్మికులు ఏకమై దీర్ఘకాలిక సమ్మె పోరాటాలతో పాటు ఇతర అన్ని రకాల విశాల ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని చికాగో మమర వీరుల స్ఫూర్తితో అసమాన త్యాగాలకు సిద్ధం కావాలని %×ఖీఖ% జాతీయ కమిటీ దేశవ్యాప్తంగా కార్మిక వర్గానికి పిలుపునిస్తుందన్నారు. ఈ సభలో నాయకులు ఆర్ రాయమల్లు, ఓ సుధాకర్, జి కుమార్, డి రవిందర్, ఏ రవిందర్, కె మహెందర్, డి మొండయ్య, డి రమేష్, పి వెంకటస్వామి, డి సత్యం, వసంత్ డి రాజేశం, సతీష్, బి శంకర్, మోటార్ వర్కర్స్ యూనియన్ నాయకులు మురళి బి శ్రీనివాస్ బి సరోజినీ, ఎస్ రాజమల్లమ్మ, బి శివరంజని, కవిత, యం రమేష్, యం డి సాదీక్, బాలాజీ లతో పాటు 300 మంది కార్మికులు పాల్గొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు కోడిపుంజుల జ్యోతి పట్టణ అధ్యక్షురాలు బి సరోజన జనరల్ సెక్రెటరీ కవిత పద్మ లక్ష్మీ రాయ మల్లమ్మ భాగ్యమ్మ మల్లేశ్వరి రాజేశ్వరి ప్రమీల తో పాటు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు

# "కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటం చేద్దాం..

**- పోరాటాలకు స్ఫూర్తి 'మేడే'..కార్మిక రక్త కెరటం మన ఎర్రజెండా..**

**- కార్మికోద్యమాలకు పాలకులు తలవంచక తప్పదు...**

**- మేడే పోరాట స్ఫూర్తితో కార్మిక చట్టాలను కాపాడుకుంటాం సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు : ముత్యాల విశ్వనాథం**



**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ మే.01 /అక్షరం న్యూస్:** కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటం చేద్దామని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం పిలుపునిచ్చారు. 138వ మే డే సందర్భంగా పాల్వంచ పట్టణ, మండల పరిధిలోని 20 సెంటర్లలో, ఏఐటియుసి అనుబంధ ప్రజాసంఘాలు కార్యాలయాల వద్ద అరుణ పతాకాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎనిమిది గంటల పని విధానం కోసం చికాగో నగరాన ఉవ్వెత్తున సాగైన పోరాటంలో ఎందరో కార్మికులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాటం చేసారని అన్నారు. ఆనాటి పోరాటమే ఎనిమిది గంటల పని విధానంని, కార్మిక చట్టాలని, చికాగో అమరుల స్ఫూర్తితో నేటి పాలకుల పై పోరాటాలకు కార్మికలోకం సిద్ధంగా ఉండాలని ఆయన అన్నారు. కార్మిక వర్గానికి అనేక హామీలు గుప్పించిన అధికారంలోకి వచ్చినా కేంద్రంలోని బిజెపి సర్కార్ అధికారం చేపట్టిన తరవాత అనేక పోరాటాలుతో సాధించిన కార్మిక చట్టాలను సవరించి యాజమాన్యాలకు, కార్పొరేట్ సంస్థలకు, పెట్టుబడిదారులకు అనుకూలంగా మార్చేందుకు కుట్ర చేస్తోందని ఆరోపించారు. ఈ కుట్రలను కార్మిక వర్గం ఉద్యమాలతోనే తిప్పికొట్టి సంక్షేమ చట్టాలను పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతన చట్టం, పారిశ్రామిక చట్టాలను సవరణ చేయడంతోపాటు సంస్కరణలు పేరుతో ఉద్యోగులను, కార్మికులను తొలగించేందుకు ప్రయత్నిస్తున్నారన్నారని, ప్రభుత్వాల దుశ్చర్యలను కార్మికువర్గ పోరాటంతో ఎదిరించి హక్కులను కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, ఏఐటియుసి పట్టణ అధ్యక్షుడు వీసంశెట్టి విశ్వేశ్వరరావు, కార్యదర్శి అన్నారపు వెంకటేశ్వర్లు, నరహరి నాగేశ్వరరావు, శనగరపు శ్రీనివాస్, ఇట్టి వెంకట్రావు, కోరే కృష్ణ, రాకేష్, మన్నెం వెంకన్న, ఎండి పాషా, గుండాల సృజన్, నారుపోగు రామయ్య, రమేష్, వెంకన్న, ఆదినారాయణ, సూరజ్, సత్యనారాయణ, మంజునాథ్, ఈసం రవి తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్.వీకే.ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా మే డే దినోత్సవ వేడుకలు

**- కార్మిక దినోత్సవం సందర్భంగా పతాకా విష్కరణ చేసిన 7వ దశ రీజనల్ అధ్యక్షులు : తోట కోటేశ్వర రావు**
**- కేంద్రం విద్యుత్ సంస్థలను ప్రైవేటు కంపెనీలకు కట్టబెట్టడం కోసం ప్రయత్నం చేస్తోంది : చారు గుండ్ల రమేష**



**భద్రాద్రి జిల్లా /పాల్వంచ/ మే.01 / అక్షరం న్యూస్:** ప్రపంచ కార్మిక దినోత్సవం 138వ మే డే సందర్భంగా బుధవారం పాల్వంచ నందుగల కేటిపిఎస్ పాండురంగాపురం సెంటర్ తెలంగాణ తల్లి విగ్రహం వద్ద మే డే ఉత్సవాలను టిఆర్.వీకే.ఎస్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు జెన్కో కార్యదర్శి చారుగుండ్ల రమేష్ పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ముందుగా చికాగో అమరవీరులకు మరియు విద్యుత్ అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించి ,రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. అనంతరం కేటిపిఎస్ 7వ దశ రీజనల్ అధ్యక్షులు తోట కోటేశ్వర రావు పతాక అవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ మరయు జెన్కో కార్యదర్శి చారు గుండ్ల రమేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విద్యుత్ సంస్థలను ప్రైవేటు కంపెనీలకు కట్టబెట్టడం కోసం ప్రయత్నం చేస్తున్నదని , దీన్ని వ్యతిరేకించడం కోసం అన్ని విద్యుత్ కార్మిక సంఘాలు ఏకతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. మనమందరము ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమించాలని కోరారు. ఆర్టిజన్స్ అపోహలకు పోకుండా టిఆర్.వీకే.ఎస్ సంఘం తో ప్రయాణించాలని మీ సమస్యల పరిష్కరం కొరకు టిఆర్.వీకే .ఎస్ కృషి చేస్తుందని, ఈపిఎస్ టు జిపిఎస్ సమస్య పరిష్కరం కోసం టిఆర్.వీకే.ఎస్ సంఘం కృషి చేస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దంచనాల రాంబాబు , ఆర్.శ్రీనివాస్ , కట్టా శ్రీధర్ ,కేటిపిఎస్ 7 వ దశ రీజనల్ అధ్యక్షులు తోట కోటేశ్వర్ రావు ,రీజనల్ కార్యదర్శి ముత్యాల రాంబాబు, రీజనల్ ట్రెజరర్ అచ్చ కోటి లింగం,5,6 దశల రీజనల్ అధ్యక్ష, కార్యదర్శులు కె రవికుమార్ ,ఎం. డి. సుభాని ,రీజనల్ ట్రెజరర్ పి. విజయ్ శంకర్ ,జెన్కో నాయకులు బరగడ రామారావు ,ధర్మపురి నాగేశ్వరరావు, ఎం.డి.అమీన్, సల్లం పరమేష్ ,టి. సత్యం రిజినల్ నాయకులు నారందాసు వెంకటేశ్వర్లు, కాలువ రవికుమార్ యాదవ్, ఎస్.పద్మాకర్ రాజు, దుంపటీ శ్రీను, డి.ప్రభాకర్ బ్రాంచ్ నాయకులు మహ్మద్ పఠాన్ ఖాన్, ఖమ్మం శ్రీను ,మహేందర్ , నాయకులు ఖదీర్ , బన్సీలాల్ , మజీద్ , రవీంద్ర కరుణ కుమార్ ,అరుణ్ ,నరసింహారావు ,కృష్ణ, సంజీవ్ వెంకటేశ్వర్లు , వైటిపిఎస్. రిజనల్ కార్యదర్శి నాదెళ్ల రవి కుమార్ ,ఆర్టిజన్ నాయకులు వెంకట్ రావు , యాకయ్య , పుల్లంరాజు, మీరా ,అనిగంటి కృష్ణ, పోతురాజు, ప్రవీణు, జగదీష్, అవినాష్, ప్రభాకర్ రెడ్డి, లక్ష్మయ్య, భారీ సంఖ్యలో కార్మిక సోదరులు , ఆర్టిజన్స్ పాల్గొన్నారు.

# ఎన్టిపిసి-రామగుండం ప్లాంట్లో ఘనంగా మే డే





**జ్యోతి నగర్ మే 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** మే డేని పురస్కరించుకొని బుధవారం రామగుండం %డ% తెలంగాణలో మే డే పార్క్‌లో అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని ఘనంగా యాజమాన్యం నిర్వహించింది. ఎన్టిపిసి గుర్తింపు యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో యూనియన్ సెక్రటరీ జనరల్ బాబర్ సలీం పాషా అధ్యక్షుల వహించగా ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథి రామగుండం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్కేదార్ రంజన్ పాండు జెండా ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ కేదార్ రంజన్ పాండు మాట్లాడుతూ, కార్మికుల ఉత్పాదకతను పెంచాలని మరియు వారి హక్కుల గురించి వారికి అవగాహన కల్పించాలని నొక్కి చెప్పారు. పని ప్రదేశాల్లో కార్మికులు తమ ఆరోగ్యం మరియు భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జియం అలోక్ కుమార్ త్రిపాఠి అధికారుల సంఘం అధ్యక్షులు ఎంజే నాయుడు కార్యదర్శి శ్రీనివాస్ గుర్తింపు యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల కృష్ణయ్య ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ రమేష్ కందుల స్వామి బండారి కనకయ్య గోపాలరావు ఎం రాజ నరసయ బానేశ్వరరావు ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ నాయకులు నవీన్ రాథోడ్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రామికుడి గొంతుక 'ఎర్రజెండా'...

**- మేడే స్ఫూర్తితో కార్పోరేట్, మతతత్వ శక్తులపై పోరాడాలి**
**సిపిఐ జిల్లా కార్యదర్శి: ఎస్ కె. సాబీర్ పాషా**



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ మే.01/ అక్షరం న్యూస్ :** ప్రపంచ కార్మికుల దినోత్సవం మే..డే పర్వదినాన్ని పురస్కరించుకొని కార్మికుల అడ్డాలు, కాలనీల్లో సిపిఐ, ఏఐటియుసి జెండాలు రెపరెపలాడాయి. మేడే ఔన్నత్యాన్ని చాటిచెపుతూ కార్మికులు, కర్షకులు ప్రదర్శనలు నిర్వహించారు. మేడే సందర్భంగా బుధవారం ఆటో కార్మికులు, భవన నిర్మాణ, హమాలీ కార్మికుల అడ్డాలు, పంచాయతీ కార్యాలయాలు, మున్సిపల్, ఆర్టీసి, కార్మిక వాడలు, బస్తీలు, కార్మిక క్షేత్రాలు, పార్టీ కార్యాలయాల్లో అరుణపతాకాన్ని ఎగురవేసి చికాగో అవరవీరులకు నివాళులర్పించారు, వారి త్యాగాలను స్మరించుకున్నారు. పోస్టాఫీస్, ఎంజి రోడ్డులో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా మాట్లాడుతూ 1886లో అమెరికాలోని చికాగో నగరంలో ఎనిమిది గంటల పనివిధానంకోసం జరిగిన సమ్మె సందర్భంగా పాలకులు, యాజమాన్యం జరిపిన కాల్పుల్లో మరణించిన కార్మికుల రక్తంతో తడిసిందే ఈ ఎర్రజెండా అని పేర్కొన్నారు. వారి అమరత్వంతోనే ఎనిమిది గంటల పనివిధానంతోపాటు అనేక కార్మిక చట్టాలు, హక్కులు ఏర్పడ్డాయని, చికాగో అమరుల స్ఫూర్తితో భారతదేశంతోపాటు ప్రపంచ వ్యాప్తంగా జరిగిన ఉద్యమాలకు ఏలికలు దిగిరాక తప్పలేదన్నారు. బ్రిటీష్ రాజ్యంలో, ఆ తర్వాత స్వతంత్ర భారతంలో పాలకులతో పోరాడి, త్యాగాలు చేసి సాధించుకున్న కార్మికుల హక్కులను ఏకమొత్తంగా బిజెపి ప్రభుత్వం రద్దు చేసే కుట్రలకు పాల్పడిందని విమర్శించారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం చట్టసభల్లో ఉన్న మందబలంతో కార్మిక, ఉద్యోగ, ప్రజా, రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చిందని, లాభాల్లో నడుస్తున్న సింగరేణి గనులు, రవాణా, టెలికాం, రైల్వే, బ్యాంకులు, ఎల్. ఐసి, రక్షణ రంగం, ఇస్రో లాంటి తదితర ప్రభుత్వరంగ సంస్థలను కూడా ఆదాని, అంబానీ లాంటి పెట్టుబడిదారులకు అప్పణంగా కట్టబెట్టిందని విమర్శించారు. ప్రజలకోసం కాకుండా ఆర్థిక బకాసురులకు, ఆర్థిక నేరగాళ్ళగా మోడీ ప్రభుత్వం కొమ్ముకాసిందని ఆరోపించారు. ఈ పరిస్థితిలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో పదేళ్ళ దోపిడి, మతోన్మాద దాడులకు వ్యతిరేకంగా, ప్రజాస్వామాన్ని రక్షించుకునే లక్ష్యంతో బిజెపిని గద్దెదింపేందుకు ఓటును ఆయుధంగా మలుచుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమాల్లో నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, దుర్గరాశి వెంకటేశ్వర్లు, నలిగంటి శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, గెద్దాడు నగేష్, భూక్య శ్రీనివాస్, కె.రత్నకుమారి, కౌన్సిలర్లు నేరెళ్ళ సమైక్య, బోయిన విజయ్కుమార్, పి.సత్యనారాయణచారి తదితరులు పాల్గొన్నారు.

# కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాలు కల్పించిన ఘనత కేసీఆర్ ప్రభుత్వం , టిబిజికెఎస్ కృషి

**- మేడే వేడుకల్లో భాగంగా జెండా ఆవిష్కరించిన టీబీజీకేఎస్ జనరల్ సెక్రెటరీ కాపుకృష్ణ**



**భద్రాద్రి జిల్లా /మంచుపల్లి/ మే.01/ అక్షరం న్యూస్:** కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాలు కల్పించిన ఘనత కేసీఆర్ ప్రభుత్వం , టిబిజికెఎస్ కృషి అని టీబీజీకేఎస్ జనరల్ సెక్రెటరీ కాపుకృష్ణ అన్నారు. టీబీజీకేఎస్ ఆఫీసులో మే డే సందర్భంగా కాపు కృష్ణ జెండా ఆవిష్కరించారు.ఈసందర్భంగా టీబీజీకేఎస్ జనరల్ సెక్రెటరీ కాపుకృష్ణ , రీజినల్ సెక్రెటరీ కూసాని వీరభద్రం మాట్లాడుతూ కార్మికులంతా ఐక్యంగా ఉండాలని, ఏ సమస్య వచ్చినా పరిష్కరించడానికి టీబీజీకేఏస్ యూనియన్ ముందుంటుందని పిలుపునిచ్చారు. ఇప్పటివరకు టీబీజీకేఎస్ యూనియన్ అవతరించి గుర్తింపు సంఘముగా ఉన్న నాటి నుండి కార్మికుల అనేక హక్కులు సాధించి పెట్టడం జరిగిందని , దాదాపు కార్మిక పిల్లలకు కారుణ్య నియామకాల ద్వారా 14 వేల ఉద్యోగాలు కల్పించడం జరిగిందని, డైరెక్ట్ నోటిఫికేషన్ ల ద్వారా 6,000 ఉద్యోగాలు కల్పించడం జరిగిందని, పెండింగ్లో ఉన్న మెడికల్ అన్ ఫిట్ అయ్యి సీరియల్ లో ఉన్న 3,200 మందికి కార్మిక డిపెండెంట్లకు ఒకే దఫా ఉద్యోగాలు కల్పించిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు , టిబిజికేఏస్ యూనియన్ దే అని అన్నారు. ఈ విధంగా 23200 మందికి ఉద్యోగాలు రాకుండా ఉండి ఉంటే...సింగరేణి సంస్థలో 16 వేల మంది ఉద్యోగులు మాత్రమే ఈనాటికీ ఉండేవాళ్ళు అని అన్నారు. కార్మికుల పక్షాన ఉంటూ కార్మికుల నోట్లో నాలుకగా మెదులుతుందని అన్నారు. ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నాయకులు తోగరు రాజశేఖర్ ,టీబీజీకేఎస్ నాయకులు తుమ్మ శ్రీనివాస్, గడప రాజయ్య, బూర్గుల రవికుమార్, విజయ్, మురళి, బెనర్జీ,వెంకటేష్, జైపాల్, సూరజ్, శైలేష్, అరుణ్, అమరేందర్, చందు బిఆర్ఎస్ నాయకులు కాజా తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ కుమార్తెను అభినందించిన ఎస్పీ



**భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ మే.01/ అక్షరం న్యూస్:** పదవ తరగతి పరీక్షల ఫలితాలలో కొత్తగూడెం పోలీస్ కంట్రోల్ రూమ్ విభాగంలో కానిస్టేబుల్ గా పనిచేస్తున్న లక్ష్మణ్ కుమార్తె హరిణి 10/10 సాధించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు హరిణి ని అభినందించారు. భవిష్యత్తులో కూడా కష్టపడి చదివి ఉన్నత విద్యలను అభ్యసించి మంచి ఉత్తీర్ణత సాధించి తన తల్లిదండ్రులకు, ఈ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ ఇన్స్పెక్టర్ నాగరాజు, పిసి.ఆర్ ఇన్స్పెక్టర్ ముత్యం రమేష్ పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పని ప్రదేశంలో నీడ, మంచినీరు,ఫస్ట్ ఎయిడ్ బాక్స్ కూలీలకు అందుబాటులో ఉంచాలి

**- డిఆర్డిఓ పీడి మొగులప్పకొడకండ్ల**



**మే01(అక్షరం న్యూస్):**మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో వారంతా సమీక్షలో భాగంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన డిఆర్డిఓ మొగులప్ప టెక్నికల్ అసిస్టెంట్, పంచాయతీ కార్యదర్శు లు,ఫీల్డ్ అసిస్టెంట్ లకు ఉపాధి హామీ పథకం మీద సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది.మండలంలో కూలీలు బుధవారం రోజున 3461 మంది వచ్చారని ప్రతి గ్రామంలో 200 నుండి 300 మంది వచ్చే విధంగా సిబ్బందిని మోటివేషన్ చేయాలని ఆదేశించారు.మండలంలో ప్రభుత్వం ఇచ్చిన 300 వేజ్ రేటుకు కూలీలకు 228 కొలతల ప్రకారం పడుతుంది కావున వీరికి కొలతలు ఇచ్చి పని చేయించి 300 కూలి పడే విధంగా మోటివేషన్ చేయాలని ఆదేశించడం జరిగింది.వచ్చే హరితహారానికి సైట్లు ఐడెంటిఫై చేసి ఎస్టిమేషన్ వేయాలని తెలిపారు. ఉపాధి హామీ పని ప్రదేశంలో నీడ, మంచినీళ్లు,ఫస్ట్ ఎయిడ్ బాక్స్ కూలీలకు అందుబాటులో ఉంచాలని ఎక్కడ కూడా ఏ విధమైన లోటుపాట్లు రాకుండా చూడాలని తెలిపారు.ఈ సమీక్షలో ఎంపీడీవో శేషాద్రి సూరి,ఎంపీఓ ఇన్చార్జి ఇందిరా ఏపీఓ నరిగె కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ రోడ్ షోకు తరలిన ఖానాపూర్ మండలం నాయకులు



**వరంగల్ జిల్లా/ ఖానాపురం మండలం/ మే 1 అక్షరం న్యూస్:** మబూబాబాబాద్ పార్లమెంట్ అభ్యర్థిని శ్రీమతి. మాలోత్ కవిత గెలుపుకు మద్దతుగా మహబూబాబాద్ పట్టణంలో నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ లి'రోడ్ షో'లి కార్యక్రమానికి తరలిన బిఆర్ఎస్ నాయకులు డిసిఎంఎస్ చైర్మన్ గూగులోత్ రామస్వామి నాయక్ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకట నరసయ్య వివిధ గ్రామాల సర్పంచులు,నాయకులు పార్టీ శ్రేణులు కార్యకర్తలు, ఖానాపూర్ మండల సోషల్ మీడియా వారియర్స్ మొదలగున వారు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి బయలుదేరరు .

## దాడిపై పోలీసులు విచారణ జరిపించాలి



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మే 02 అక్షరం న్యూస్:**రామగిరి మండలం బేగంపేట గ్రామ తాజా మాజీ సర్పంచ్ భర్త టిఆర్ఎస్ నాయకులు బుర్ర శంకర్ గౌడ్ పై కాంగ్రెస్ నాయకుడు చేసిన దాడి పై పోలీసులు నిష్పక్షపాత విచారణ జరపాలని రామగిరి మండలం టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంకేషి రవీందర్ డిమాండ్ చేశారు.ఈ మేరకు బుధవారం సెంటినరీ కాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బేగంపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు దాసరి శివ అనే వ్యక్తి అతని తమ్ముడు శ్రీనివాస్ తో కలిసి గ్రామ తాజా మాజీ సర్పంచ్ భర్త బిఆర్ఎస్ నాయకుడు బుర్ర శంకర్ గౌడ్ పై ఒక పథకం ప్రకారం దాడి చేసి అతని అంతం మొందించాలని చూసాడని పేర్కొన్నారు. గతంలోనూ అనేకమార్లు శంకర్ గౌడ్ పై దాడులకు పాల్పడగా శివ పై పలుమార్లు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదులు చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కాంగ్రెస్ గుండాలు టిఆర్ఎస్ నాయకులు పై దాడులు చేస్తున్నారని పోలీసులు తమకు అండగా నిలవాల్సిన అవసరం ఉందని అన్నారు. శంకర్ గౌడ్ పై దాడి విషయంలో పోలీసులు చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో తాము తమ పార్టీ ఆధ్వర్యంలో ధర్నాలు చేస్తామని తెలిపారు. అలాగే బుర్ర శంకర్ గౌడ్ మాట్లాడుతూ మేడే ను పురస్కరించుకొని గ్రామంలో హమాలీ కార్మికులు ఏర్పాటు చేసుకున్న కార్యక్రమానికి వారి పిలుపుమేరకు తాను అక్కడికి వెళ్లగా అక్కడికి వచ్చిన ప్రచార రథం లోని కళాకారులను హమాలి కార్మికులు మే డే పురస్కరించుకొని పాట ఆలపించవలసిందిగా కోరారని తెలిపారు. దానికి అక్కడే ఉన్న శివ అభ్యంతరం తెలుపగా తాను వెంటనే పాట ఆపాలని కోరుతున్న సమయంలో తనపై అకస్మాత్తుగా దాడి చేసి గాయపరిచారని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం లో విలేకరుల సమావేశంలో నాయకులు మేదరవేణి కుమార్ యాదవ్,మారగోని కుమారస్వామి గాజుల ప్రసాద్ కాపురబోయిన భాస్కర్ దామెర శీను తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు చైతన్య కరపత్రమును ఆవిష్కరించిన నర్సంపేట ఏసిపి కిరణ్ కుమార్



**వరంగల్ జిల్లా/ నర్సంపేట డివిజన్/ మే 1 అక్షరం న్యూస్:** నర్సంపేట ఏ. సి. పి కార్యాలయంలో వినియోగదారుల మండలి స్వచ్ఛంద సంస్థల సమైక్య నర్సంపేట డివిజన్ ఆధ్వర్యంలో లిఓటింగ్ శాతం పెంచుటలి లికొరకు "ఓటర్ చైతన్య కరపత్రం" ను నర్సంపేట ఏసిపి కిరణ్ కుమార్ ఆవిష్కరించారు. అనంతరం ఏ.సి.పి మాట్లాడుతూ..ప్రతి ఓటరు తమ ఓటహక్కును వినియోగించుకొని ఓటింగ్ శాతాన్ని పెంచుటకు తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఓటరు చైతన్య కార్యక్రమాన్ని చేపట్టిన వినియోగదారుల మండలి బాధ్యులను స్వచ్ఛంద సంస్థ ల బాధ్యులను అభినందించారు.ఈ కార్యక్రమం లో నర్సంపేట సి. ఐ. రమణమూర్తి, దుగ్గొండి సి.ఐ రాజగోపాల్, నల్లబెల్లి యస్. ఐ.రామారావు, చెన్నారావుపేట యస్.ఐ అరుణ్, దుగ్గొండి యస్. ఐ ఖానాపూర్ యస్.ఐ రఘుపతి నర్సంపేట యస్.ఐ లు వినియోగదారుల మండలి జిల్లా అధ్యక్షుడు గిరిగాని సుదర్శన్గౌడ్ ,స్వయం కృషిలి స్వచ్ఛంద సంస్థ బాధ్యుడు బెజ్జంకి ప్రభాకర్, ఏ.యస్.అర్.ఫౌండేషన్బాధ్యుడు ఏర్రబొయిన లిరాజశేఖర్,స్వేచ్ఛ శ్రీ స్వచ్ఛంద సంస్థ భాద్యురాలు మైసా వసంత, బికాన్జుమర్ ఫోరం సభ్యులు నాగెల్లి సారంగం, సభ్యులు కాసుల వెంకటచారి,రాము సేవక్,లు తదితరు లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రామసహాయం రఘురాంరెడ్డి ఆ పేరులోనే..

# సహాయం ఉంది

- కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి పక్కా.. లోకల్ :పొంగులేటి మాధురి
- రఘురాం రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ మంత్రి పొంగులేటి సతీమణి పొంగులేటి మాధురి విస్తృత ప్రచారం



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం /మే.01/ అక్షరం న్యూస్:** రామ సహాయం రఘురాం రెడ్డి ఎందుకు ఓటు వేయాలంటే ఆయన పేరులోనే " సహాయం " ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సతీమణి పొంగులేటి మాధురి అన్నారు. లక్ష్మీదేవి పల్లి మండలం ప్రశాంత్ నగర్ పంచాయతీ పరిధిలో ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ కొత్తగూడెంలో రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సతీమణి పొంగులేటి మాధురి ఇంటింటికి తిరిగి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్ లో పొంగులేటి మాధురికి మాట్లాడుతూ కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో గల వివిధ వార్డుల పర్యటనలో స్థానిక సమస్యలు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు పరిష్కార దిశగా చొరవ తీసుకుంటానని, మీమీ ఏరియాలలో ఉన్న సమస్యలను నాకు వివరిస్తే ఆసమస్యల పరిష్కారానికి స్థానిక ఎమ్మెల్యే , మంత్రి పొంగులేటి దృష్టికి తీసుకెళ్లి ఆపనులు త్వరగా పూర్తయ్యే విధంగా చొరవ తీసుకుంటానని హామీ ఇచ్చారు. మన కాంగ్రెస్ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి ప్రభుత్వ భవనాలకు వారి సొంత భూములను ఉచితంగా ఇచ్చిన కుటుంభమని , ఆయన పుట్టింది ఉమ్మడి ఖమ్మం జిల్లా అని, వృత్తిరీత్యా మరిపెడ బంగ్లాకి మారడం తప్ప పక్కా లోకల్ నాన్ లోకల్ కాదని ,హస్తం గుర్తుపై ఓటు వేసి మన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం కొత్తగూడెం కూరగాయల మార్కెట్లో వర్తకులతో తమ ఓటు రామస్వామి రఘురాం రెడ్డి హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, పార్టీ మహిళా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, హైమావతి , తుము చౌదరి , ఆళ్లమురళి, కోనేరు సత్యనారాయణ, మైనారిటీ నాయకుడు గౌస్ పాషా , రావి రాంబాబు జేబీఎస్ చౌదరి, మసూద్, టీజేఎస్ శివ, విప్లవ రెడ్డి, సుందర్లాల్ కోరి, చీకటి కార్తీక్, పాల సత్యనారాయణ రెడ్డి, అంతోటి పాల్, కనకరాజు, వెంకటేష్ పంచాయతీ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కార్మికుల సంక్షేమ బోర్డులను ఏర్పాటు చేయాలి

**- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ బత్తుల బాబు**

**కరీంనగర్/సైదాపూర్,మే01(అక్షరం న్యూస్):** కార్మికుల సంక్షేమ బోర్డులను ఏర్పాటు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ బత్తుల



బాబు అన్నారు.138వమేడే వేడుకలను మండల కేంద్రంలోని జడల రాజేశం అద్వర్యం లో ఘనంగా నిర్వహించగా ఈ వేడుకలకు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తుల బాబు హాజరై జెండావిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..నాడు చికాగో ఎగిరిన పోరు జెండా ప్రపంచ కార్మికులారా ఏకంకండి పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అని కార్ల్ మార్క్స్ ఇచ్చిన నినాదం ప్రపంచ కార్మికులను ఉత్తేజపరిచి పోరాటంలోకి మరింత ముందుకు నడిపించిందనీ,1886 కు ముందు ప్రపంచ వ్యాప్తంగా 18 గంటలు 16 గంటలు పని విధానాలు అమల్లో ఉండేవని యజమానులు కార్మికుల శ్రమలు దోచుకునేవారనీ,ఈ దోపిడీ విధానం పోవాలంటూ ప్రపంచ కార్మికులు అన్ని దేశాల్లో పోరాటాలు మొదలుపెట్టారని,అమెరికా దేశంలో షికాగో నగరంలోని గడియలలో కారా?నాల్లో పనిచేసే కార్మికులు తమకు పనికి తగ్గ వేతనం కావాలంటూ ధర్నా మొదలుపెట్టారని,ఈ నేపథ్యంలో అక్కడి యజమానులు భూస్వాములు కలసి కార్మికులను పనికి తగిన వేతనం ఇవ్వకుండా వందలాదిమంది కార్మికులను అక్కడి భూస్వాములు చంపివేశారని,ఆ రక్తపు మడుగులోంచి కార్మికులు ఒకరు రక్తంతో తడిసిన తన చేతి రుమాలును తీసి కార్మిక జెండాగా పైకి ఎగరవేశారని, ఆనాటి నుంచి మే1ని ప్రపంచ కార్మిక దినోత్సవంగా జరుపుకుంటున్నారని,అనేక మంది తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించి శ్రమ దోపిడి పై విజయం సాధించారని,1886 మే1 నుంచి ఎనిమిది గంటల పని విధానం అమల్లోకి వచ్చిందని ,మే డే అంటేనే కార్మికుల పండుగ అన్ని వర్గాల కార్మికులు ఎంతో ఆనందంగా సంతోషంగా మేడే ఉత్సవాలను జరుపుకుంటారని,కార్మికఉద్యమంలో కార్మికుల హక్కులను నెరవేర్చే క్రమంలో ప్రాణాలను కోల్పోయిన వీరులను కలుసుకొని వారి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటారని మే డే విశిష్టతను కొనియాడారు.

మండలంలోని పలుగ్రామాల్లో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం లోసిపిఐ,ఏఐటీయూసీనాయకులు దాసరి రజనికాంత్,నలువాల రవి,భాషవేణిశ్రీనివాసు,ఓజ్జకొమురయ్య, ఒడ్నాల వెంకటేష్, కొమ్ములసమ్మయ్య,అనిల్,శంకరయ్య, రాములు,శ్రీకాంత్,బీరన్న,నల్లబింగి సరయ్య,భాషవేణి ఓదెలు,తదితర నాయకులు పాల్గొన్నారు.

## 138వ మేడే వేడుకలు

**- ఈ మేడే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ మరియు చెన్నూరు శాసనసభ్యులు గడ్డం వివేక్ పెద్దపెల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ**

**జ్యోతి నగర్ మే 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** గోదావరిఖని లక్ష్మీ నగర్ లోని రీగల్ సుమార్ట్ వద్దగల వీరాంజనేయ హమాలీ సంఘం కార్యాలయంలో బుధవారం అధ్యక్షులు పాతపల్లి ఎల్లయ్య యాదవ్, ఆధ్వర్యంలో మే డే వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామగుండం లిఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్, కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణలి, హాజరై మేడే జెండాను వారి చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ అమెరికా లోని నగరం లోని చికాగో నగరంలో 8 గంటల పని దినం కోసం అనేకమంది కార్మికులు రోడ్ల మీదికి వచ్చి లడాయి చేస్తున్నటువంటి తరుణంలో కార్మికులపై కాల్పులు జరపగా అందులో ఒక కార్మికులకు ఊపిరితో అతని దగ్గర ఉన్న తెల్లని చొక్కాను రక్తంలో ముంచి ఎర్ర చొక్కగా మార్చి ఈరోజు మేడేగా అవతరించి ఇప్పుడు ఉన్న అటువంటి బిజెపి ప్రభుత్వం ప్రైవేటీకరణను ప్రోత్సహిస్తూ కార్పొరేట్ సంస్థలను



ఆహ్వానిస్తూ ప్రైవేటు కరణకు ఆజ్యం పోస్తున్నాయి . ఈ సందర్భంగా అందరూ ఐక్యతతో ముందుకు సాగుతూ కార్మికుల హక్కులను పరిరక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉంది దానికి సంబంధించి కార్మిక వర్గము మరియు భారత ప్రజలంతా ఐకమత్యంతో ఇట్టి ప్రైవేటుకరణను వ్యతిరేకించాల్సిన అవసరం ఎంతైనా ఉంది చికాగో అమరవీరులకు జోహార్లు తెలియజేస్తూ వారికి నివాళులు అర్పించారు
అలాగే అప్పుడున్నటువంటి బిజెపి టిఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణి ఎన్టిపిసి రైల్వే పరిశ్రమంలో ఎల్ఐసి వీటిని ప్రైవేటీకరణ చేసినాయి ప్రభుత్వ సంస్థలలో కాంట్రాక్ట్ కార్మికులు పెరిగిపోతున్నారు
ఈ కార్యక్రమంలో మేయర్ బంగి అనిల్ కుమార్ మహంకాళి స్వామి బొంతల రాజేష్ సుదర్శన్ ఎం రవి కుమార్ ధర్మపురి కార్పొరేటర్స్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సంతాప సభలుగా బిఆర్ఎస్ నేతల ప్రెస్ మీట్లు..



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మే 01 అక్షరం న్యూస్:** బిఆర్ఎస్ నేతల ప్రెస్ మీట్లు చూస్తుంటే హంతకులే సంతాప సభలు నిర్వహిస్తున్నట్లుగా ఉందని రామగిరి మండలం కాంగ్రెస్ నేతలు మండిపడ్డారు.కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని బేగంపేట గ్రామంలో రాజకీయాలకతీతంగా హమాలీ సంఘం ఆధ్వర్యంలో మేడే వేడుకలు ప్రశాంతంగా జరుగుతుండగా స్థానిక మాజీ సర్పంచ్ (బిఆర్ఎస్) భర్త బుర్ర శంకర్ బి ఆర్ స్ ఎన్నికల ప్రచార ఏ పీ 15 టీ ఏ 8885 రథాన్ని పిలిపించి ఎన్నికల నియమావలికి విరుద్ధంగా మేడే వేడుకల్లో పాటలు పాడించి ఘర్షణకు కారణమైన బుర్ర శంకర్ ను మందలించాల్సిన బిఆర్ఎస్ నాయకులు బుద్ధి గడ్డి మేసిందని కాంగ్రెస్ నాయకులు విమర్శించారు.బేగంపేట గ్రామంలో మాజీ సర్పంచ్ భర్త బుర్ర శంకర్ చేసిన అవినీతి అన్యాయాలపైన దాసరి శివ నిరంతర పోరాటం చేస్తే రామగిరి పోలీస్ స్టేషన్లో దాసరి శివపై అనేక తప్పుడు కేసులు పెట్టిన హీనమైన చరిత్ర బుర్ర శంకర్ మరియు బిఆర్ఎస్ నాయకులదేనని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు తోట చంద్రయ్య, రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ ప్రచార కన్వీనర్ ముస్తాల శ్రీనివాస్, మంథని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బర్ల శ్రీనివాస్, సెంటినరి కాలనీ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు కాటం సత్యం, నాయకులు బుచ్చన్న రాంనారాయణ, బేగంపేట టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు కల్వల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## హక్కుల పరిరక్షణ కు కార్మిక లోకం ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి

**- సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు సూర్య శంకర్ గౌడ్**



**నాగర్ కర్నూల్ జిల్లా/తెల్కపల్లి/ మే1(అక్షరం న్యూస్)** త్యాగాలు,పోరాటాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని,కార్మిక చట్టాల పునరుద్ధరణకై దేశంలోని బిజెపి ప్రభుత్వాన్ని ఓడించాలని దేశాన్ని రాజ్యాంగాన్ని ప్రజలను రక్షించుకోవాడానికి ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు బుధవారం మండల కేంద్రంలో మేడే సంధర్భంగా ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరించారు, ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణిలో రోజురోజుకి ఎండ తీవ్రత ఎక్కువ ఉందని కార్మికుల పని వేళలను వెంటలే మార్చాలని యాజమాన్యాన్ని కోరారు, ఉత్పత్తి సాధించిన కార్మికులకు సొంత ఇంటి పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు,కార్మిక పిల్లలకు సిబిఎస్ఈ సిలబస్ స్కూల్ ను ప్రారంభించాలని,సింగరేణిలో లాభాల వాటాను ప్రకటించాలని, కాంట్రాక్టు కార్మికులకు జీవో నెం 22 ప్రకారం వేతనాలు చెల్లించాలని, ఖాళీగా ఉన్న క్వాటర్లను కాంట్రాక్టు కార్మికులకు కేటాయించాలని డిమాండ్ చేశార,గతంలో సమ్మె చేసినప్పుడు చేసుకున్న ఒప్పందాన్ని అమలు చేయాలని అన్నారు.సిపిఐ తెలకపల్లి మండల కార్యదర్శి వేనేపల్లి రవీందర్ మాట్లాడుతూ అంగన్వాడి,ఆశ,మధ్యాహ్న భోజనం కార్మికులకు 26 వేల కనీస వేతనంచెల్లించాలనిఅన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలని బ్యాంకులను కుదించారదని, గ్రామపంచాయతీలో మల్టీపర్పస్ విధానాన్ని సవరించి పెండింగ్లో ఉన్న జీతాలను చెల్లించాలని,అన్ని రకాల కాంట్రాక్ట్,ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని,ఉపాధి హామీ కార్మికులకు 200 రోజుల పని దినాలు కల్పించి రోజుకు 600 రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గట్టు రావిపాకుల సిపిఐ కార్యదర్శి విష్ణు. కమ్మారెడ్డిపల్లి కార్యదర్శి రాములు పెద్దపల్లి కురుమూర్తి గ్రామపంచాయతీ వర్కర్స్ సిద్దయ్య ఎల్లమ్మ మరియు మధ్యాహ్నం భోజనం కార్మికులు దేవమ్మ ఎల్లమ్మ మరియు కారు యూనియన్ మల్లేష్ రేనయ్య మల్లేష్ హమాలీలు తదితరులు పాల్గొన్నారు

## హెచ్ఎంఎస్ నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) మే 01 అక్షరం న్యూస్ :** ఆర్జి 3 డివిజన్ లోని ఏ ఎల్ పి గని ఆవరణంలోని హెచ్ఎంఎస్ కార్యాలయంలో హెచ్ఎంఎస్ ఆర్జి-3 బ్రాంచ్ సెక్రటరీ బండారి కాంతి కుమార్ ఆధ్వర్యంలో మేడే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి జెండా ఆవిష్కరించడం జరిగింది. అనంతరం 138 వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు కార్మిక వర్గానికి తెలియజేస్తూ చికాగో అమర వీరులకు నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో పిట్ సెక్రటరీ అజ్మీర రంజిత్ కుమార్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ రేవల్లి రాజశేఖర్, బ్రాంచ్ ట్రెజరర్ శాంతి స్వరూప్, గోశిక శ్రీకాంత్ రవి, మారుతి, సతీష్, సురేందర్ ఇతర కార్యకర్తలు కార్మికులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి లో ఘనంగా మేడే ఉత్సవాలు



**శేరిలింగంపల్లి మే 1అక్షరం ప్రతినిధి:** శేరిలింగంపల్లి సిఐటియు, సిపిఐ ఆధ్వర్యం లో మియపూర్ విద్యుత్ కార్యాలయం, చందానగర్ హుడా కాలనీ లో వివిధ రంగాల కార్మికుల సమక్షంలో మేడే ఘనంగా నిర్వహించారు. సీనియర్ కార్మిక నాయకులు జగదీష్ మియాపూర్ లో, ఆనంద్ చందానగర్ లో జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం కార్మికులను ఉద్దేశించి సీపీఎం శేరిలింగంపల్లి జోన్ కార్యదర్శి సీ.శోభన్, జోన్ కమిటి సభ్యులు మాణిక్యం లు మాట్లాడుతూ...8 గంటల పని విధానం కోసం, కార్మికుల హక్కుల కోసం కార్మికులు రక్తం చిందించిన రోజు అని అన్నారు.. కార్మికులు ఉద్యోగులు పోరాడి సాధించుకున్న హక్కుల్ని ఇప్పుడు అధికారం లో ఉన్న బీజేపీ ప్రభుత్వము కాలరా స్తుందని అన్నారు. సంపద సృష్టించే కార్మికులకు కనీస వేతనాలు కూడా లేవని చెప్పారు. కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికుల పరిస్థితి ఇంకా దారుణంగా ఉందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ కి కార్మికులు ఉద్యోగులు అందరు తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. సిఐటియు శేరిలింగంపల్లి జోన్ కార్యదర్శి కె కృష్ణ అధ్యక్షత న జరిగిన ఈ కార్యక్రమంలో విద్యుత్ కార్మికులు, అంగన్ వాడి కార్మికులు, మున్సిపల్ కార్మికులు ఆయా రంగాల నుండి మహేందర్, శివ, కృష్ణ, నాగమణి, యశోద, శివలీల, ముతమ్మ తదితరులు పాల్గోన్నారు.

## ఘనంగా మేడే వేడుకలు



కొడకండ్ల,మే01(అక్షరం న్యూస్):కొడకండ్ల మండలంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు అందె యాకయ్య మేడే జెండాను ఎగురవేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఈదుల వెంకన్న,మండల ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫీక్, గ్రామ అధ్యక్షులు ఆది వెంకన్న,వివిధ గ్రామాల అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు,సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

**- పాత నేరస్తులు, రౌడీ షీటర్ల కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు**
**- ఓటర్లను ప్రలోభ పెడితే చట్ట ప్రకారం కేసులు నమోదు , వారిపై చర్యలు**
**- ప్రజలందరూ నిర్భయంగా ఓటు వేసి ఓటింగ్ శాతాన్ని పెంచే విధంగా మనోధైర్యాన్ని నింపాలి...**
**- ఎన్నికల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు పటిష్టమైన ప్రణాళికను ఏర్పాటు**
**- జిల్లా పోలీసు అధికారులతో సమావేశంలో ఎస్పీ : రోహిత్ రాజు**





**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ మే.01/ అక్షరం న్యూస్:** రాబోయే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన ప్రణాళికను తయారు చేసుకుని ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగే విధంగా భాద్యతగా పనిచేయాలని ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ పోలీసు అధికారులకు సూచించారు. కొత్తగూడెం పట్టణంలోని ఐ. ఎం. ఏ ఫంక్షన్ హాలులో జరిగిన జిల్లా పోలీసు అధికారులతో ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఎన్నికల సంఘం ఆదేశాలతో ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల వద్ద విధులు నిర్వర్తిస్తున్న అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియ మొదలైన దగ్గర నుండి ఎన్నికల సంఘం ప్రతి కదలికను నిశితంగా పరిశీలిస్తుందని తెలియజేసారు. ఎన్నికల విధుల పట్ల ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎన్నికల బందోబస్త్ మరియు ఇతర విధుల గురించి ఎవరికైనా సందేహాలు ఉంటే వెంటనే సంభందించిన అధికారులతో మాట్లాడి వాటిని నివృత్తి చేసుకోవాలని తెలిపారు. పాతనేరస్తులు, రౌడీ షీటర్ల కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకొని సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే విధంగా వారు ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. తమ తమ పోలీస్ స్టేషన్ల పరిధిలోని పోలింగ్ స్టేషన్లను, రూట్ మ్యాప్ ను గురించి తమ సిబ్బందికి ముందుగానే వివరించి వాటిని సందర్శించాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి.సాయి మనోహర్, భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్, డీఎస్పీలు రెహమాన్, సతీష్ కుమార్, రవీందర్ రెడ్డి, చంద్రభాను, ట్రైనీ ఐపిఎస్ విక్రాంత్ సింగ్ మరియు సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.